ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

నేటి మీ కపిల్ చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
17-11-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 286 పేజీలు: 8 వెల: 6.50

## రాజ్యాంగంవల్లే హక్కులపై కోర్టుల్లో అప్పీలు

### సిజెఐగా ఇది నా చివరి కార్యక్రమం: గవాయ్

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ అన్నారు. 75 యేళ్ల భారత రాజ్యాంగంపై ఎపి హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ హాజరయ్యారు. ఎపి చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, సిఎం చంద్రబాబులు సిజెఐ బిఆర్ గవాయ్‌కు స్వాగతంపలికారు. జ్యోతి ప్రజ్వలనచేసి సదస్సును ప్రారంభించిన సిజెఐ గవాయ్, ప్రారంభిం >>2



ఆదివారం విజయవాడలో ఎపి హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పాల్గొన్న సిజెఐ జస్టిస్ గవాయ్, హైకోర్టు సిజె ధీరజ్ సింగ్ ఠాకూర్, సిఎం చంద్రబాబు

# మన విధానం 'నేషన్ ఫస్ట్'

### చాయ్‌వాలా ప్రధాని అయ్యారంటే రాజ్యాంగ ఔన్నత్యమే కారణం

### గవాయ్ వంటి జస్టిస్ గైడెన్స్ అవసరం

### 75 యేళ్ల రాజ్యాంగ సదస్సులో సిఎం చంద్రబాబు

### హాజరైన సిజెఐ గవాయ్, హైకోర్టు సిజె ఠాకూర్

**విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** నేషన్ ఫస్ట్ అనే విధంగానే ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనామిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోందని... ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలో అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం సికె కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిజెఐ జస్టిస్ గవాయ్, ఎపి హైకోర్టు సిజె ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నారంటే అందుకు భారత రాజ్యాంగమే కారణమనిఅన్నారు. ఇలాంటి సందర్భంలో అంబేద్కర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని వివరించారు.


**ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థే**

సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థేనని ముఖ్యమంత్రి అన్నారు. 'సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్లు అయిపోతున్నారు.. వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు. వన్ పర్సన్ - వన్ ఓట్.. అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం. కొన్ని దేశాల్లోని ఓటర్లకు సమాన హక్కులు >>2

## రూ. 50 లక్షల కోట్లపెట్టుబడులు ఐదేళ్లలో రాక

### విశాఖ సిఐఐ సదస్సు ఫలితంగా రానున్న రూ. 13 లక్షల కోట్లు పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా ఎపికి ప్రపంచ గుర్తింపు

### ఇక వివిధ రంగాల సత్వర అభివృద్ధి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా ఎపిని ప్రపంచం గుర్తించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖలో రెండు రోజుల పాటు నిర్వహించిన సిఐఐ పెట్టుబడులదారుల భాగస్వామ్య సదస్సు అత్యంత విజయవంత మైందన్నారు. ఎనర్జీ, పర్యాటక, అతిధ్యేయ, విద్యా, ఎఐ, క్వాంటం కంప్యూటస్, టెక్స్‌టైల్, ఎలక్ట్రానిక్, రవాణా రంగాల్లో పెట్టుబడుల ద్వారా లాభాలను అర్జించేందుకు అవసరమైన పెట్టుబడులు పెట్టేందుకు పలు విదేశీ సంస్థలు ఆసక్తి చూపాయన్నారు. ముఖ్యంగా డ్రోన్స్ ఇతర రంగాల్లో యువత ఆంధ్ర పట్ల మొగ్గు చూపిందన్నారు. వివిధ దేశాల నుంచి 30కి పైగా మంత్రులు ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. భాగస్వామ్యాలు, పెట్టుబడులు, ఎంవోయూలు ఇలా 67 సెషన్లను రెండ్రోజుల్లో నిర్వహించగలిగామని సిఎం వివరించారు. 45దేశాల్లో మనసమ్మిట్ చర్చనీయాంశమైందన్నారు. విశాఖ పేరు మార్మోగుతోందంటే టీం వర్క్‌తోనే ఇది సాధ్యమైంది. దావోస్‌లో ఎంవో యూలు బయట జరుగుతాయి. ప్రపంచం ఏ దిశగా ముందుకు వెళుతోంది అన్నారు. భవిష్యత్ ఏ విధంగా ఉంటుంది, ఎదురయ్యే సవాళ్లు, అందివచ్చే అవకాశాలపై మెయిన్ వెన్యూలో చర్చిస్తారు అన్నారు. కానీ వినూత్న పద్ధతిలో విశాఖ సమ్మిట్‌కు మనం శ్రీకారంచుట్టాం. ఎవరికి ఏ సబ్జెక్ట్ పైన ఆసక్తి ఉంటే ఆ సెమినార్‌కు సమ్మిట్‌లో అంతా ప్లానింగ్ తో నిర్వహించామన్నారు. ప్రధాని మోడీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది, పెట్టుబడులు పెట్టొచ్చనే ధైర్యాన్ని పారిశ్రామికవేత్తల్లో కలిగించారు అని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. విధ్వంసపాలనకు చరమగీతం పలికారు. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో కూటమి ప్రభుత్వాన్ని >>2

## ఇక పంచాయతీలకు ఐఎస్ఓ గుర్తింపు

### రాష్ట్రంలోని 19 జిల్లాల్లో ప్రయోగాత్మకంగా 24 గ్రామాల ఎంపిక

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 24 గ్రామ పంచాయితీలకు అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌వో) గుర్తింపు కోసం కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. 52 పంచాయితీలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి తొలి దశలో 24కు గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటోంది. రెండోదశలో మిగిలిన 28 పంచాయితీల్లో ఏర్పాట్లు చేయనుంది. ప్రజలకు అందిస్తున్న పౌర సేవలు, దస్త్రాల నిర్వహణ, సుపరిపాలన, ఘనవ్యర్థాల నిర్వహణ, పాలనలో పారదర్శకత, ధ్రువపత్రాల జారీ, జవాబు దారీతనం, ఇలా 32 అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబర్చిన పంచాయితీలకు ఐఎస్‌వో సర్టిఫికెట్ జారీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల్లో పలు సంస్కరణలు తీసుకొస్తోంది. పాలనలో పారదర్శకత, మెరుగైన పౌరసేవల కోసం చర్యలుతీసుకుంటోంది. తాజాగా 'స్వర్ణ పంచాయితీ' పోర్టల్‌ను ప్రారంభించింది. కేరళ స్ఫూర్తితో ఐఎస్‌వో గుర్తింపునకు ఇప్పుడు అడుగులు వేస్తోంది. ఆ రాష్ట్రంలో 941 పంచాయితీలు,152 బ్లాకులు, ఐఎస్‌వో గుర్తింపు సాధించాయి. దేశంలో ఈ ఘనత సాధించిన తొలి రాష్ర ంగా కేరళ గుర్తింపు సాధించింది. ఏపీలో 19 జిల్లాల్లో ఎంపిక చేసిన 25 పంచాయితీల్లో ఆరు నెలల క్రిందట కసరత్తు ప్రారంభమైంది. కేరళకు చెందిన స్థానిక పరిపాలనా వ్యవహారాల సంస్థ సేవలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించు కుంటోంది. ఐఎస్‌వో ప్రమాణాల మేరకు 80% పనులు పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. నెలాఖరులోగా మిగతా 20% పూర్తి చేసి ఐఎస్‌వో గుర్తింపునకు నివేదించనున్నారు. దీనిపై సంబంధిత ప్రతినిధుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుని సర్టిఫికెట్ కోసం సిఫార్సు చేయనుంది. సేవలు, నాణ్యత, భద్రత, ఉత్పత్తులు, సామర్థ్యం వంటి అంశాల్లో తగిన ప్రమాణాలు పాటించే సంస్థలకు జెనీవా ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్‌వో) సర్టిఫికెట్ జారీ చేస్తుంది. ఇది ప్రభుత్వేతర సంస్థ.160కి పైగా సభ్య దేశాలు ఈ సంస్థకు అనుబంధంగా ఉన్నాయి. ఇందులో భారత్ కూడా ఒకటి. ప్రపంచంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు ఐఎస్‌వో గుర్తింపు పొంది నిర్దేశిత గడువు తర్వాత మళ్లీ పునరుద్ధరించుకుంటాయి. వీటిలో స్థానిక ప్రభుత్వాలూ ఉన్నాయి. దేశంలో మహారాష్ట్ర, ఒడిశా ప్రభుత్వాలు కూడా తమ రాష్ట్రాల్లో పంచాయితీలకు ఐఎస్‌వో గుర్తింపునకు తాజాగా ధరఖాస్తు చేశాయి. రాష్రంలో ఎంపిక చేసిన పంచాయితీల్లో పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నారు. ప్రతి కార్యాలయంలోనూ ఫ్రంట్ ఆఫీస్‌ప్రజలు తమ సమస్యలు ఒకరి తర్వాత మరొకరు సిబ్బందికి తెలిపేలా టోకెన్ సిస్టంసమస్యలు పరిష్కరించాక ప్రజల మొబైల్ ఫోన్లకు సమాచారం అందుబాటులోకి అనేక దశాబ్దాల క్రితం నాటి దస్త్రాలుప్రజలు అడిగిన సమాచారం నిర్దేశిత గడువులోపు ఆచరించే ఏర్పాట్లు మరణ, జనన ధ్రువీకరణ, ఇతర సర్టిఫికెట్లు గంటల వ్యవధిలో జారీ చేసే వ్యవస్థ 500 రకాలైన సేవలు ప్రజలకు తెలిసేలా సమాచార బోర్డుల ప్రదర్శనసేవలపై ఏటా అంతర్గత ఆడిట్‌నైపుణ్యాలు పెంచుకునేలా సిబ్బందికి ఎప్పటికప్పుడు శిక్షణ కార్యాలయాలకు వచ్చేవారికోసం ఆవరణలో మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం, చంటిపిల్లల సంరక్షణ కేంద్రాలు ఉంటాయి. పంచాయి తీలను నూతన సంస్కరణలతో పట్టణ పాలకసంస్థలకు దీటుగా రూపొందిస్తు న్నామని డిసిఎం పవన్ వెల్లడించిన నేపథ్యంలో ఐఎస్ఓ గుర్తింపుకు కృషి జరుగుతుంది.

### మరో ఎన్‌కౌంటర్

### మహిళ సహా ముగ్గురు మావోయిస్టుల మృతి 2లో

## ప్రభుత్వ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం

### పెరిగిపోతున్న అప్పులు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నేతృత్వంలోని టిడిపి కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు.

"2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగు >>2


రైలు నుంచి కిందపడిన బొమ్మను పరిశీలిస్తున్న ఎస్పీ, సిబ్బంది

## వీడని సతీష్ మృతి మిస్టరీ

### బొమ్మతో బండారం బయటపడేనా?

### మొన్న రెండు, నిన్న మూడు బొమ్మలతో పరిశీలన

**తాడిపత్రి, నవంబరు16, ప్రభాతవార్త:** టిటిడి మాజీ ఎవిఎస్‌వో సతీష్‌కుమార్ హత్యకేసు బండారాన్ని బొమ్మతో బయటపెట్టాలనే పోలీసుల ప్రయత్నం ఏ మేరకు ఫలించనుందోననే విషయం ఆసక్తికరంగా మారింది. శుక్రవారం సతీష్ మృతి సంఘటన చోటు చేసుకున్నప్పటి నుంచి రాష్ట్రంలో ఈ కేసు దర్యాప్తుపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. శనివారం రెండు బొమ్మలు ఒక రైలు..ఆదివారం మూడు బొమ్మలు..ఒక రైలును వినియోగించిన పోలీసులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ ద్వారా సతీష్ మృతిపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించాలని ప్రయత్నిస్తున్నారు. జిఆర్‌పి నుంచి కేసును బదిలీ చేసుకున్న తాడిపత్రి పోలీసులు ఆదివారం సంఘటనా స్థలంలో మరోసారి సీన్ రీకన్‌స్ట్రక్షన్‌ను ప్రయోగించి ఘటన జరిగిన తీరును అంచనా వేసే ప్రయత్నం చేశారు. ఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి నేతృత్వంలోని పోలీసు బృందం చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లో మూడు బొమ్మలను ఉంచి వివిధ రకాలుగా ప్రయోగ పూర్వక చర్యలు చేపట్టారు. సతీష్‌కుమార్ ఎత్తుకు, బరువుకు సమానంగా ఉండేలా మూడు బొమ్మలను తయారుచేసి నిలబడిన స్థితిలో తోస్తే ఎలా..కూర్చున్న స్థితిలో ప్రమాదవ >>2





ఆదివారం సూరత్‌లో బుల్లెట్ రైలు స్టేషన్ నిర్మాణం పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలపై తర్జనభర్జనలు

## ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ విధానం టోకెన్లు విడుదలపై కుదరని ఏకాభిప్రాయం!, రేపు టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో మోక్షమార్గం వైకుంఠద్వారం పదిరోజులు తెరచి దర్శనాలు చేయించే విధానంపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. గతంలోలాగా వైకుంఠ ఏకాదశి,వైకుంఠ ద్వాదశి(డిసెంబర్ 30,31తేదీలు)పర్వదినాలతోబాటు మరో ఎనిమిదిరోజులు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల చేయడంతోబాటు ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్(ఎస్ఎస్‌డి)టోకెన్లు జారీ విధానంపై టిటిడి బోర్డు, అధికారులు ఒక నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఇప్పటికే ఈ అంశంపై బోర్డు, టిటిడి అధికారులు పలు దఫాలుగా సమాలోచనలు చేసినా సామాన్యభక్తులను దృష్టిలో ఉంచుకుని ఎలా అమలుచేస్తే సాఫీగా ప్రశాంతంగా తిరుమలకు చేరుకుని వివాదాలు లేని వైకుంఠద్వార దర్శనం చేసుకోగలరనే విషయంపై అధికారులు తలలుపట్టుకుంటున్నారు. పదిరోజులకు సంబంధించి తిరుపతిలో ప్రత్యేక కౌంటర్లు అదనంగా ఏర్పాటుచేసి పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఒకేసారి టోకెన్లు జారీచేయాలా లేక ఆయా రోజులకు సంబంధించి ఏరోజుకారోజుముందురోజు టోకెన్లు జారీచేయడం వల్ల సమస్య పరిష్కారం చేయగలమా అనే చర్చ సాగిస్తున్నారు.పదిరోజులకు సంబంధించి టోకెన్లు పూర్తిఅయ్యేవరకు జారీ చేసినా భక్తులు తిరుమలకు చేరుకోవడంపై ఆందోళనలు రేకెత్తుతున్నాయనేది ప్రధాన సమస్య.అంతేగాక గతంలోలాగా టోకెన్లు,టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతించాలా?లేదా అనేది కూడా ఇప్పుడు గందరగోళంగా మారింది. ఎలాంటి టోకెన్లు, టిక్కెట్లు లేకుండా అనుమతించినా భక్తుల రద్దీని నియంత్రించడం కూడా చాలా కష్టంగా మారుతుందనేది అధికారులు మల్లగుల్లాలు పడతున్నారు. డిసెంబర్‌నెల అందునా వర్షాలు కురిసినా, చలిగాలులు, మంచు ప్రభావం తీవ్రంగానే ఉంటుంది. దీనివల్ల తిరుమలకు భక్తులను అనుమతించినా రెండులక్షల మందిచేరితే పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం లేకపోలేదనేది టిటిడి అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాది పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు దాదాపు 7.80లక్షల మంది భక్తులకు కల్పించారు. ఇందుకోసం 2024 డిసెంబర్‌నెలలోనే పదిరోజుల ముందే ఆన్‌లైన్‌లో (పది రోజులకు) 1.59లక్షల ఎస్ఇడి టిక్కెట్లు విడుదల చేయడం జరిగింది. అలాగే ఆఫ్‌లైన్‌లో (పది రోజులకు) 4లక్షల టైమ్‌స్లాట్ (ఎస్ఎస్‌డి)ఉచిత టోకెన్లు జారీ చేశారు. వీరేగాక వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో వివిఐపిలు, విఐపిలు స్వయంగా వచ్చి వైకుంఠద్వారంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో గత జనవరిలో చోటుచేసుకున్న ఘటనలతో టిటిడి అధికారులు ఇప్పుడు తీసుకోనున్న నిర్ణయంపై దర్శనాలు అనుమతించే విధానం మంగళవారం (రేపు)తిరుమలలో జరగనున్న టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆధ్వర్యంలోసమావేశంలో ఖరారుకానుంది.

**గత ఘటనలతోనే అధికారుల్లో భయం!:**

సాక్షాత్తు మహావిష్ణువే కలియుగంలో ఏడుకొండలవేంకటేశ్వరస్వామిగా భక్తులను కటాక్షిస్తున్నారని, ఆలయంలోపల వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే పాపాలనుండి విముక్తికలిగి మోక్షం లభిస్తుందని కోట్లాదిమంది భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢనమ్మకంతో దేశంలోని అనేక రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివస్తారు. 2019వరకు ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే వైకుంఠద్వారాలను తెరచి భక్తులకు మోక్షం కల్పించేవారు. ఆ రెండురోజులు అన్ని ప్రత్యేక దర్శనాలను ,ఆర్జితసేవలు రద్దుచేసి గతంలో ఎలాంటి టోకెన్‌లేని భక్తులు కూడా తిరుమలకు చేరుకుని సాఫీగా ప్రశాంతంగా 1.80లక్షలమంది వరకు వైకుంఠద్వార దర్శనం చేసుకునేవారు. అందుకు తగ్గట్లు అప్పటి టిటిడి బోర్డు, ఉన్నతాధికారులు ప్రణాళికలు అమలుచేసి పటిష్టంగా ఏర్పాట్లుతో ముగించేవారు. అయితే 2020వ సంవత్సరం నుండి గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి బోర్డు పెద్దలు పదిరోజులు వైకుంఠద్వారాలను తెరచి భక్తులను అనుమతించేలా చూస్తున్నారు. దీనివల్ల భారీగా భక్తులు తరలివస్తుండటంతో నియంత్రించలేక విఫలమై ఈ ఏడాది జనవరి 8వతేదీ తిరుపతిలో దురదృష్టవశాత్తు ప్రత్యేక కౌంటర్ల వద్ద తోపులాట తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుని భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

దీంతో ఇప్పుడు మళ్ళీ పదిరోజులు వైకుంఠ ద్వారదర్శనాలు కొనసాగిస్తున్నా భక్తులను అనుమతించే విషయంపై కీలక నిర్ణయాలు ఓ కొలిక్కిరాలేదు. పూర్తిగా ఆఫ్‌లైన్‌లో జారీచేస్తే ఎలా అమలుచేయాలి?పూర్తిగా ఆన్‌లైన్‌లో జారీచేస్తే సామాన్యభక్తులు, తిరుపతి స్థానికులు అందుకోలేక మరింత గందరగోళం నెలకొనే పరిస్థితులు తలెత్తుతాయి. ఇవన్నీ బేరీజు వేసుకుని డిసెంబర్ 30,31తేదీల్లో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల టోకెన్లు స్థానికులకు మాత్రమే కేటాయిస్తే మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2026 జనవరి 1వతేదీకి సంబంధించి అన్ని దర్శనాలు రద్దుచేసినా పూర్తిగా మిగిలిన వైకుంఠ దర్శనాలు ఆన్‌లైన్ చేయడం వల్ల కొంతవరకు భక్తుల రద్దీని నియంత్రించే అవకాశం ఉంటుందనేది అధికారుల ఆలోచన. మరీ రేపు మంగళవారం జరగనున్న టిటిడి బోర్డు సమావేశంలో ఎలాంటి నిర్ణయం వెలువడనుందనేది భక్తుల్లో ఉత్కంఠగా మారింది.

**మోక్షమార్గం దర్శనాలకు అనూహ్యరద్దీ:**

తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలను ప్రతి ఏడాది ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో తెరచి దర్శనభాగ్యం కల్పిస్తారు. ఈ రోజుల్లో వైకుంఠద్వారంలో ఇష్టదైవాన్ని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోయి మోక్షం కలుగుతుందని భక్తుల విశ్వాసం. తిరుమల ఆలయంలో స్వామివారికి కుడివైపున వైకుంఠద్వారం ఉంది. వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే 48గంటలు పాటు (రెండు రోజులు మాత్రమే)తెరచివుంచి భక్తులకు దర్శనం కల్పించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న అనూహ్యస్పందనతో శ్రీరంగంలోని రంగనాథస్వామి ఆలయం తరహాలో తిరుమల ఆలయంలోనూ పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు తెరచి సామాన్యభక్తులకు మోక్షం కల్పిస్తున్నారు. సామాన్యభక్తులు, ధనవంతులు టిక్కెట్లు,టోకెన్లు లేకుండా నేరుగా ఆ పది రోజులు తిరుమలకు వస్తే ఆలయంలోనికి ప్రవేశించే అవకాశం కూడా ఉండదు.

# మన విధానం 'నేషన్ ఫస్ట్'

>> ఉండవని.. ఓటు హక్కు విషయంలో పేదధనిక, లింగ బేధాలు లేని దేశంగా భారత్ దేశం ఉందని చెప్పారు. ఓటు విషయంలో ఇంకా పేదధనిక తారతమ్యాలు ఉన్నాయని.. ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలని సిఎం సూచించారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే.. ఈ తారతమ్యాలు మాయం అవుతాయని అభిప్రాయపడ్డారు. అందుకే నేను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నామని.. దీనికి అందరి నుంచి సహకారాన్ని కోరుతున్నా" అనిని సిఎం చెప్పారు. ప్రధాని మోడీకూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని.. ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాలని.. వసుధైక కుటుంబం భావన ఉండాలని వివరించారు. అలాగే ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలని.. ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందని సిఎం చంద్రబాబు అన్నారు.

**గవాయ్ లాంటి వ్యక్తులు గైడ్ చేస్తూనే ఉండాలి**

జస్టిస్ బిఆర్ గవాయ్ సిజెఐ స్థాయిలో ఉన్నా... చాలా సింపుల్‌గా ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు. సమానవత్వానికి సిజెఐ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని... చాలా మంచి మనస్సున్న వ్యక్తి జస్టిస్ గవాయ్ అనే చెప్పారు. తన విధి నిర్వహణలో గవాయ్ మంచి తీర్పులు ఇచ్చారని... ప్రజలంతా ఆ తీర్పులు గుర్తు పెట్టుకునేలా ఉంటాయని చంద్రబాబు అన్నారు. గవాయ్ లాంటి వారు దేశాభివృద్ధి కోసం నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని కోరారు. "అమరావతిలో ఈ సదస్సు జరుగుతోంది... సిజెఐ బిఆర్ గవాయ్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచే వచ్చారని సిఎం వివరించారు. తాను సిఎంగా, సిజెఐగా గవాయ్, ఎపి హైకోర్టు సిజెగా ధీరజ్ సింగ్ ఠాకూర్ ఉన్నామని... మేం మా విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**దేశంలో పెద్దఎత్తున మానవ వనరులు**

ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం మారిందని.. పరిస్థితులు కూడా మారుతున్నాయని సిఎం చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు యువత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని.. కానీ భారత దేశానికి అలాంటి సమస్య లేదు. మన దేశంలో పెద్ద ఎత్తున మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని.. భారత దేశాన్ని ప్రపంచంలో నెంబర్1 స్థానంలో నిలిపేలా ప్రధాని పనిచేస్తున్నారని చెప్పారు. 2047 నాటికి ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటిని ప్రమోట్ చేయాలనే విధాన నిర్ణయం తీసుకున్నామని... హైదరాబాద్ అభివృద్ధే దానికి నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# రాజ్యాంగంవల్లే హక్కులపై కోర్టుల్లో అప్పీలు

>> చారు.ఈ సందర్భంగా సాంఘిక ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన ప్రసంగం ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలని చెప్పారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఓ స్థిర పత్రంగా చూడలేదని కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారని తెలిపారు. కొన్ని అంశాల్లో సవరణ సులభమని కాని మరి కొన్ని అంశాల్లో చాలా కఠినమని జస్టిస్ గవాయ్ చెప్పారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి యేడాదే రిజర్వేషన్ల అంశంపై మొదటి సవరణ చేసుకున్నామని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చిందని జస్టిస్ గవాయ్ వివరించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం ఉండాలన్నది నా అభిప్రాయమని పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండరాదని విశాఖ కేసు తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు. మరో 2 రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్నాను. సిజెఐగా ఇది నా చివరి కార్యక్రమం. నా స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతి. సిజెఐగా నా చివరి కార్యక్రమంలో కూడా అమరావతిలోనే కావడం విశేషం. ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం ఇచ్చింది. సాంఘిక, ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా తనను నియమించిన తర్వాత తొలిసారిగా ఎపి రాజధాని అమరావతికి వచ్చానని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలోనఎపి హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత చాలా మైలురాళ్లు అధిగమించాం అన్నారు ప్రజలందరికీ సమాన అవకాశాలు, జవాబుదారీతనం ఉండేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.పేదలకు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు వివిధ అంశాల్లో రక్షణ కల్పించేలా రాజ్యాంగాన్ని రాశారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు.జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్య భావన, సోషల్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాజ్యాంగ రచన చేశారు.రాజ్యాంగానికి 1951 సంవత్సరంలో తొలి సవరణ చేస్తే.. ఇప్పటి వరకు 106 రాజ్యాంగ సవరణలు జరిగాయి అన్నారు. మహిళా రిజర్వేషన్ల చట్టం, వర్క్ ప్లేసులో మహిళలపై వేధింపుల నిరోధక చట్టం, లోకాయుక్త చట్టం ఇలాంటి వాటి ద్వారా న్యాయ వ్యవస్థలో మార్పులు వచ్చాయి అన్నారు.

# రాష్ట్రంలో నేడు, రేపు భారీ వర్ష సూచన

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక తీరంలో శనివారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో బుధవారం వరకూ తమిళనాడు,కేరళ రాష్ట్రాల్లో,సోమ,మంగళ వారాల్లో ఏపీ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,అన్నమయ్య,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు,ప్రకాశం,వైఎస్సార్ కడప జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.మంగళవారం నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు,ప్రకాశం, శ్రీసత్యసాయి వైఎస్సార్ కడప, అన్నమయ్య,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవచ్చని అంచనా వేస్తోంది. అల్పపీడనం ప్రభావంతో కోస్తా తీరం వెంబడి గంటకు 35 కి.మీ.వేగంతో గాలులు వీచే అవకాశ ముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని సూచించింది.ఈ నెల 21 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. దీని ప్రభావంతో 24 నుంచి 27 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. మరో పక్క రాష్ట్రంలో చలి తీవ్రతం కొనసాగుతోంది. తెలంగాణ,ఒడిశా సరిహద్దుల్లోని పలు ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో అత్యల్పంగా 7 డిగ్రీలు నమోదైంది. అదే జిల్లా లోని డుంబ్రిగుడలో 7.6,హుకుంపేట, ముంచంగిపుట్టులో 8.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

### వారం - వర్జ్యం

17-11-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
త్రయోదశి పూర్తి
చిత్త తె.5.01, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.11.19-1.07
దు.ము.12.16-1.01, 2) మ.2.32- 3.17
శుభసమయం : ఉ.9.15 - 9.55
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** పలుకుబడి కలిగినవ్యక్తులతో పరిచయాలు లాభిస్తాయి. సోదరుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది.

**వృషభం:** కొన్ని అవకాశాలు అనుకోకుండా లభిస్తాయి. ప్రయాణాలు. సంతానం ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. శ్రమ ఫలించే సమయం.

**మిథునం:** ముఖ్య వ్యవహారాలలో తొందర పాటు వద్దు. వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి.పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కర్కాటకం:** పాత మిత్రలను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.వస్తువస్త్రాలాభాలు పొందుతారు.

**సింహం:** కార్యాలయములో ఉన్నతాధికారుల మెప్పును పొందే శుభసూచనలు ఉన్నాయి.పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** నూతన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. శ్రమకు తగ్గిన ఫలితం దక్కుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు.బాంధవ్యాల యత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రలుగా మారి సాయం అందిస్తారు. సంగీత సాహిత్యా విషయాలలో ఆసక్తి చూపుతారు.వస్త్రలాభాలు.

**ధనుస్సు:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడుతారు.వృత్తివ్యాపారాలు విస్తరిస్తారు.

**మకరం:** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ యోగం. వాహన సౌఖ్యం. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కుంభం:** మరిన్ని లాభాలు కోసం అదనపు మార్గాలను అన్వేషిస్తారు, అంతంత ఫలితాలు సాధిస్తారు.కోర్టుకేసుల నుండి బయట పడతారు.

**మీనం :** స్త్రీలలో విభేదాలు ఏర్పడే సూచనలు ఉన్నాయి. జాగ్రత్తలు పాటించండి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ. 50 లక్షల కోట్ల పెట్టుబడులు ఐదేళ్లలో రాక

>> గెలిపించారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. 700కు పైగా బీటూబీ సమావేశాలు జరిగాయన్నారు. మొత్తంగా రూ.13లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సిఐఐ సదస్సు కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే కాదని అన్నారు. మేధోపరమైన చర్చలకు, వినూత్న ఆవిష్కరణల్ని పంచుకునేందుకు కూడా దేశవిదేశాల నుంచి పారిశ్రామిక వేత్తల్ని, మేధావుల్ని, విదేశీ ప్రతినిధుల్నికూడా ఆహ్వానించాంఅన్నారు. 500 మంది విద్యార్థు లను సెలెక్ట్ చేసి ఈ సిఐఐ సదస్సుకు ఆహ్వానించాం అన్నారు ఔత్సాహిక పారిశ్రామికవేత్త లుగా వారిని మార్చాలన్నదే మా ఉద్దేశం అన్నారు.ఆస్పిరెంట్ ఇండస్ట్రియలిస్ట్స్ గా వారిని మార్చే అవకాశం ఉంటుంది అన్నారు. ఆర్టీఐహెచ్ ద్వారా వినూత్న ఆవిష్కరణల్ని,ఆలోచనల్ని, స్టార్టప్‌లను పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం యువత, విద్యార్థుల ఆలోచనలకు ఇదో వేదిక కావాలన్నదే మా ఉద్దేశం అన్నారు.

ఇదోక వినూత్నమైన పారిశ్రామిక అభివృద్ధి మోడల్. కేంద్ర ప్రభుత్వం క్వాంటం మిషన్ తీసుకువచ్చింది. క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసి దానిని మనం అందిపుచ్చుకున్నాం అన్నారు. 2026 జనవరికి క్వాంటం వ్యాలీ ఏర్పాటు అవుతుంది అన్నారు. గ్రీన్ ఎనర్జీ లేకపోతే గూగుల్ డేటా సెంటర్ రాదు. ఎకోసిస్టం తయారైంది కాబట్టే మరో నాలుగైదు డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వచ్చారు. ఈజ్ నుంచి గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వచ్చాం. సింగపూర్‌ను ఒప్పించి మళ్లీ రాష్ట్రానికి తీసుకువచ్చాం. అమరావతిలో భాగస్వామి కాకపోయినా ఇతర ప్రాంతాల్లో కలిసి పనిచేసేలా ఒప్పించాం. బ్రాండ్ దెబ్బతింది. రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ 18 నెలల్లో వచ్చాయి. 17 లక్షల ఉద్యోగాలుకూడా వస్తాయి. పరిశ్రమలకు విశ్వాసం కల్పించాలనే దేశంలో ఎక్కడా లేనట్టుగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తున్నాం. దీనికి సావరిన్ పవర్‌ను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. గుడ్ గవర్నెన్స్, డెవలప్మెంట్‌పై శ్రద్ధపెడతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాం. 10 ఏళ్లలో 1 ట్రిలియన్ డాలర్లు కోటిమందికి ఉద్యోగాలు తీసుకురావటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అన్నారు. శ్రీకాకుళంనుంచి కుప్పం వరకూ అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతోంది. ఎంఎస్ఎంఇ పార్కులు, పోర్టులు, రైలు,రోడ్ లాంటి ఇన్ ఫ్రా అభివృద్ధి చేస్తున్నాం. ఈస్ట్ టు వెస్ట్ లాజిస్టిక్స్ డెవలప్ చేయాలని నిర్ణయించాం అన్నారు. డీప్ టెక్నాలజీలను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం, ఏరోస్పేస్, క్వాంటం, ఏఐ, 12శాతం కాదు. సీరియస్ ఇన్వెస్టర్స్‌తోనే మాట్లాడి ఒప్పందాలు చేసుకున్నాం అన్నారు. 8.8 లక్షల కోట్ల పెట్టుబడులు కేబినెట్‌లో క్లియర్ చేసి ఉత్పాదన దశకు వస్తాం అన్నారు. 20 లక్షల కోట్ల పెట్టుబడులు మెటీరియలైజ్ అవుతుంది అన్నారు. ప్రతీ 15 రోజులకూ ఎస్ఐపీసీ, ఎస్ఐపిబి సమావేశాలు, విజన్ డాక్యుమెంట్, 25 పాలసీలు పెట్టుకుని ప్రోత్సహిస్తున్నాం అన్నారు. గతంలో బకాయిలు పెట్టిన పరిశ్రమలకూ ఇన్సెంటివ్‌లు ఇచ్చాం. బ్రాండ్ ను రివైజ్ చేసుకుని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో వెళ్తున్నాం అన్నారు. 3 ఏళ్లలోనే ఈ పెట్టుబడులు అన్నీ ఉత్పత్తి దశకు వస్తాయి, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ దీనిని పర్యవేక్షిస్తుంది. అన్నారు పరిశ్రమలు వచ్చేందుకు ఇప్పటికే మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అలాగే వాటికి ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు కూడా మా వద్ద విధానం ఉంది. మొత్తంగా ఎకనామిక్ యాక్టివిటీ రివైవ్ అవుతుంది. జీఎస్టీ ఆదాయం కూడా వస్తుంది అన్నారు.



ఆదివారం పాట్నాలోని హరిమందిర్‌ను కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించిన కేంద్ర మంత్రి పాశ్వాన్

# నితీశ్ ప్రమాణోత్సవానికి హాజరుకానున్న ప్రధాని

**పాట్నా, నవంబరు 16:** బీహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాజధాని పాట్నా గాంధీ మైదానంలో ప్రమాణస్వీకారానికి సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎవరనేది కూడా లాంఛనంగా ప్రకటించాల్సి ఉంది. అయితే పాశ్వాన్, మాంఝీ వంటి నేతలు నితీష్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. సిఎం పదవిలో నితీష్ కొనసాగుతారని చెబుతున్నారు. ఈ నెల 19 లేదా 20 తేదీన నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా, ఎన్‌డిఎ కూటమి మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పలువురు కేంద్రమంత్రులు, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.



ఇక కొత్త ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా సోమవారంనాడు నితీష్ మంత్రివర్గం సమావేశమై త్వరలో గడువు తీరనున్న అసెంబ్లీని రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకుంటుంది. అనంతరం నితీష్ తన రాజీనామాను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు సమర్పిస్తారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తారు. ఆ తరువాత ఎన్‌డిఎ ఎమ్మెల్యేలతో సమావేశమై శాసనసభా పక్ష నేతగా నితీష్ కుమార్‌ను ఎన్నుకోనున్నారు. 243 అసెంబ్లీ స్థానాల్లో ఎన్‌డిఎ కూటమి 202 స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహాగఠ్ బంధన్ 35 స్థానాలకు పరిమితమైంది. దీంతో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 19 లేదా 20న బీహార్ సిఎంగా నితీష్‌కుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. కేబినెట్ కూర్పు కోసం కూటమిని ప్రతి పార్టీకి ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పదవి చొప్పున నితీష్ కుమార్ ప్రభుత్వం చోటు కల్పించనున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్‌కుమార్ సహ ఎన్‌డిఎ కూటమి సీనియర్ నేతల సమావేశంలో ఈ మేరకు అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది. ఈ ఫార్ములా ప్రకారం, బిజెపికి కేబినెట్‌లో సింహభాగం వాటా దక్కనుంది. కమలం పార్టీకి 15 నుంచి 16 మంత్రి పదవులు లభించే అవకాశముంది. జెడియుకు 14, ఎల్‌జెపికి 3 మంత్రిపదవులు దక్కే అవకాశం కనిపిస్తోంది. జితిన్ రామ్ మాంఝీ సారథ్యంలోని హెచ్ఏఎం (సెక్యులర్)కు ఒకటి, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ ఆర్ఎల్ఎంకు ఒక మంత్రి పదవి దక్కే వీలుంది. కాగా, కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారం తేదీని ఇంకా ప్రకటించనప్పటికీ సాధ్యమైనంత త్వరలోనే ఉండవచ్చని తెలుస్తోంది.

# మరో ఎన్‌కౌంటర్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024 జనవరి నుండి ఆపరేషన్ ఖగార్ పేరిట నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో దండకార్యాలను జల్లెడ పడుతుండడంతో 23 మాసాలుగా ఇప్పటికే వందలాది మంది నక్సల్స్ మృతి చెందగా సుమారు 300 మంది ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ ప్రభుత్వాల ముందు లొంగిపోయిన విధితమే. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లా పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు జెజ్జి, చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమల్‌పాడ్ అటవీ ప్రాంతంలో జిల్లా రిజర్వుడ్ భద్రతా బలగాలకు నక్సలైట్లకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు దళ కమాండర్స్‌తో పాటు ముగ్గురు మరణించినట్లు సుకుమా జిల్లా పోలీస్ సూపరిండెంట్ కిరణ్ ఛవాన్ ఆదివారం సాయంత్రం విలేకరులకు వెల్లడించారు. మృతి చెందిన వారిలో మద్వీదేవా అలియాస్ జెనివి లిథియా కమాండర్‌తో పాటు మరో మావోయిస్టు మహిళా కోంఠ ఏరియా కమిటి దళ కమాండర్ పోడియం గంగి ఇద్దరి దళ కమాండర్ లు మృతి చెందగా మరో మహిళ నక్సలైట్ కిస్తారామ్ ఏరియా కమిటి దళ సభ్యురాలు సోడి గంగి మృతి చెందినట్లు ఎస్పి కిరణ్ ఛవాన్ వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టు ఒక్కొక్కరిపై 5 లక్షల రూపాయల చొప్పున రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మృతి చెందిన మావోయిస్టుల నుండి కిట్ బ్యాగ్‌లు, 303 రైఫిల్స్, బిజిఎల్ లాంచర్లు, ఇతర ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

**ఇప్పటికైనా లొంగిపోండి: బస్తర్ రేంజ్ ఐజి సుందర్‌రాజన్**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో దండకారణ్యంలో మిగిలిపోయిన మావోయిస్టులు ఇప్పటికైనా ఆయుధాలతో వచ్చి ప్రభుత్వానికి లొంగిపోతే ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందని, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, ఆయుధాలు దించి లొంగిపోవాలని బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజన్ మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం చివరి దశలో ఉందని, ఆ ఉన్న కొద్దిమంది అయిన ప్రభుత్వానికి లొంగిపోతే ప్రాణాలు దక్కుతాయని, హింసను విడిచిపెడితే పునరావాసం కల్పిస్తామని సుందర్‌రాజన్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం

>> తాయని టిడిపి, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. టిడిపి కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025- 26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్ల వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది.

గత రెండేళ్ల (2023-24 నుంచి 2025- 26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024 -25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరమని జగన్ అన్నారు.

# వీడని సతీష్ మృతి మిస్టరీ

>> శాత్తు పడితే ఎలా..ఆత్మహత్యకు పాల్పడితే ఎలా అనే విషయాలను బొమ్మల ద్వారా పరిశీలనాత్మకంగా ప్రయోగించి చూశారు. మొదటి బొమ్మను నిల్చోబెట్టి కిందకు పడవేయగా అది 61 అడుగుల దూరంలోనూ, రెండవ బొమ్మ నిలబడి ప్రమాదవశాత్తు కాలు జారేలా చేయగా అది 88 అడుగుల దూరంలోనూ, మూడవ బొమ్మ కూర్చొని జారి పడగా 46 అడుగుల దూరంలో పడిపోవడాన్ని పోలీసులు డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. ఈ కేసు విచారణలో కొన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. రైల్వే టిసి, ఇతర సిబ్బందిని విచారించిన పోలీసులు డ్రోన్ కెమెరాల సాయంతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ దృశ్యాలను చిత్రీకరించారు. సతీష్‌కుమార్ అనుమానాస్పద మృతి కేసులో ఆదివారం మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన ప్రయాణించిన రైలులో లభించిన లగేజి సంచిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన 29వ సీటు రిజర్వు చేసుకుంటే 11వ సీటులోకి సదరు లగేజి ఎలా వచ్చిందనే అంశం అనుమానాస్పదంగా మారింది. తిరుపతి ఆర్పీఎఫ్ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు అప్పగించారని చెబుతున్న ఈ లగేజి బ్యాగును ఎవరు అప్పగించారనే అంశం కూడా సందిగ్ధంగా మారింది. ఆదివారం సుమారు 5 గంటల పాటు కొనసాగిన సీన్ రీకన్‌స్ట్రక్షన్ ద్వారా కేసు దర్యాప్తు వేగవంతం కానుందని పోలీసు వర్గాలు తెలిపాయి.

ENDOWMENTS DEPARTMENT
SRI ESWARA SWAMY TEMPLE
Kokkarayapalli (V), Chennuru (M), YSR Kadapa District
e-Procurement Tender
NIT.NO.P/COE/813/2025-31 Dt:15-07-2025
E-Tenders are invited through the e-Procurement portal for Reconstruction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
-EXECUTIVE OFFICER



ఆదివారం రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సిఎం చంద్రబాబు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, సుప్రీం మాజీ సిజె ఎన్.వి.రమణ తదితరులు

# ఆలోచనలను సంస్థలుగా మార్చిన రామోజీ

## రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

## నమ్మిన సిద్ధాంతాలను వదలని అక్షరయోధుడు: సిఎం చంద్రబాబు

### రామోజీ పేరే ఒక బ్రాండ్: తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు16:** తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని, సమస్యల పరిష్కారం కోసం సీఎంలు ముందుకు వస్తే సహకరిస్తామని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల సమస్యలు కుటుంబంలోని సమస్యల్లాంటివే, కలసి కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. రామోజీ ఓ కుగ్రామం నుంచి వచ్చి ఎంతో గొప్పస్థాయికి చేరారని, ఆలోచనలను సంస్థలుగా తీర్చిదిద్దిన వ్యక్తి రామోజీరావు ఆయన పేర్కొన్నారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ విపత్తు వచ్చినా రామోజీరావు స్పందించేవారని చెప్పారు. రామోజీరావు దానం చేస్తూ ప్రజలనూ భాగస్వాములను చేసేవారని,సమాజానికి స్ఫూర్తిగా నిలవడమే ఓ గొప్ప విజయమన్నారు. మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సూచించారు. ఏఐ యుగంలో ఫేక్ న్యూస్‌ను కనిపెట్టడం సవాలుగా మారిందని పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన రామోజీరావు సేవలు చిరస్మరణీయమని ఏపీ సిఎం నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థలు శాశ్వతంగా నిలిచి ఉంటాయని, ఆయన స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని అన్నారు. అక్షర యోధుడు రామోజీరావుకు నా ఘన నివాళులు. ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేం. సమాజంలో ప్రతిపక్షం బలహీనంగా ఉన్నప్పుడు, ఆ లోటును రామోజీరావే తన పత్రిక ద్వారా భర్తీ చేసేవారు. ప్రభుత్వాల లోపాలను ఎత్తిచూపుతూ, ప్రజల గొంతుకగా నిలిచారు. ఆయన కేవలం ఒక మీడియా అధినేత మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కలిగిన ఒక మార్గదర్శకుడు అని ప్రశంసించారు. నమ్మిన సిద్ధాంతం కోసం దేనినైనా వదులుకునే తత్వం ఆయనది. ఈనాడు పత్రికను కేవలం వార్తలకే పరిమితం చేయకుండా, ప్రజలను సమాజ సేవలో భాగస్వాములను చేశారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, తన సొంత డబ్బుతో బాధితులను ఆదుకోవడానికి ముందుకు వచ్చేవారు. రామోజీరావుకు తెలుగు భాషపై ఉన్న మమకారాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రామోజీరావు స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగు భాష పరిరక్షణకు, దాని అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక సీఎంగా తెలుగు భాషను కాపాడేందుకు ఏమైనా చేస్తాను.రామోజీరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపైనా ఉంది అని ఆయన స్పష్టం చేశారు. రామోజీరావు సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీ రెండువేల ఎకరాల కళాఖండమని, తెలంగాణకు నాలుగో అద్భుతంగా ఆర్ఎఫ్‌సీ నిలిచిందని కొనియాడారు. పొంతన లేని వివిధ రంగాల్లో ఒకే వ్యక్తి రాణించడం చాలా కష్టం. రామోజీరావు రోజుకు 18 గంటలు శ్రమించే వారు. రామోజీ ఏ రంగంలో అడుగుపెట్టినా తనదైన ముద్ర వేసేవారు. రామోజీ అవార్డు గొప్ప గౌరవంగా భవిష్యత్‌లో నిలుస్తుంది. రామోజీరావు స్ఫూర్తిని భావితరాలకు మనం అందించాలి. పదవుల గురించి సీఎంలకు తాను సిఫార్సు చేయనని నిక్కచ్చిగా చెప్పేవారు. రామోజీరావు పేరు కాదు, ఒక బ్రాండ్. రామోజీ గ్రూపు సంస్థలకు మా సంపూర్ణ సహకారం ఉంటుంది. రామోజీ అవార్డుల ఆలోచన చేసిన కుటుంబసభ్యులను అభినందిస్తున్నా.రామోజీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కుటుంబసభ్యులు భావించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, మాజీ భారత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, కేంద్రమంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండిసంజయ్, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖ డి. శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళసంస్కృతి, మహిళా సాధికారత, యూత్ ఐకాన్ వంటి ఏడు విభాగాల్లో ఈరామోజీ ఎక్సలెన్స్ అవార్డులను ప్రదానం చేశారు. రామోజీరావు ఆదర్శాలను,ఆయన సేవా దృక్పథాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ అవార్డులను ఏర్పాటు చేసినట్లు రామోజీ గ్రూప్ సంస్థల ప్రతినిధులు తెలిపారు.




మీట్ ది ప్రెస్‌లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

# ప్రశ్నార్థకంగా మారిన ఎన్నికల సంఘం

## సమగ్ర సంస్కరణలు అవసరం

## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగబద్ధ ఎన్నికల సంఘం పాత్ర ప్రశ్నార్థకమైందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు.ఈ నేపథ్యంలో సమగ్ర ఎన్నికల సంస్కరణలు ఆవశ్యమని ఉద్ఘాటించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం ఎన్నో ఇబ్బందులను కల్పించిందన్నారు. తల్లిదండ్రుల పుట్టిన తేదీ సర్టిఫికెట్లను సమర్పించాలంటూ తీవ్రమైన ఆంక్షలు విధించిందని, తద్వారా అత్యధిక సంఖ్యాకులు ఓటర్లుగా నమోదు చేసుకోలేకపోయారని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమి పార్టీలను నిరాశపరిచాయన్నారు. దీనిపై వారు నిశితంగా ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో డి. రాజా మాట్లాడారు. దేశం నేడు సంక్లిష్ట పరిస్థితుల్లో ముందుకు సాగుతున్నదని, భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనని ఆర్ఎస్ఎస్ తపాలా బిళ్ళను, ఆ సంస్థ శత వార్షికోత్సవం సందర్భంగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విడుదల చేయడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ నగర యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు ఐజేయూ సభ్యులు షేక్ బాబు. సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ .రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు పాల్గొన్నారు.

## అమరావతి భూ సమీకరణ పంచాయతీల్లో

# రూ.1305 కోట్లతో మౌలిక సదుపాయాలు

### అమరావతిలో 423 కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్లు

### టెండర్లు పిలిచిన అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రాజంపేట, నవంబరు 16 ప్రభాతవార్త:** రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు శుభవార్త. సి ఆర్ డి ఏ భూములు సమీకరించిన గ్రామపంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎట్టకేలకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చర్యలకు కార్యాచరణ సిద్ధం చేసింది. రోడ్లు, డ్రైనేజీ, అవెన్యూ ప్లాంటేషన్లు, విద్యుత్, మొత్తం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, నిర్మాణం పనులు చేపట్టేందుకు ఎడిసిఎల్ ఆదివారం టెండర్ ప్రక్రియ ప్రారంభించింది. రాజధాని జోన్ 8 తో పాటు రాజధాని అమరావతి చుట్టుపక్కల జోన్ల అభివృద్ధికి కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. ప్రభుత్వం భూములు సమీకరించిన కృష్ణాయ పాలెం, వెంకట పాలెం, పెనుమాక, ఉండవల్లి గ్రామపంచాయతీలలో 1305.39 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టనుంది. అలాగే రాజధానికి వరద ముప్పు లేకుండా 8400 క్యూసెక్కుల వరద నీటిని పంపింగ్ చేసేం దుకు ప్రపంచ బ్యాంక్, ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో 423.64 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచింది. అలాగే రాజధాని నీటి అవసరాలు తీర్చేందుకు కొండవీటి వాగు, గుంటూరు ఛానల్ లకు రెగ్యులేటర్ కూడా ఏర్పాటు చేస్తారు. రెండు లైన్ల బ్రిడ్జిని కూడా నిర్మించేందుకు 55 కోట్లతో టెండర్లు పిలిచారు.1784 కోట్ల ఏంతో పిలిచిన టెండర్లను పనులు చేపట్టడంతో పాటు పూర్తయిన తర్వాత రెండేళ్ల పాటు నిర్వహణ చేసేందుకు కూడా టెండర్లలో షరతు విధించారు. టెండర్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమవుతుంది. టెండర్లలో పాల్గొ నేందుకు డిసెంబర్ 9 చివరి గడువుగా నిర్ణయించారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేసి నిర్మాణ సంస్థను ఖరారు చేస్తారు.

# 'సిట్'వద్దకు రాలేను, విచారణకు హైదరాబాద్‌కు రండి

### మాజీ టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి సమాచారం

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని చెంత సేవకుడిగా సేవలందించిన టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కల్తీనెయ్యి కేసులో విచారణ చేయడానికి సిబిఐ సిట్ అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం ఇప్పటికే ఆయనకు సిట్ అధికారులు గత వారమే నోటీసులు జారీచేశారు. అయితే కొన్ని అనివార్యకారణాల వల్ల 13వతేదీ ,16వతేదీ విచారణకు రాలేనని 17వతేదీ తరువాత వస్తానని సమాచారం



ఇచ్చారు. ఇప్పుడు ఆయన ఏకంగా శనివారం సిట్ అధికారులకు తనదైన శైలిలో సమాచారం ఇవ్వడం, తనకు ఆరోగ్యం సరిగా లేనందున తిరుపతిలోని సిట్ తాత్కాలిక కార్యాలయానికి రాలేనని, వీలైతే 20వతేదీ హైదరాబాద్‌లోని తన ఇంటికి వచ్చి విచారణ చేయవచ్చని తెలిపారు. దీంతో సిట్ అధికారులు ఇప్పుడు అనుసరించే వ్యూహం ఏంటనేది కల్తీనెయ్యి ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న, రిమాండ్‌లో ఉన్న నిందితుల్లో మరింత ఆందోళన నెలకొందని తెలుస్తోంది. ఇదేసమయంలో వైవి మాజీ పిఎ చిన్నఅప్పన్నను కస్టడీకి తీసుకునే అంశంపై నేడు నెల్లూరు ఏసిబి కోర్టు తీర్పువెలువరించనుంది. ఒకవేళ కోర్టు కస్టడీకి ఇస్తే అప్పన్నను కూడా హైదరాబాద్‌కు తీసుకెళ్ళి సుబ్బారెడ్డితో బాటు కలిపి విచారణ చేస్తారా అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే 20వతేదీ విచారణకు వస్తున్నామని సిట్ కూడా ఆయనకు సమాచారం అందించడం విశేషం.

# రాజకీయాల్లోకి మోహనరంగా కుమార్తె ఆశా కిరణ్

**విజయవాడ, నవంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత వంగవీటి మోహనరంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ రాజకీయాల్లో క్రియాశీలకం కానున్నారు. విజయవాడలో ఆదివారం తన తండ్రి వంగవీటి మోహన రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. రాధా రంగా మిత్రా మండలి ఆహ్వానం మేరకు తాను ఇకపై కార్యక్రమాల్లో చురుకు



గా పాల్గొంటానని తెలిపారు. తన తండ్రి రంగా ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తాననిఆమె పేర్కొన్నారు. కొంతకాలంగా ప్రజా జీవితానికి దూరంగా ఉన్న ఆశా కిరణ్, ఇకపై తన ప్రయాణం పూర్తిగా బహిరంగంగా, ప్రజల మధ్య ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాధా రంగా మిత్రా మండలి మధ్య ఉన్న గ్యాప్‌ను పూరించడానికి తాను వస్తున్నానని ఆశా కిరణ్ స్పష్టం చేశారు.

# అప్పు చెల్లించమని అడిగినందుకు హత్య

### కర్ణాటక పోలీసుల అదుపులో నిందితులు



కర్ణాటక పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

**కుప్పం, నవంబర్ 16 ప్రభాతవార్త:** తన పెదనాన్న కుమారుడి వద్ద నుంచి తీసుకున్న నలభై లక్షల అప్పు తిరిగి చెల్లించక ఎగ్గొట్టాలని భావించి వరుసకు అన్న అయ్యే వ్యక్తి మరొకరి సాయంతో తమ్ముడినే హతమార్చి ఇంటి కింద గుంతలో పూడ్చి పెట్టిన సంఘటన చిత్తూరు జిల్లా కుప్పంలో ఆదివారం వెలుగుచూసింది. ఈసంఘటనకు సంబంధించి కర్ణాటక, ఆంధ్ర పోలీసు అధికారులు తెలిపిన మేరకు కుప్పం పట్టణంకుచెందిన కమలనాథ్ కుమారుడు శ్రీనాథ్ తనకుటుంబంతో బెంగళూరులో స్థిరపడ్డాడు. శ్రీనాథ్ చిన్నాన్న అయిన బలరాం కుమారుడు ప్రభాకర్ డికెపల్లిలో ఉంటూ 2013లో ఓ హత్య కేసులో నిందితుడుగా ఉండడంతో జైలుకు వెళ్లి 2022లో బయటకు వచ్చాడు. ఇతని భార్యది ముద్దనపల్లి. కాగా ప్రభాకర్ బెంగళూరులో శ్రీనాథ్ ఇంట్లో జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యాడన్నారు. ఈ నేపథ్యంలో శ్రీనాథ్ బాగానే ఉండడంతో అతన్ని వ్యాపారం చేద్దాం అరవై లక్షలు పెట్టుబడి పెట్టు ఏడాది లోపే లాభాలు వస్తాయని చెప్పి ప్రభాకర్ శ్రీనాథ్ నుంచి దాదాపు 40లక్షలు అప్పు తీసుకున్నాడు. అయితే ఏడాది అనంతరం ఎలాంటి లాభం ఇవ్వలేదు, శ్రీనాథ్ ఈవిషయంపై ప్రభాకర్‌ను అడిగాడు. చివరకు తన పాప ఆరోగ్యం బాగా లేదని పది లక్షలు కావాలని అడిగితే గత అక్టోబర్ నెలలో కుప్పానికి రమ్మని ఇస్తానని చెప్పి పని కాలేదని ప్రభాకర్ పంపేశాడన్నారు. కుప్పం వచ్చే సమయంలో ఫోన్ తేవద్దని సైతం సూచించాడన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 27న శ్రీనాథ్ కుప్పంకు వచ్చాడని అప్పటికే శ్రీనాథ్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్న ప్రభాకర్ తనకు జైలులో పరిచయం అయిన చిత్తూరుకు చెందిన మరో నిందితుడ్ని కుప్పంకు పిలిపించుకున్నాడు. స్థానిక కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇంటిని ఇదివరకే కొనుగోలు చేసిన ప్రభాకర్ శ్రీనాథ్‌కు అక్కడకు తీసుకెళ్లి మత్తుమాత్రలు ఇచ్చాడన్నారు. అనంతరం అతని తలపై సమ్మిటతో కొట్టి హతమార్చి ఇంట్లో తీసిన గుంతలో పూడ్చిపెట్టి వెళ్లిపోయారన్నారు. తన భర్త కుప్పం వెళ్లి రాకపోగా శ్రీనాథ్ భార్య అక్టోబర్ 31న కుప్పంకు వచ్చి ప్రభాకర్‌ను అడిగితే తనకు తెలియదని పేర్కొన్నాడన్నారు. దీంతో శ్రీనాథ్ భార్య బెంగళూరు అత్తిబెలె స్టేషన్‌లో తన భర్త కన్పించడం లేదని ఫిర్యాదు చేసింది. దీంతో కర్ణాటక పోలీసులు ప్రభాకర్‌ను అదుపులో తీసుకుని విచారించగా బుకాయించాడన్నారు. చివరకు అతని సెల్‌ఫోన్ కాల్ డేటా పరిశీలించి చిత్తూరుకు చెందిన వ్యక్తిని అదుపులో తీసుకుని విచారించగా హత్య కేసు వెలుగుచూసిందన్నారు. ఆదివారం కర్ణాటక పోలీసులు నిందితులను తీసుకువచ్చి కాలనీలోని ప్రభాకర్ ఇంటినుంచి శ్రీనాథ్ మృతదేహాన్ని వెలికితీశారు. కర్ణాటక పోలీసులకు అర్బన్ సిఐ శంకరయ్య, ఎస్సై బాబులు సహకరించారు.

# రెండోఘాట్‌లో కారు బోల్తా



**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినుండి తిరుమలకు వస్తున్న తమిళనాడు భక్తుల కారు రెండోఘాట్‌లో లింకురోడ్డుకు కిలోమీటరు ముందే అదుపు తప్పి బోల్తాపడింది. కారు అతివేగంగా నడపడంతో మలుపువద్ద అదుపుచేయలేక రైలింగ్‌ను ఢీ కొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తమిళనాడు భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. ఐదేళ్ళచిన్నారి ఉన్నట్లు పోలీసులుతెలిపారు. అదేమార్గంలో వెళుతున్న ప్రయాణీకులు కారులోంచి భక్తులను బయటకు తీసి వాహనంలో తిరుమల అశ్వనీఆస్పత్రికి తరలించారు.ఈ సంఘటనతో తిరుమలకు వచ్చే వాహనాలు కిలోమీటరు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు, తిరుమల ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని కారును తొలగించారు. ఆ తరువాత వాహనాలు తిరుమలకు కదిలాయి. తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు.

# చరిత్రాత్మక వేదికగా విశాఖ సిఐఐ సమ్మిట్

**సచివాలయం,నవంబర్ 16,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చిన చారిత్రాత్మక వేదికగా విశాఖ సీఐఐ సమ్మిట్ నిలిచిందని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.ఏపిని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ఎంతగా శ్రమిస్తున్నారో నిరూపించింది.పెట్టుబడులకు ఏపిని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన సత్తాను చాటారు.మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు.మిగిలిన రాష్ట్రాలకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో ఏపికి పరిశ్రమలు క్యూ కట్టాయి. మొత్తం రూ.13లక్షల కోట్ల పెట్టుబడులు,16లక్షల ఉద్యోగాలు రావడం ఏపి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం.అన్ని కీలక శాఖలతో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపింది. మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వెళ్లడం..ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం.సీఐఐ సదస్సులో ప్రతి జిల్లాకి ప్రాధాన్యత లభించింది.ప్రతి జిల్లాకు పరిశ్రమలను తీసుకొచ్చారు.సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రానికి విస్తరించేలా సిఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ కృషి చేశారు.

# రామోజీ అవార్డు గ్రహీతలు వీరే..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్16:** రామోజీరావు అవార్డు గ్రహీతలకు రూ.5లక్షల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం,జ్ఞాపికను అందజేసి సత్కరించారు. **అమలా రూయా:** గ్రామీణాభివృద్ధి విభాగంలో అసాధారణ కృషి చేసినందుకు అవార్డు లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చారు. **శ్రీకాంత్ బొల్లా:** యూత్ ఐకాన్ కేటగిరీలో గుర్తింపు పొందారు. యువతకు ప్రేరణగా నిలిచి, విద్య,ఉపాధిరంగాల్లో కొత్త మార్గాలను సృష్టించారు. **మాధవీలత:** సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభ చూపి అవార్డు సాధించారు. **ఆకాశ్ టాండన్:** మానవసేవా రంగం లో అమానత్వంగా కృషి చేసినందుకు గౌరవం లభించింది. అసహాయులకు, అనా థలకు అందించిన సేవలు అపూర్వమైనవి. **ప్రసన్న శ్రీ:** కళ సంస్కృతి క్షేత్రంలో సృజనాత్మక తకు అవార్డు. భారతీయ సంస్కృతి, కళలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారు. **జైదీప్ హార్దికర్:** జర్నలిజం రంగంలో సత్య సంధత,నిర్మలతతో పనిచేసినందుకు గుర్తింపు. **పల్లవి ఘోష్:** మహిళా సాధికారత కేటగిరీలో అవార్డు. మహిళల హక్కులు, సాధికారత కోసం చేసిన కృషి ప్రశంసనీయమైనది.

# తిరుమల సమాచారం



## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి

### సుప్రీంకోర్టు జడ్జి సూర్యకాంత్

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జి కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించి, తీర్థప్రసాదాలు అందజేశారు.



## అంతా మంచి జరగాలి: హైదరాబాద్ సిపి సజ్జనార్

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం శుభకరమని,అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు తెలంగాణ హైదరాబాద్ మహానగర సిపి సజ్జన్నార్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం స్వామివారి నైవేద్యవిరామ సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులుతీర్చుకున్నారు.ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సిపి సజ్జ నార్ వెంట తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,డిఎస్పీ విజయశేఖర్ పోలీసు అధికారులు ఉన్నారు.తిరుమలలో ఏర్పాట్లు,దర్శన సౌకర్యం బావుందన్నారు.




## భగవంతుని నామస్మరణతోనే మోక్షం

### కంచిపీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో మానవాళి ప్రతిఒక్కరూ భగవంతుని నామస్మరణతోనే మోక్షం కలుగుతుందని ,తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉంటారని కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి అనుగ్రహభాషణం చేశారు. కార్తీకమాసంలో ద్వాదశి ఘడియల్లో ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఆలయమర్యాదలతో మహాద్వారం వద్ద స్వాగతం పలికారు.స్వామి ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ నాయుడు, ఇఒ సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫిబ్రవరి నెల టిక్కెట్లు రేపు ఆన్‌లైన్‌లో విడుదల

### 21న వర్చువల్ సేవా, 24న అంగప్రదక్షిణ టోకెన్లు



**తిరుమల,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి 2026 ఫిబ్రవరి నెలాకోటా టిక్కెట్లు మంగళవారం ఉదయం నుండి టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఇందుకు టిటిడి ఐటి విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఫిబ్రవరినెలకు సంబంధించి రేపు మంగళవారం 18వతేదీ ఉదయం 10గం టలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మద్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. 21వ తేదీ ఉదయం 10గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవల టిక్కెట్లను విడుదల చేయనుంది.24న ఉదయం 10గంటలకు అంగప్రదక్షణ టోకెన్లు, శ్రీవాణి టిక్కెట్లు 24న ఉదయం 11గంటలకు, వృద్ధులు దివ్యాంగులు దర్శన కోటా 24వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 25న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గదుల కోటాను మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులుఆన్‌లైన్‌లో స్వామివారి దర్శన టిక్కెట్లను 'టిటిదేవస్థానమ్స్. ఎపి.జివొవి.ఇన్' వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.



## పద్మావతిలో ముగిసిన అంతర్జాతీయ నృత్యవాహిని

**తిరుపతి,నవంబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీపద్మావతిమహిళ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మూడురోజులు జరిగిన అంతర్జాతీయ నృత్యవాహిని అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్యమహోత్సవం ఉత్సాహంగా ముగిసింది. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఆహ్లాదకరంగా ముగిశాయి. గౌరవ అతిథిగా పద్మావతి వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ,రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని, ఎస్వీయూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య టి.నరసింగరావు, మైసూరు విశ్వవిద్యాలయం ఆచార్య కె.శీల శ్రీధర్, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని, కన్వీనర్ ఆచార్య పి.విజయలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ హిమబిందు,పిఆర్ఒ శ్రీరజని,విద్యార్థులు, కళాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం అత్యంత నిబద్ధతతో ,సమగ్రంగా నిర్వహించబడిందని అభినందించారు.ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు మహిళ విశ్వవిద్యాలయం ప్రతిష్టను ఉన్నతస్థాయికి తీసుకెళ్తాయని పలువురు వక్తలు కొనియాడారు. నృత్యవాహిని వంటి సాంస్కృతిక మార్పిడి వేడుకలు విద్యా ర్థులకు ప్రపంచ కళా సాంప్రదాయాలను చేరువుచేస్తాయన్నారు. అన్ని జట్లు తమ అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

వార్త


కోరికలు తీర్చుకునేందుకు, పనులు సానుకూలమయ్యేందుకు దైవాన్ని కొలిచే భక్తి భక్తికాదు. మనసును దైవమందు నిలపడానికి చేసే ప్రయత్నమే భక్తి.

న-ఇ.గిబ్బన్

# కాటేస్తున్న 'కాలుష్య చలి'

దేశమంతటా శీతలగాలులు ప్రారంభమయ్యాయి. ఎన్నడూ లేనిది ఈసారి 'సింగిల్ డిజిట్' ఉష్ణోగ్రత ప్రజల్ని ఇంట్లోంచి బయటకు రానీయడం లేదు. చలి రోజురోజుకి పెరిగిపోతోంది. సాధారణ ఉష్ణోగ్రతలు మటుమాయమై చలిగాలులు ప్రారంభమయ్యాయి. ఉష్ణోగ్రతలు బాగా పడిపోతాయన్న హెచ్చరికల మధ్య జనం ఇల్లు దాటి బయటకు రావడం లేదు. ఈ చలిని తట్టుకోవడం నిజానికి కష్టంగానే ఉంది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత కోర్ కోల్డ్‌వేవ్ జోన్‌లో ఉందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ (ఎన్‌పిసిసిహెచ్‌హెచ్), లోగడనే ప్రకటించింది. ఈసారి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోదగినవేమీ లేవు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5డిగ్రీల కన్నా కిందకు పడిపోయే ప్రమాదం ఉంది. మరో రెండ్రోజులు ఆగితే జనం పూర్తిగా ఇంటికి పరిమితమైపోవాల్సి వస్తుంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు 8.5డిగ్రీల నుంచి 12.5డిగ్రీల వరకు ప్రకృతి ఉత్పాతాలు వచ్చినప్పుడు వాతావరణ శాఖ సూచించే 'అలర్ట్'ల చలికి వేడికి కూడా వస్తాయి. చలి తీవ్రతకు సంబంధించి తెలంగాణలోని మంచిర్యాల జయశంకర్ భూపాలపల్లి, ఆసిఫాబాద్, ఆదిలాబాద్‌లకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ జిల్లాలలో 10 డిగ్రీలకన్నా తక్కువకు పడిపోవచ్చునని వాతావరణ విశ్లేషణల ద్వారా కనుగొన్న హెచ్చరికలివి. మిగిలిన జిల్లాలు కూడా కనిష్ట ఉష్ణోగ్రతలకు పడిపోవచ్చుననే అంచనాతో ఎల్లో అలర్ట్ జారీ అయింది. ఇప్పటికే చలి తీవ్రతతో ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల దాకా పొగమంచు ఉంటోంది. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే గత మూడు రోజుల్లో సాధారణం కన్నా 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. తెలుగు రాష్ట్రాలకు చలి వదిలేటట్టు లేదు. వాన విసుకులు వదిలేటట్టు లేవు. ఈ వరుణుడి శాపం ఈనాటిది కాదు. గత 5,6 నెలలుగా ఈ రెండు రాష్ట్రాల రైతాంగం నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. 'మొంథా'తుఫాను ప్రభావం నుంచి కుదుటపడుతున్నారనేలోపే మరో అవాంతరం మీద పడనున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలి తీవ్రత పెరిగిపోతోంది. అల్లూరి జిల్లా జి.మాడుగులలో 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏజెన్సీ ప్రాంతాలేకాదు మైదాన ప్రాంతాల్లోని శ్రీకాకుళం, కర్నూలు, ఎన్టీఆర్ జిల్లాలో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 6నుంచి 16 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలున్నాయి. కొన్ని జిల్లాల్లో వేడి గాలులు ఉన్నాయి. రానున్న రోజుల్లో 19వ తేదీ నాటికి దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుంది. అల్పపీడనం వాయుగుండంగా మారితే ఈ నెల 24నుంచి 27 వరకు కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీవర్షాలకు అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాల వర్ష వాతావరణం నుంచి శీతల కాలానికి ప్రవేశిస్తున్నామనుకున్న తరుణంలో మళ్లీ వర్షాలంటే ఇక రైతు ఏమైపోతామో అనే భావన రైతాంగంలో ఉంది. నిన్నమొన్నటి వరకు అధిక కాలుష్య సూచీలతో సతమతమైన ఢిల్లీ కూడా శీతల గాలుల వ్యాపిస్తున్నాయి. రాజధాని వాసులకు ఎలాంటి ఊరట లభించే అవకాశం లేదు. తెలుగురాష్ట్రాలకు సంబంధించి మరికొన్ని రోజులు చలిగాలులను భరించక తప్పదు. ఎవరూ బయటకు రాలేకపోతున్నారు. రాత్రిపూట చలిగాలులకు శరీరం మంచులెక్కుతోంది. ఏమయినా కొరికే చలికి ప్రజలు గజగజలాడిపోతున్నారు. తెలంగాణలోని పది జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సంగారెడ్డిజిల్లా కోహీర్‌లో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత 7.8డిగ్రీలు నమోదైంది. అన్ని చోట్ల దాదాపు 9డిగ్రీల కన్నా తక్కువ నమోదైంది. వచ్చే నాలుగైదు రోజుల్లో కొన్ని ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 4డిగ్రీల మేరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఆంధ్రలో అల్పపీడనం వాయుగుండం ప్రభావం ఉండనే ఉంది. ఈ కారణం చేత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తాయి. ఇలాంటి వర్షాలకు పంటలు చివర ప్రయత్నంగా మరోసారి నష్టాలతో చితికిపడిపోవడం ఖాయం. చలి నుంచి కాపాడుకునేందుకు తెల్లారి లేచి చలిమంటలు వేసుకుంటున్నప్పుడు కాలుష్యం వెదజల్లుతుందని వాటి జోలికి పోరాదని వైద్యులు చెబుతున్నారు. మంటల వేడిమి కోసం ప్లాస్టిక్ రబ్బరు, ఇతరత్రా చెత్త కూడా మండుతున్నప్పుడు కాలుష్యం నుంచి కాపాడడం కష్టమని వాటికి పిల్లల్ని దూరంగా ఉంచమని వేడుకుంటున్నారు. ఇలాంటి మంటల సమయంలో సూక్ష్మ ధూళికణాలు వ్యాప్తి చెంది విషతుల్యమౌతుంటాయి. ఈ గాలులు కారణంగా శ్వాసకోశ సమస్యలు వస్తాయని, తమవద్ద ఇలాంటి వ్యాధులకు గురయిన పిల్లలు, పెద్దలు, వృద్ధులు చికిత్సకు కోసం వస్తున్నారని వైద్యులు చెప్తున్నారు. ఆస్తమా, క్యాన్సర్, దీర్ఘకాలిక సమస్యలు ఏర్పడకుండా హార్మోన్ల అసమతుల్యత, ఆమ్లవర్షాల నుంచి కట్టడి చేసుకోవాలి. ఇంటిలోకి చలి ప్రవేశించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ మధ్యనే చలితీవ్రత తట్టుకోలేక ఇద్దరు వృద్ధులు దుర్మరణంపాలయ్యారు. ఉలెన్ దుస్తులు ధరించి బయటకు రావచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు. చలి పెరగడంతో తాము నిల్వ చేసుకున్న పత్తిపై తేమ శాతం పెరుగుతోందని పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేయడం చూస్తున్నాము.

పుస్తకాలు చదవాలనే అభిలాష ఉన్నవారు ఎక్కడ ఉన్నా సుఖంగా ఉంటారు.



ఆస్కార్‌వైల్డ్

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జి ఎలియట్

# ప్రజావాక్కు



## నితీశ్ మెడలోనే బీ'హారం'

బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిసీట్ల ప్రభంజనం సృష్టించింది. ఆ కూటమిలోని ముఖ్యమైన పార్టీలన్నీ తమ ఓట్ల, సీట్లశాతాల్ని గణనీయంగా పెంచుకున్నాయి. రెండు దశాబ్దాలుగాముఖ్యమంత్రి పదవిని ఎలాగోలాచేతిలోనే ఉంచుకున్న నితీశ్ కుమార్, ఈసారి పద్ధతిగా పదోసారి అధిష్టించడానికి అర్హత పొందారు. ఆయన పార్టీ జేడీయూ కూడా అధికసంఖ్యలో సీట్లుసాధించి, కూటమిలో మొదటి స్థానం పొంది పదవిని దర్జాగా పొందే స్థితిలో ఉన్నారు. బీజేపీ కూడా నాయకుడిగా ఆయన పేరే చెప్తూ వచ్చింది. కాబట్టి అన్నీ అనుకున్నట్టే జరగొచ్చు వారి విషయంలో. బీజేపీ ఎటూ బలంగానే ఉంది. మహిళా ఓట్ల పెరుగుదల నితీశ్ వైపే మొగ్గింది. అత్యంత వెనుకబడిన వర్గాలు, మహిళలు ఎన్డీఏ వెంట నిలిచారు. ఇది నితీశ్, మోడీ జోడీల ఉమ్మడి విజయం. ఈ ఘన విజయం వల్ల ప్రత్యేక ఎలెక్టోరల్ రివిజన్ పై కమ్ముకున్న నీలినీడల్ని విస్మరించరాదు.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## తెలంగాణలో చలి గాలులు

రాష్ట్రవ్యాప్తంగా శీతల గాలులు వీచడంతో చలితీవ్రత గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉత్తరతెలంగాణ జిల్లాల్లో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మంటలు వేసుకుని వేడిని పొందుతున్నారు. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) ప్రాంతంలో అత్యల్పంగా 10.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది ఈ సీజన్‌లోఇప్పటివరకు నమోదైన అత్యంతతక్కువ ఉష్ణోగ్రతల్లో ఒకటిగా గుర్తించారు. చలిగాలుల వల్ల వివిధ జబ్బులు వచ్చే అవకాశాలు వున్నాయి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ప్రతి నెల స్ఫూర్తి ప్రోగ్రాం నిర్వహించాలి

విద్యార్థులకు ప్రతినెల నిర్ణీత సమయంలో ప్రతి విద్యా సంస్థలలో స్ఫూర్తి ప్రోగ్రామ్ నిర్వహించాలి. గురుకులాలలో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలోమొదటి తరగతి నుండి డిగ్రీస్థాయివిద్యార్థులకు ఈప్రోగ్రాం నిర్వహించాలి. ప్రతి విద్యా సంస్థ నుండి మంచి మోటివేషన్ స్పీకర్ కూడా పాల్గొనే విధంగా ఈ ప్రోగ్రామ్‌లను నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్

## సిబ్బంది కొరత

రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం బోధనా సిబ్బంది తీవ్రకొరతతో అస్తవ్యస్తంగా మారాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం దాదాపు 70-75 శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఐదు నెలల క్రితమే నియామక మార్గదర్శకాలు ప్రకటించినప్పటికీ, అమలు జరగకపోవడం ప్రశ్నార్థకం. ఈకొరత కేవలం సంఖ్యల సమస్య కాదు. రాష్ట్ర ఉన్నత విద్యా ప్రమాణాలు, విద్యార్థుల భవిష్యత్తు దీనిపై ఆధారపడి ఉన్నాయి. అధ్యాపకుల కొరత కారణంగా బోధన నాణ్యత తగ్గిపోగా, పరిశోధన కార్యకలాపాలు కూడా మందగిస్తున్నాయి. ప్రాజెక్టులు, కొత్త పరిశోధన పత్రాలు తగ్గిపోవడంవల్ల విశ్వవిద్యాలయాలు కేంద్రనిధులు ప్రతిష్టాత్మక గ్రాంట్లు కోల్పోతున్నాయి. ఇంకా, సిబ్బంది తక్కువ ఉండటంతో ఉన్న అధ్యాపకులపై పనిభారం పెరిగి, విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందడం లేదు.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

రహదారి ప్రమాదాలు, మరణాలు సంభవించని రోజులేదు. దీనికి అనేక కారణాలు గోచరిస్తున్నాయి. డ్రైవర్లు మద్యం సేవించి నడపడం, స్టీరింగ్ ముందు కూర్చుని సెల్‌ఫోన్లు చూస్తూ, మాట్లాడుతూ, నిద్ర మత్తులో నడపడం ఇంకా పరిమితికి మించిన వేగం పెంచడం, సడెన్‌గా బ్రేక్ వేయడం, అనుభవం, లైసెన్సు లేని చోదకులు, నియమంప్రకారం నిర్వహణ లేని వాహనాలు, పాతబడిన వాటిని ఉపయోగించడం ఇలా అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు బస్సులు అన్నిటికి ఇవే లోపాలున్నాయని అనిపిస్తోంది. మరీ ముఖ్యమైంది ఏమంటే అధికారులు సమగ్ర పరిశీలనలు చేయకుండా పర్మిట్లు, పర్మిషన్స్ ఇవ్వడం కూడా ఒక కారణమై ఉండవచ్చు. ప్రయాణీకుల ప్రాణాలు తమ చేతులలో ఉన్నాయని డ్రైవర్లు మరువకూడదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## బదలీ అయినవారికి పోస్టింగ్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్‌స్కూల్స్‌లో పనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పీజీటీలు, టీజీటీల బదలీలను నిర్వహించినవారికి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలి. పోస్టింగ్ ఇవ్వకుండా ఎక్కడివారిన అక్కడే ఉంచినట్లయితే బదలీలు వృథాఅవుతాయి. కొంత మందికి పోస్టింగ్ ఇచ్చి మరికొంత మందికి ఇవ్వకపోవడం బాధాకరం. మోడల్ స్కూల్స్ సిబ్బందికి ఈ అవకాశాన్ని కల్పించాలి.

- టి. సురేష్, ఆంధ్రప్రదేశ్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎన్నికల సంస్థపై కేంద్ర పెత్తనమా!

**భారతీయులు తమ విలువైన ఓటు హక్కుతో నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలో లేని వ్యక్తులపై ఓట్లుచూయించి, ఒక వ్యక్తికే అనేక ప్రాంతాల్లో ఓట్లు చూయించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అంటే భారతీయ ప్రజల ఆలోచనకి వ్యతిరేకమైన ప్రభుత్వాలు ఏర్పడుతున్నప్పుడు, ప్రజల ఇష్టాలకి గౌరవం లేనప్పుడు దేశ ప్రజలను, గొప్పనైన రాజ్యాంగాన్ని పాలకులు ఇష్టానుసారం అగౌరవపరుస్తున్నట్లే కదా. అలాంటప్పుడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు ఎలా వర్ధిల్లాబడతాయి.! కాబట్టి అంతిమంగా ఇలాంటిఅనేక సందేహాలకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు నైతిక విలువలతో వ్యవహరించి 140కోట్ల మంది భారతీయులకి వాస్తవాలతో కూడిన సమాధానం చెప్తూ, భారత సార్వభౌమాధికారాన్ని, భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఉండే స్వతంత్ర ప్రతిపత్తిని రక్షించి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనే విషయాన్నిలోతుగా ఆలోచిస్తూ పార్టీలకు, కుల, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.**

పుల్లెంల గణేష్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం లేకుండా స్వతంత్రంగా పనిచేసే అతికొద్ది సంస్థల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థ ప్రధానమైనది. ఎందుకంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకై ఓటర్లకు సంబంధించిన ఓటర్ లిస్ట్‌ని తయారు చేసేది, వివిధ రాజకీయ పార్టీలకి గుర్తింపుని, రాజకీయ పార్టీలకి చిహ్నాలని కేటాయించేది కేంద్ర ఎన్నికల సంస్థ. కాబట్టి ఐదు సంవత్సరాలకి ఒకసారి నూతనంగా ఏర్పాటు అయ్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వ్యవస్థపై పెత్తనం చూయించి వివిధ రాజకీయ పార్టీలకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి అనుకూలంగా వ్యవహరించేలా వేటికి కూడా హక్కు ఎన్నికల వ్యవస్థపై ఉండదు. భారతదేశం అంటే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యా దేశంగా ఉండడానికి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 324 ద్వారా అంబేడ్కర్ ఎన్నికల వ్యవస్థకు చాలా పటిష్టమైన భద్రతను ఇస్తూ, స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు. అందుకే కేంద్ర, రాష్ట్రాల్లో ఎంతటి బలమైన ప్రజాబలం ఉన్న నాయకులు ఉన్నప్పటికిని ఎన్నికల వ్యవస్థని, వాటిని నడిపే అధికారులని ఆయా పార్టీలకి, ప్రభుత్వాలకి అనుకూలంగా వ్యవహరించడానికి అవకాశం లేదు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాడానికి భారత రాజ్యాంగం రూపంలో ఎన్నికల వ్యవస్థకి అత్యున్నతమైన స్వేచ్ఛ స్వతంత్ర ఉన్నది. ఇది భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని చెప్పడానికి నిదర్శనం. కానీ గత దశాబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వంలో బిజెపి అనుబంధ ఎన్డీయే ప్రభుత్వ హయాంలో కేంద్ర ఎన్నికల వ్యవస్థ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి అనేక సందర్భాల్లో అనుకూలంగా వ్యవహరిస్తున్నదని ప్రతిపక్ష పార్టీ నాయకులు బలమైన ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపిస్తూ హర్యానా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాని ఎన్నికల వ్యవస్థని తమకి అనుకూలంగా మలుచుకొని హర్యానాలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఆధారాలతో సహా ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా ఢిల్లీలో ప్రొజెక్టర్లో ఫోటో, వీడియోలు వేసి ఎన్నికల వ్యవస్థ లోపాలను వివరిస్తూ దాదాపు 25 లక్షల నకిలీ ఓట్లు హర్యానాలో ఉన్నాయని చెప్తున్నారు. అందువల్లనే హర్యానాలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. అందుకు బలమైన ఆధారాలు చూపిస్తూ బ్రెజిల్ దేశానికి చెందిన మోడల్ పేరుపై వివిధ పేర్లతో హర్యానాలో 22 చోట్ల ఓటు హక్కు ఉండడం రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోర్ విధానానికి బిజెపి పాల్పడుతున్నదని నమ్మక తప్పని పరిస్థితి నెలకొన్నది. అంతేకాదు బ్రెజిల్ మోడల్ కూడా రాహుల్ గాంధీ చూయించిన ఆధారాలకు స్పందించి అవి తన గతంలోని మోడల్ ఫొటోస్ అని, ప్రస్తుతం భారతదేశంలో తాను వైరల్ అవ్వడం ఓటు హక్కు కూడా ఉండడాన్ని తీవ్రంగా





ఖండించింది. ఇది మన దేశంలోని ఎన్నికల వ్యవస్థలోని లోపాలకి నిదర్శనం కాదా, విదేశీయుల ముందు అత్యున్నత విలువలతో కూడిన భారత రాజ్యాంగాన్ని అవమానపరచడం కదా..! మరి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై ఎన్నికల వ్యవస్థ తప్పు లేనప్పుడు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికల వ్యవస్థ వ్యవహరించనప్పుడు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల వ్యవస్థపై తప్పుడు ఆరోపణ చేస్తూ, ఎన్నికల వ్యవస్థనే అభాసుపాలు చేస్తున్నారని ఎన్నికల అధికారులు ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు. కేంద్ర ఎన్నికల సంఘం తమ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోలేకపోతున్నదంటే కేంద్ర ఎన్నికల వ్యవస్థ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్నదా..? అనే విషయాన్ని మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు సైతం నమ్మక తప్పడం లేదు.! ఎందుకంటే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఒక్క ఓటే నాయకుల గెలుపు, ఓటమిని నిర్ణయిస్తుంది. కాబట్టి భారతదేశమంటేనే ఒకే వ్యక్తి ఒకే ఓటు ఒకే విలువ అనే రాజ్యాంగబద్ధమైన ఉన్నత విలువలతో కూడిన అంశం కాబట్టి ఒక్క ఓటు ఐన ముఖ్యమైనదనే విషయం జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా చూయిస్తూ, బిజెపి కేంద్ర ప్రభుత్వంఓటు దొంగతనానికి పాల్పడుతున్నదనే అంశంలో ఎన్డీఏ ప్రభుత్వంలో, మోడీ నేతృత్యంలో ఎలాంటి లోపాలు లేనప్పుడు కేంద్ర ఎన్నికల సంస్థని తమకి అనుకూలంగా కీలు బొమ్మగా మార్చుకోవడం లేదని నిజం ఐతే, తప్పుడు ఆరోపణలు చేస్తూ భారతీయ ప్రజల ఓట్లని, ప్రజల ఆత్మ గౌరవాన్ని కించపరచేలా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు! అంటే రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉన్నదని కేంద్ర ఎన్నికల వ్యవస్థ, కేంద్ర ప్రభుత్వ గుప్పిట్లో ఉన్నదని ప్రధాని చెప్పదలుచుకున్నారా? అంటే భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికల వ్యవస్థకి కల్పించిన స్వతంత్ర ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదంటే భారత రాజ్యాంగాన్ని, 140 కోట్ల భారతీయ ప్రజల ఆత్మ గౌరవాన్ని అవమాన పరుస్తున్నట్లే కదా! భారతీయులు తమ విలువైన ఓటు హక్కుతో నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలో లేని వ్యక్తులపై ఓట్లు చూయించి, ఒక వ్యక్తికే అనేక ప్రాంతాల్లో ఓట్లు చూయించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అంటే భారతీయ ప్రజల ఆలోచనకి వ్యతిరేకమైన ప్రభుత్వాలు ఏర్పడుతున్నప్పుడు, ప్రజల ఇష్టాలకి గౌరవం లేనప్పుడు దేశ ప్రజలను, గొప్పనైన రాజ్యాంగాన్ని పాలకులు ఇష్టానుసారం అగౌరవపరుస్తున్నట్లే కదా. అలాంటప్పుడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు ఎలా వర్ధిల్లాబడతాయి.! కాబట్టి అంతిమంగా ఇలాంటిఅనేక సందేహాలకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు నైతిక విలువలతో వ్యవహరించి 140 కోట్ల మంది భారతీయులకి వాస్తవాలతో కూడిన సమాధానం చెప్తూ, భారత సార్వభౌమాధికారాన్ని, భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఉండే స్వతంత్ర ప్రతిపత్తిని రక్షించి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనే విషయాన్ని లోతుగా ఆలోచిస్తూ పార్టీలకతీతంగా, కుల, మతాలకతీతంగా, ప్రాంతాలకు అతీతంగా మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం. •

# పిల్లలపై తల్లిదండ్రుల ప్రవర్తన ప్రభావం

మేకిరి దామోదర్

నారుతోపాటు నీరు పోసే తీరుపైనే మొక్క ఎదుగుదల ఆధారపడి ఉంటుంది. పిల్లల పెంపకం కూడా అంతే! చిన్నప్పటినుంచి వారితో తల్లిదండ్రులుగా, పిల్లల ఎదుగుదలలోని వివిధ దశల్లో ఎలా ప్రవర్తిస్తున్నామనే దాన్నిబట్టి వారి వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుంది. మన పిల్లలు మొట్టమొదటి సూపర్ హీరోల్లా ఆరాధించేది సూపర్ మ్యాన్‌నో, సూపర్ హీరోనో, స్పైడర్ మాన్నో కాదు..తమ తల్లిదండ్రులనే. చిన్నారులు తొలుత ఎక్కువగా విశ్వసించేది, ప్రేమించేది తాము అనుకరించాలని కోరుకునేది కూడా వారినే. తల్లిదండ్రులు పరిపూర్ణ వ్యక్తులుగా వ్యవహరిస్తూనే, కన్నబిడ్డల్ని ప్రేమగా చూసుకుంటూవారితో గడిపేందుకు తరచూ సమయం కేటాయించుకుంటే చాలు. పిల్లలకు గొప్ప మేలు చేసినట్లేనని మానసిక నిపుణులు అంటున్నారు. ప్రతి కుటుంబంలో పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర చాలాకీలకం, ఇది కాదనలేని వాస్తవం. తల్లిదండ్రుల పెంపకాన్ని బట్టి పిల్లల ప్రవర్తన ఉంటుందనేది నిజం. కానీ ఆధునిక టెక్నాలజీ మారుతున్న సామాజిక పరిణామాలు, ఆర్థిక పరిస్థితుల ప్రభావం తదితరాల మూలంగా తల్లిదండ్రుల భావోద్వేగాల ప్రతికూల ప్రభావం, తరచూ గొడవలు పడడం మూలంగా పిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని మానసిక వైద్య నిపుణులు అంటున్నారు. ఇలాంటి ఘటనలు ఎదిగే వయసులో వారిని మానసికంగా కృంగిపోయేలా చేస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇంట్లో పిల్లలు పెద్దవారయ్యాక కూడా తల్లిదండ్రులు ప్రవర్తనలో మార్పులు రాకపోవడం. అదే తరహా గొడవలు వాదోపవాదాలు ఎదిగిన పిల్లల ముందు పెట్టడం మూలంగా యువతరం భావోద్వేగాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని చెప్తున్నారు. ఒక వయసు వచ్చి చదువు పూర్తయి పరీక్షలకు సన్నద్ధం కావటమో, ఉద్యోగాలు, వ్యాపారం వంటివి చేస్తున్న పిల్లలకు తల్లిదండ్రులు తగులాటడం అనేది వారి సంతతికి ఆధునిక సమస్యగా పరిణమించింది. అలాంటి సందర్భాల్లో గొడవలు ఆపాలని ప్రయత్నించినా తల్లిదండ్రులు వినకపోవడం, తిరిగి వారి ఎదిగిన పిల్ల




లనే నిందించడం వంటివి చేస్తున్నారు. ఉద్యోగం, పెండ్లి, భవిష్యత్తు వంటి అనేక బాధ్యతలు మీద పడుతున్న సమయంలో ఇలాంటివి దేశంలోని పలు కుటుంబాల్లో యువతి, యువకులకు ఇబ్బందికరంగా మారాయని మానసిక నిపుణులు అంటున్నారు. ఫలితంగా వారు తీవ్ర ఒత్తిడి గురవుతున్నారని చెప్తున్నారు. పిల్లలు పెద్దవారయ్యాక కూడా తల్లిదండ్రుల మధ్య గొడవలను చూసి పెరిగిన కారణంగా వారిలో కలిగే బాధ, ఆందోళన, దుఃఖము వంటివితగ్గిపోవు. తల్లిదండ్రుల మధ్య జరిగే గొడవల్లో పిల్లలు పావులుగా చిక్కుకపోతున్నారు. ఇద్దరినీ సముదాయించాలని వారు ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో పంతాలకు పోవడం కారణంగా పిల్లలకు ఏమి చేయాలో పాలు పోనీ పరిస్థితి నెలకొంటున్నాయి. ఇలా పిల్లలే మధ్యవర్తులుగా మారుతున్న సందర్భాల్లో తల్లిదండ్రులు పిల్లలను పక్షపాతం వహిస్తున్నవంటూ తిరిగి తల్లిదండ్రులే పిల్లలను ఆరోపిస్తున్న సందర్భాలు ఉంటున్నాయి. ఇలాంటి స్థితి పిల్లల, ఎదుగుతున్న యువత మానసిక భావోద్వేగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దేశంలోని మెజార్టీ యువత ఇదే అనుభవాలను ఎదుర్కొంటుందని మానసిక వైద్యులు చెప్తున్నారు. తల్లిదండ్రులు పిల్లలకు విలువలు బోధించాలి. ఇక్కడ ప్రధానంగా తల్లిదండ్రులు జాగ్రత్తగా వహించాల్సిన విషయం ఏమంటే? గొడవలు ఆపాలన్న మధ్యవర్తి పాత్ర పిల్లల బాధ్యత కాదన్న విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలి. పిల్లలు తల్లిదండ్రుల నుంచి సంస్కారం నేర్చుకోవాలి. మరోవైపు పలువురు తల్లిదండ్రులకు కూడా పిల్లలకు మంచి, చెడు చెప్పే సమయం ఉండటం లేదు. విలువల గురించి మాట్లాడుకోవడం కష్టమయింది. ఇలాంటి పరిస్థితుల్లో పెరుగుతున్న పిల్లలు దారి తప్పుతున్నారు. పరిస్థితి చేయి దాటిన తరువాత తల్లిదండ్రులు బాధపడుతున్నారు. అందుకే పిల్లల పెంపకం విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. విలువలు పాటించాలి, పిల్లలకు బోధించాలి. ఇంట్లో ఎప్పుడు ఘర్షణ వాతావరణం ఉంటుందో అప్పుడు పిల్లల మానసిక ప్రశాంతత దెబ్బతింటుంది. అభద్రతా భావం ఏర్పడుతుంది. తల్లిదండ్రుల ఆస్తులు వారి సంతానమే. ఆ పిల్లలను సమాజంలో సంస్కారవంతులుగా, ఉన్నత స్థాయిలో ఎదగాలంటే..ఆస్తులు కాదు? విలువలను ఇచ్చే విద్యతో పాటు కుటుంబంలో తల్లిదండ్రుల ప్రవర్తనే మంచి వ్యక్తిత్వం గల వ్యక్తులుగా ఎదగడానికి తోడ్పడుతుందని నేటితరం భావించాల్సిన అవసరం ఎంతో ఉంది. •

# విజ్ఞాన, సంస్కృతుల నిలయం గ్రంథాలయం

డా. పూసపాటి వేదాద్రి

గ్రంథాలయం అంటే కేవలం పుస్తకాల నిల్వగూడి కాదు, అది విద్యా, సాహిత్య, సంస్కృతి, విజ్ఞానాలకు కేంద్ర బిందువుగా పనిచేస్తుంది. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, పాఠకులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఇంటర్నెట్, సోషల్ మీడియా వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ గ్రంథాలయాల ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదు. ఎందుకంటే పుస్తకాలు ఇస్తున్న లోతైన జ్ఞానం, విశ్లేషణా శక్తి, ఆలోచనా సంపత్తి అమూల్యం. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి నవంబర్ 21 వరకు భారతదేశంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయి. పుస్తకాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం, చదవడం అలవాటు పెంపొందించడం ఈ వారోత్సవాల ప్రధాన లక్ష్యం. జ్ఞానంఅనేది మనిషిని సంపూర్ణుడిగా మార్చే శక్తి. ఆ జ్ఞానానికి నిలయమేవైతే గ్రంథాలయం. అదే ఈ వారోత్సవాల ద్వారా మరింత ప్రజల్లోకి చేరుతుంది. భారత దేశ చరిత్రలో గ్రంథాలయాలు విద్య, జ్ఞానం, ప్రజల్లో చైతన్యం పెంచడంలో కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా స్వతంత్రపోరాట కాలంలో గ్రంథాలయాలు జాతీయ చైతన్యాన్ని ప్రజల్లో నాటడంలో ఒక శక్తివంతమైన వేదికగా నిలిచాయి. బ్రిటిష్ పాలన కాలంలో భారతీయులు విద్య, జ్ఞానం, సాహిత్యం ద్వారా స్వాతంత్ర్య భావాలను బలపరిచే ప్రయత్నం చేశారు. విదేశీ పాలకుల అన్యాయాలను ప్రజలకు తెలియజేయడానికి, దేశభక్తి, జాతీయతను వ్యాప్తిచేయడానికి పుస్తకాలు, పత్రికలు, సమావేశాలు ముఖ్య సాధనాలయ్యాయి. ఈ క్రమంలో ప్రజల్లో చదువుపై ఆసక్తిని పెంచేందుకు గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి. 1900 దశకం ప్రారంభంలోనే బెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడులో గ్రంథాలయ ఉద్యమానికి ఉతమిచ్చే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఆ తరువాత దేశంలోని అనేక ప్రాంతాలకు ఈ ఉద్యమం విస్తరించింది. తెలుగునాట గ్రంథాలయ ఉద్యమాలకు ఒక విశిష్ట చరిత్ర ఉంది. ప్రజల్లో చదవాలనే తపన, అవగాహన పెంపు, సంస్కరణాత్మక భావజాలం ప్రచారం కోసం గ్రంథాలయాలు ప్రధాన వేదికలుగా నిలిచాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాల్లో ఈ ఉద్యమం సామాజిక, విద్యా, రాజకీయ రంగాల్లో ప్రభావవంతంగా సాగింది. 19వ శతాబ్దం చివరలో సామాజిక సంస్కరణ ఉద్యమాలు, జాతీయ స్వాతంత్ర్య ఉద్యమాలు ప్రజల్లో జ్ఞానోదయాన్ని పెంచాయి. ఈ నేపథ్యంలో ప్రజలలో చదువుపై ఆసక్తి పెరిగి, పుస్తకాల విస్తరణ కోసం గ్రంథాలయాల అవసరం ఏర్పడింది. తెలంగాణా ప్రాంతంలో గ్రంథాలయ ఉద్యమం స్వతంత్ర పోరాటం, ముఖ్యంగా నిజాం వ్యతిరేక పోరాటంతో సన్నిహిత సంబంధం కలిగి ఉంది. తెలంగాణాలో పాఠశాల విద్య అభివృద్ధి కష్టతరమైన కాలంలో, ఉస్మానియా విశ్వవిద్యాలయం (1918) స్థాపనతో ఉన్నతవిద్య విస్తరించింది. ఈ



విజ్ఞాన వాతావరణంలో గ్రంథాలయాల ఆవశ్యకత పెరిగింది. నిజాంల దోపిడీ పాలన, ఉర్దూ భాష ఆధిపత్యం ఉన్న సందర్భాలలో ప్రజల్లో జ్ఞానోదయం, స్వేచ్ఛాభావాల వ్యాప్తికి గ్రంథాలయాలు రహస్య కేంద్రాలుగా పనిచేశాయి. భారత దేశ చరిత్ర, దేశభక్తి కథలు, విప్లవ రచనలు ప్రజల్లో చైతన్యం పెంపొందించాయి. స్వరాజ్య అనే భావనను ప్రజలలో బలంగా నింపాయి. గ్రంథాలయాలు స్వాతంత్ర్య ఉద్యమానికి సమాచార కేంద్రాలుగా పనిచేశాయి. పత్రికలు, పాంప్లెట్లు, ప్రసంగాల ద్వారా ప్రజలు ఉద్యమ కార్యక్రమాలను తెలుసుకుని వాటిలో పాల్గొన్నారు. అక్షరాస్యత పెంపుద్వారా ప్రజలను జాగృతం చేయడంలో గ్రంథాలయాలు కీలకంగా మారాయి. ప్రజల్లో ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంపొందించాయి. మహాత్మా గాంధీ, బాల గంగాధర తిలక్, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్ వంటి నేతల రచనలు గ్రంథాలయాల ద్వారా ప్రజలకు చేరాయి. వీటిలోని ఆలోచనలు స్వాతంత్ర భావజాలానికి బీజం వేశాయి. అనేక గ్రంథాలయాలు సమావేశ కేంద్రాలుగా ఉపయోగపడ్డాయి. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించింది. భారతదేశంలో గ్రంథాలయ ఉద్యమం కేవలం పుస్తకాలు సేకరించి భద్రపరచడం కోసం కాకుండా, ప్రజలలో అక్షరాస్యతను, చైతన్యాన్ని, జాతీయ భావాన్ని పెంపొందించడానికి ఒక ముఖ్యమైన సామాజిక సాంస్కృతిక ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ఈ ఉద్యమం భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించింది. ఎందుకంటే గ్రంథాలయాల ద్వారానే మహాత్మా గాంధీవంటి జాతీయ నాయకుల సందేశాలు సామాన్య ప్రజలకుచేరాయి. తెలుగు భాష సంస్కృతి పరిరక్షణకు, తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఒక మైలురాయిగా నిలిచింది. నిజాం రాష్ట్ర ఆంధ్ర జనసంఘం ద్వారా గ్రంథాలయాలఏర్పాటుకు, తెలుగు భాషా వికాసానికి కృషి చేశారు. నిజాం రాష్ట్రంలో నిరంకుశ పాలనలో, గ్రంథాలయాలు ఒక రకంగా ప్రజాస్వామ్య సాధనకు, తెలుగు భాషా పరిరక్షణకు, స్వాతంత్ర్యోద్యమానికి వేదికలుగా నిలిచాయి. వారి నిస్వార్థ సేవ, దూరదృష్టి కారణంగానే ఈ ప్రాంతాలలో అక్షర జ్ఞానంవ్యాపించి, అనేక సామాజిక ఉద్యమాలకు పునాది పడింది. జాతీయ చైతన్యం పెరిగింది. అక్షరాస్యత, విద్య విస్తరించింది. దేశభక్తి భావాలు బలపడ్డాయి. ప్రజలు స్వేచ్ఛ ఉద్యమంలో పాల్గొన్నారు. కొత్త ఆలోచనలు, సంస్కరణలు వ్యాప్తి చెందాయి. స్వాతంత్ర్య సంగ్రామానికి బలమైన మౌలిక వేదికగా మారాయి. భారత స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయాలు అమూల్యమైన సేవలు అందించాయి. ప్రజలను చదవడం, ఆలోచించడం, ప్రశ్నించడం వైపు మళ్లించాయి, జాతీయత, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలను ప్రజల్లో నింపాయి. భారత స్వాతంత్ర్య ఉద్యమ విజయానికి గ్రంథాలయాలు మౌన సైనికుల్లా పని చేశాయి అని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ గ్రంథాలయాల వారోత్సవాల్లో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ గ్రంథాలయాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించి, పుస్తక ప్రదర్శనలు, పఠన పోటీలు, వ్యాసరచన కార్యక్రమాలు, సాహితీ సదస్సులు, రచయితలతో సంభాషణ కార్యక్రమాలు వంటివి నిర్వహించి విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంచవలసిన ఆవశ్యకత ఉంది. పుస్తకాలు మనలో ఉన్న అనేక సందేహాలను తీర్చడమే కాక మనలో ఆలోచనా శక్తిని, పరిశీలనా దృక్కోణాన్ని పెంచుతాయి. గ్రంథాలయాలు మన సంస్కృతి, చరిత్రను భద్రపరిచే కేంద్రాలు, పాత పుస్తకాల ద్వారా పూర్వీకుల జ్ఞానం, వారి భావాలు, సంఘటనలు మనకు లభిస్తాయి. దాంతో మన జాతి పట్ల గౌరవం, బాధ్యత పెరుగుతుంది. •

# లాలూ ఇంట్లో 'రాజకీయ'చిచ్చు




కుటుంబ సభ్యుల మధ్య కీచులాటలు

కన్నీళ్లతో బయటకొచ్చిన కుమార్తెలు

ఆడబిడ్డల కన్నీళ్లు ఎవరికీ మంచిది కాదు: రబ్రీదేవి సోదరుడు సాధు యాదవ్

చెల్లెళ్ల జోలికొస్తే ఖబడ్దార్: తేజ్‌ప్రతాప్

తేజస్విపై రోహిణి తీవ్ర ఆరోపణలు

**పాట్నా, నవంబరు 16:** బీహార్ ఎన్నికల ఫలితాలు లాలూప్రసాద్ యాదవ్ కుటుంబంలో చిచ్చురేపాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీ ఆర్‌జెడి కేవలం 25స్థానాలకే పరిమితమైంది. ఎన్నికల ఫలితాలు కేవలం పార్టీపైనే కాదు, లాలూ కుటుంబంపై కూడా తీవ్ర ప్రభావం చూపాయి. లాలూ పెద్ద కుమారుడు తేజ్‌ప్రతాప్ ఇప్పటికే ఇంటి నుంచి, ఆర్‌జెడి నుంచి బయటకెళ్లిపోగా, తాజాగా అతని కుమార్తెలు నలుగురూ ఇంటి నుంచి వెళ్లిపో యారు. లాలూ ఇంట్లో ఏదో జరుగుతోంది బీహార్ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరు గుతోంది. ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన కుటుంబసభ్యుల మధ్య కీచులాటలేంటి?, ఇంటి నుంచి కూతుళ్లను కొడుకు తేజస్వి వెళ్లగొడు తుంటే తల్లిదండ్రులుగా లాలూ, రబ్రీదేవి ఏం చేస్తున్నారు? అంటూ ప్రశ్నలు లేవనెత్తుతు న్నారు. ఇక లాలూ ఇంట్లో కీచులాటలకు సంబంధించి కూతురు రోహిణి ఆచార్య రాజకీయాలకు గుడ్‌బై చెప్పారు. కుటుంబం నుంచి బంధాలు తెంచుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియాలో ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. కాగా, గత కొన్నేళ్ల నుంచి లాలూ కొడుకు తేజస్వి యాదవ్‌కు, రోహిణి ఆచార్యకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో అవి తారాస్థాయికి చేరాయి. కాగా, ఆదివారం వరుస సంచలన పోస్టులు పెట్టింది. సోదరుడు తేజస్విపై తీవ్ర ఆరోపణలు గుప్పించింది. అలాగే, తండ్రికి కిడ్నీ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించింది. ఆ పోస్టుల్లో "నిన్న ఓ కూతుర్ని, ఓ సోదరిని, ఓ వివాహితను, ఓ తల్లిని దారు ణంగా అవమానించారు. చెప్పుతో కొట్టడానికి కూడా ప్రయత్నించారు. ఆత్మ గౌరవం విషయంలో నేను వెనక్కు తగ్గను. ఏడుస్తున్న తల్లిదండ్రులు, అక్కాచెల్లెళ్లను వదిలి ఇంటి బయటకు రావాల్సి వచ్చింది. నన్ను ఓ అనాథలా మార్చేశారు.

నాపై అమానుషమైన కామెంట్లు చేశారు. డబ్బుల కోసం, టికెట్ కోసం మా నాన్నకు కిడ్నీ ఇచ్చానని అవమానించారు. ప్రతీ వివాహితకు నేను ఒకటే చెబుతున్నా మీ పుట్టింట్లో అన్నయ్య, తమ్ముడు ఉంటే ఏ పరిస్థితుల్లోనూ మీ తండ్రిని కాపాడేందుకు ముందుకు రాకండి. మీ సోదరులనే కిడ్నీ ఇవ్వమని చెప్పండి. మీరు ఎవరూ నా లాంటి తప్పు చేయకండి. ఏ ఇంట్లోనూ రోహిణి లాంటి కుమార్తె, చెల్లెలు పుట్టకూడదు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇది మంచిది కాదు: రబ్రీదేవి సోదరుడు సాధు యాదవ్:** రోహిణి నా మేనకోడలు ఆమె కన్నీళ్లతో ఇంటి నుంచి బయటకు రావడం తన మనస్సు కలిచివేసింది. ఏఇంటి ఆడబిడ్డ అయినా కన్నీళ్లలో బయటకెళ్లకూడదు. అది ఎవరికీ మంచికాదు అని రబ్రీదేవి సోదరుడు సాధు యాదవ్ పేర్కొన్నారు. 'రబ్రీదేవి నా సోదరి, నేను కూడా చాలా బాధలు పడ్డాను, కానీ నా సొంత సోదరికి వ్యతిరేకంగా నేనెప్పుడూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. రోహిణి ఆచార్య నా మేనకోడలు. ఎవరైనా ఆమెతో అలా ప్రవర్తించి ఉంటే, అది ఎప్పుడూ జరగకూడదు, అది తప్పు' అని సాధు యాదవ్ అన్నారు. ఎవరినీ ప్రత్యే కంగా వేలెత్తి చూపలేకపోయినా, పరిస్థితి పూర్తిగా ఆలోచించాల్సి న అవసరం ఉందన్నారు.

రబ్రీదేవి మరో సోదరుడు సుభాష్ యాదవ్ కూడా ఈ సంఘటనను ఖండించారు. 'ప్రస్తుతం జరుగుతున్నదంతా ఆర్‌జెడి ఓటమి వల్లే జరిగింది. నెల రోజుల క్రితం వారు సిఎం అవుతున్నారు. నేడు పార్టీని నడపడానికి సమర్థవంతమైన నేత కూడా లేడు. బీహార్ ఏమి కోరుకుంటున్నదో వారికి అర్థం కాలేదు. రోహిణి విషయానికొస్తే, ఆమెకు అలా జరగకూడదు' అని సుభాష్ యాదవ్ పేర్కొన్నారు.

**నా చెల్లెల్ని అవమానిస్తే సహించను:** తన చెల్లెలు రోహిణి ఆచార్యకు బాసటగా ఉంటానని, ఆమెను అవమానిస్తే సహించేది లేదని పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ హెచ్చరించారు. తన సోదరికి జరిగిన అవమానం సహించరానిదని అన్నారు. తనకు అన్యాయం జరిగితే భరించానని, అయితే తన చెల్లెల్ని అవమానిస్తే మాత్రం మౌనంగా చూస్తూ ఉండేది లేదని హెచ్చరించారు. తన సోదరిని చెప్పుతో కొట్టారనే విషయం తెలిసి తన గుండె రగిలిపోయిందన్నారు. నేరుగా ఎవరి పేరునూ ఆయన ప్రస్తావించకుండా తన కుటుంబంపై దాడి చేసిన వంచకులను బీహార్ ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. ఈ విషయంలో తన తండ్రి లాలూ ప్రసాద్ జోక్యం చేసుకోవాలని తేజ్‌ప్రతాప్ కోరారు. 'మీరు (లాలూ)ఒక్క సైగచేయండి చాలు. ఈ జయచందలను బీహార్ ప్రజలు పూడ్చిపెడతారు' అని తేజ్ ప్రతాప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇదేమీ రాజకీయ పోరాటంకాదని, ఇది ఒక కుటుంబ గౌరవం,ఒక ఆడకూతురు గౌరవం, బీహార్ ఆత్మాభిమానంపై జరుగుతున్నపోరాట మని అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.



# మెక్సికోలో జెన్‌జెడ్ ఉద్యమం

## వేలాది యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు

## ఘర్షణల్లో 100మంది పోలీసులకు గాయాలు

**మెక్సికోసిటీ, నవంబరు 16:** జెన్ జెడ్ ఉద్యమం ప్రపంచ దేశాలకు ఎగబాకుతోంది. నేపాల్‌లో ప్రభుత్వాన్నే కూల్చివేసిన ఈ జెన్‌జడ్ ఉద్యమం ఇపుడు ఉత్తర అమెరికాను తాకింది. మెక్సికోలో వేలాది మంది యువత రోడ్లపైకి వచ్చిన నిసనలు చేశారు. దేశ అధ్యక్షురాలు క్లాడియా షిన్‌బామ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే అధ్యక్ష భవనమైన నేషనల్ ప్యాలెస్‌లోకి దూసుకెళ్లేందుకు ఆందోళనకారులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు నిరసనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మెక్సికో సిటీలో జెన్ జెడ్ యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. నేషనల్ ప్యాలెస్ చుట్టూ ఉన్న ఇనుప కంచెలను ముసుగులు ధరించిన కొందరు నిరసనకారులు కూల్చేశారు. హింసను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధ్యక్ష భవనంలోకి దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులపైకి టియర్ గ్యాస్ ప్రయోగించారు. కాగా, ఈ ఘర్షణల్లో 100 మంది పోలీసులకు గాయాలయ్యాయని సిటీ సిటిజెన్ సేఫ్టీ సెక్రటరీ పాబ్లో వాజ్‌క్వెజ్ చెప్పారు. మరో 20 మంది యువత కూడా గాయపడ్డాని తెలిపారు. ఇప్పటికే 20 మంది నిరసనకారులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మెక్సికోలో జెన్ జెడ్ ఎందుకు నిరసలు చేస్తున్నారు ఈనెల ఒకటవ తేదీ మెక్సికో పశ్చిమ రాష్ట్రమైన మికోకాన్‌లోని ఉరుపాన్ నగర మేయర్ కార్లోస్ మంజో దారుణ హత్యకు గురయ్యాడు. నేరాలకు వ్యతిరేకంగా ఈయన పోరాడేవాడు. 'డే ఆఫ్ ది డెడ్' అనే ఓ బహిరంగ కార్యక్రమంలో కార్లోస్‌ను దుండగులు కాల్చి చంపారు. ఈ దారుణ హత్య దేశవ్యాప్తంగా యువతలో తీవ్ర ఆగ్రహావేశాల్ని రేపింది. ప్రభుత్వాలు హింసను అరికట్టడంలో విఫలమయ్యాయి అంటూ నిరసనలకు దిగారు యువత. మెక్సికో సిటీతో పాటు పలు నగరాల్లో వేలాది మంది యువత ప్రదర్శనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో యువతలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దీంతో అధ్యక్ష భవనం ముట్టడికి ప్రయత్నించారు. షీన్‌బామ్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో ఆమెకు 70 శాతానికి పైగా అప్రూవల్ రేటింగ్ ఉంది. అయితే, దేశంలో హింసను అరికట్టడంలో విఫలమవుతున్నారని తరచుగా తీవ్ర విమర్శలకు గురవుతున్నారు.

# పేలుడు కోసం 'మదర్ ఆఫ్ సైతాన్'

## సున్నితమైన ఒత్తిడికే పేలిపోయే రసాయనం




**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశ రాజధాని ఢిల్లీలో గతవారం సంభవించిన పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. విచారణలో సంచలన వాస్తవాలు బయటపడుతున్నాయి. తాజాగా, ఈ పేలుడుకు ట్రైఎసిటోన్ ట్రై పెరోక్సైడ్ అనే రసాయనాన్ని ఉయోగించినట్టు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. 'మదర్ ఆఫ్ సైతాన్ 'గా గుర్తింపు పొందిన ఈ రసాయనం డెటోనేటర్ లేకుండానే వేడి కారణంగా పేలిపోయే గుణం కలిగి ఉంటుందని నిపుణులు తెలిపారు. ఢిల్లీ పేలుడుకు ఇదే కారణమైందా అనేది ఫోరెన్సిక్ నిపుణులు ప్రస్తుతం పరీక్షిస్తున్నారు. ఎర్రకోట వద్ద 20 కారులో పేలుడు సంభవించి 13 మంది చనిపోగా మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఆ కారును నడిపిన డాక్టర్ ఉమర్ మహ్మద్ నబీకి పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోన్న జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. దర్యాప్తు బృందాల ప్రకారం టీఏటీపీ ప్రమాద తీవ్రత గురించి అవగాహన ఉండటంతో నిందితుడు ఉమర్ జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతంలోకి కారును నడిపించాడు. పేలుడు జరిగిన ప్రదేశంలో పాత ఢిల్లీలో అత్యంత రద్దీగా ఉండే చాందినీ చౌక్‌కు కేవలం కొన్ని అడుగుల దూరంలోనే ఉంది. ట్రైఎసిటోన్ ట్రై పెరోక్సైడ్ (టీఏటీపీ) అత్యంత సున్నితమైందని నిపుణులు పేర్కొంటున్నారు. ఘర్షణ, ఒత్తిడి, ఉష్ణోగ్రత పెరగడం వంటి భౌతిక పరిసరాల్లో ఏ చిన్న మార్పైనా పేలుడుకు దారితీస్తుంది. రసాయనికంగా, ఉష్ణస్థితిగతంగా స్థిరంగా ఉండే అమోనియం నైట్రేట్‌కు మాత్రం డెటోనేటర్ అవసరం పడుతుంది, ప్రపంచవ్యాప్తంగా నిషేధిత బాంబుల తయారీకి విస్తృతంగా ఉపయోగించడం వల్ల దీనిని 'మదర్ ఆఫ్ సైతాన్'గా పేర్కొంటారు. 2017 బార్సిలోనా, 2015 పారిస్ దాడులు, 2017 మాంచెస్టర్, 2016 బ్రస్సెల్స్ పేలుళ్లలోనూ ఈ సంయోగ పదార్థం ఆనవాళ్లు లభ్యమయ్యాయి. ఇటువంటి పేలుడు పదార్థాలను తయారు చేసిన వ్యక్తులు ఏదో రూపంలో ఉగ్రవాద శిక్షణ పొందినవారే అని నమ్ముతుంటారు. ఢిల్లీలో సంఘటనా స్థలిలో ధ్వంసమైన తీరును పరిశీలిస్తే టీఏటీపీకు సాధారణంగా కనిపించే లక్షణాలకు అనుగుణంగా ఉన్నాయి. శక్తివంతమైన ప్రకంపనలకు ప్రసిద్ధి చెందిన ఈ రసాయనం ఇలాంటి విధ్వంసాన్ని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో నమూనాలను సేకరించిన ఫోరెన్సిక్ బృందాలు టీఏటీపీ ఉపయోగించారా అనేది నిర్ధారించే పనిలో ఉన్నాయి. పేలుడు తీవ్రతను బట్టి చూస్తే కారు లోపల ఉష్ణోగ్రత లేదా అస్థిర వాతావరణం కారణమై ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారీ ఉగ్రదాడుల కోసం తరలిస్తున్న సమయంలో అది అనుకోకుండా పేలిపోయిందా అనే కోణంలో కూడా దర్యాప్తు జరుగుతోంది. టీఏటీపీ తయారీకి అవసరమైన రసాయనాలను నిందితుడు ఉమర్ ఎలా సంపాదించాడు అనే విషయంపై దర్యాప్తు అధికారులు ఆరా తీస్తున్నారు. ఎందుకంటే దీని తయారీకి పలురకాల రసాయనాలు అవసరం అవుతాయి. ఏదైనా విస్తృత నెట్‌వర్క్ నుంచి అతడికి సహాయం లభించిందా లేదా ఈ పేలుడు పదార్థాన్ని సిద్ధం చేయడంలో మరెవరైనా పాల్గొన్నారా అనేది కూడా విచారిస్తున్నారు. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు పేలుడుకు ముందు నిందితుడు ఉమర్ డిజిటల్ కార్యకలాపాలు, ప్రయాణ వివరాలు, కమ్యూనికేషన్ రికార్డులను పరిశీలించి అతని కార్యకలాపాల పూర్తి మ్యాప్ రూపొందిస్తున్నారు.

# పెళ్లికావట్లేదని చిన్నారిని చిదిమేసిన అక్కాచెల్లెళ్లు!



**జైపూర్, నవంబరు 16:** వయసు మీరిపోతున్నా ఇంకా పెళ్లి కావట్లేదని రాజస్థాన్‌లో నలుగురు యువతులు ఆటవిక చర్యకు పాల్పడ్డారు. 17 రోజుల వయసున్న పసికందును క్షుద్ర పూజలకు బలిచ్చారు. ఇలా చేస్తే తమకు పెళ్లి అవుతుందని ఈ దారుణానికి ఒడగట్టారు. చిన్నారి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నలుగురిని అరెస్ట్ చేశారు. జోధ్‌పూర్‌లోని నెహ్రూ నగర్ కాలనీలో నలుగురు యువతులు నివసిస్తు న్నారు. వీరి సోదరికి పెళ్లై ఇద్దరు పిల్లలు ఉన్నారు. మళ్లీ డెలివరీ అయింది. అయితే ఈ నలుగురికి మాత్రం వయసు మీరిపోతున్నా ఇంకా పెళ్లి కాలేదు. గత కొన్నేళ్ల నుంచి పెళ్లి సంబంధాలు చూస్తున్నా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఈ నలుగురు అక్కాచెల్లెళ్లలో అసహనం పెరిగిపోయింది. ఈ క్రమలో తమ సోదరి బాత్రూమ్‌కు వెళ్లిన సమయంలో ఈ నలుగురు బాలుడ్ని తమ రూమ్‌లోకి తీసుకెళ్లారు. అనంతరం పిల్లాడు నోరు నొక్కి, కాళ్లు చేతులు విరిచేసి చంపేశారు.

# ఉగ్రవాదుల కార్యకలాపాలకు అడ్డాగా 'అల్‌ఫలా'

## పోలీసుల వరుస సోదాలు, అరెస్టులతో వర్సిటీని ఖాళీ చేస్తున్న విద్యార్థులు




**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ కారు బాంబు పేలుడు తరువాత హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌ఫలా యూనివర్శిటీ పేరు మీడియాలోఒక్కసారిగా పతాక శీర్షికలకు ఎక్కింది. కారు బాంబు పేలుడులో నింది తులుగా వున్న ముగ్గురు వైద్యులు (ఇందులో ఒకరు మహిళ వుంది) ఈ వర్శిటీలో పనిచేస్తున్న వారు కాగా మరో ఇద్దరు వైద్యులు ఈ వర్శిటీతో సంబంధాలుండడంతో పోలీసు లు వారం రోజులుగా వరుసగా సోదాలు చేస్తుండడంతో పాటు అనుమానితులను అరెస్టు చేస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల నుంచి విద్యార్థులు హాస్టళ్లను ఖాళీ చేసి ఇళ్లకు వెళ్లిపోతున్నారు.

ఈ నెల 10వ తేదీన ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు ఐఎస్ఐ ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిగా నిర్ధారణ అయిన తరువాత ఇందుకు కారకులైన వైద్యులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌ఫలా యూనివర్శిటీ ఉద్యోగులని తేలడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారు. వీరిలో డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ ఉమర్ మహమ్మద్‌లు కాశ్మీర్‌కు చెందిన వారు కాగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ యుపిలోని లక్నోకు చెందినదిగా పోలీసులు గుర్తించారు. ఆత్మాహుతి దాడికి కారకుడైన డాక్టర్ ఉమర్ నబీ కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన వైద్యుడు అయినా ఇతను తన సహచర ఉగ్ర వైద్యులతో సంబంధం కలిగి వున్నట్లు తేలింది. కాగా ఈ యూనివర్శిటీలో పనిచేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్ సమీపంలోని దౌజా గ్రామంలో రెండు గదులను అద్దెకు తీసుకుని అందులో ఐఈడీ బాంబుల తయారీకి వాడే అమ్మోనియం నైట్రేట్ పేలుడు పదార్థం 2950 కిలోలను కొన్ని టైమర్లను, ఇంకొన్ని వస్తువులను ఢిల్లీ, హరియాణా పోలీసులు పట్టుకోవడం తెలిసిందే. వీరంతా పాక్ కేంద్రంగా పనిచేస్తున్న నిషిద్ధ ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మహమ్మద్‌కు చెందిన వారుగా తేలింది. ఆపరేషన్ సింధూర్ తరువాత జైష్ ఏ మహమ్మద్ భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణ కోసం వీరు వ్యూహాలు రచించినట్లు ఇందులో మహిళలను రంగంలో దించినట్లు పోలీసులు తేల్చారు. ఇందులో జైష్ ఏ మహమ్మద్ సంస్థకు మహి ళా కమాండర్‌గా డాక్టర్ షహీన్ షహీద్ నియమితులైంది. వైట్ కలర్ టెర్రర్ మాడ్యూల్‌లో వైద్యులతో పాటు వైద్య విద్యార్థులను, పారా మిలటరీ సి బ్బందిని ఉగ్రవాదులుగా తయారు చేయడం కోసం జైష్ ఏ మహమ్మద్ నిర్ణీత కాల వ్యవధిని నిర్ణయించుకుని పనిచేస్తున్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఇందుకు జైష్ ఏ మహమ్మద్ ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్శిటీని అడ్డాగా మార్చుకుందని పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్ర మంలోనే జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పేలుళ్లకు జైష్ ఏ మహమ్మద్ కుట్రలు పన్నగా వాటిని భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. ఢిల్లీ పేలుడు తరువాత అల్‌ఫలా యూనివర్శిటీలో వారం రోజులుగా పోలీసులు వరుసగా సోదాలు చేస్తున్నారు. దీంతో పాటు పదుల సంఖ్యలో అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్నారు. వీరిలో కొందరిని అరెస్టు చేశారు. వీరిచ్చిన సమాచారంతో కాశ్మీర్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాలలో మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో అల్‌ఫలా వర్శిటీని విద్యార్థులు ఖాళీ చేస్తున్నారు. వర్శిటీ అధికారులు కూ డా కొన్ని విభాగాలకు కొన్ని రోజుల పాటు సెలవులు ప్రకటించడంతో ఈ యూనివర్శిటీలో నిశబ్ద వాతావరణం నెలకొంది.



## ఉగ్రవాదంలోకి వైద్యులు రావడంపై లోతుగా దర్యాప్తుచేయాలి

## జమ్ముకాశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్, నవంబరు 16:** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ఒకే రోజు రెండు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి రాజకీయంగా కలకలం రేపారు. హర్యానాలో ఇటీవల పట్టుబడిన వైట్ కాలర్ టెర్రరిస్ట్ మాడ్యూల్‌లో డాక్టర్లు ఉండటంపై ఆయన స్పందిస్తూ, వారు ఆ మార్గాన్ని ఎందుకు ఎంచుకున్నారో లోతుగా దర్యాప్తు చేయాలని సూచించారు. చదువుకున్న డాక్టర్లు ఈ దారి పట్టడానికి కారణాలేంటి దీని వెనుక ఎవరున్నారు అనే విషయాలపై సమగ్రమైన విచారణ జరిపి, అధ్యయనం చేయాల్సి న అవసరం ఉందని అబ్దుల్లా అన్నారు.

# వీధికుక్కలను ఇంట్లోకి తెస్తోంది.. విడాకులిప్పించండి

## గుజరాత్ హైకోర్టులో ఓ భర్త పిటిషన్



**అహ్మదాబాద్, నవంబరు 16:** తన భార్య రోజూ వీధికుక్కలను ఇంటికి తీసుకువస్తోందని, ఆమెకు వీటిపట్ల ఉన్న మమకారంతో నా వైవాహిక జీవితం నరకప్రాయం అయిందని విడాకులు కావాలంటూ గుజరాత్ హైకోర్టులో 41 ఏళ్ల వ్యక్తి గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అహ్మదాబాద్‌కు చెందిన ఈ 41 ఏళ్ల వ్యక్తి ఒక ప్రైవేటు సంస్థలో సీనియర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. అయితే 2006లో అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళను పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె వయసు 40 ఏళ్ల కాగా ఈమె కూడా ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. అయితే ఈమెకు ముందు నుంచీ శునకాలు అంటే ఇష్టం. దీంతో తరచుగా వీధి కుక్కలను ఇంట్లోకి తీసుకు వస్తుండేది. కానీ భర్తకు ఇది ఏమాత్రం నచ్చట్లేదు. ముఖ్యంగా ఆమె తరచూ వీధి శునకాలను ఇంటికి తీసుకురావడం, వాటిని ఇంట్లోనే ఉంచడం, తనకంటే వాటి సంరక్షణకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వంటి పనులతో ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభం అయ్యాయి. వీధి శునకాలను ఇంట్లోకి తీసుకురావద్దని భర్త ఎన్నిసార్లు వారించినా భార్య ఆ మాటలను పట్టించుకోలేదు. దీంతో ఎంత చెప్పినా వినడం లేదని విడాకులు తీసుకోవడానికి సిద్ధమయ్యాడా భర్త. ఈక్రమంలోనే గుజరాత్ హైకోర్టును ఆశ్రయించాడు. తన భార్య ఇంటికి తీసుకు వస్తున్న వీధి శునకాల్లో ఒకటి తనను కరిచినప్పటికీ భార్య ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని పిటిషన్‌లో వివరించారు. వీధి శునకాల కారణంగా తనకు తీవ్ర మానసిక వేదన కలిగిందని ఇకపై ఆమెతో కలిసి జీవించలేనని ఆయన కోర్టుకు విన్నవించుకున్నారు. శునకాల వివాదంతో పాటు భార్య తనపై వివాహేతర సంబంధం ఆరోపిస్తూ ఓ రేడియో ఛానెల్‌తో కలిసి ప్రాంక్ కాల్ చేయించిందని ఇది తనకు సమాజంలో, ఉద్యోగంలో ఎంతో మానసిక ఒత్తిడి కల్గించిందని పేర్కొన్నారు. ఈ వివాదాల కారణంగా విడాకులు కోరుతూ భర్త 2017లోనే కుటుంబ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే కుటుంబ కోర్టు ఈ ఆరోపణల ఆధా రంగా క్రూరత్వం నిరూపితం కాలేదని పేర్కొం టూ పిటిషన్‌ను తిరస్కరించింది. దాంతో భర్త తీర్పును సవాల్ చేస్తూ తాజాగా గుజరాత్ హైకోర్టు తలుపు తట్టారు. మరోవైపు భర్త ఆరోపణలను భార్య పూర్తిగా తోసిపుచ్చింది. విడాకులకు అంగీకరిస్తే తనకు భరణం కింద ఏకంగా రూ.2 కోట్లు చెల్లించాలని ఆమె డిమాండ్ చేసింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఇరువురు పార్టీలకు నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను డిసెంబరు 1కి వాయిదా వేసింది. వీధి శునకాలు, పెంపుడు జంతువుల ప్రేమ ఇప్పుడు విడాకులకు కారణం అవుతున్న నేటి సామాజిక పోకడలకు ఈ కేసు నిదర్శనంగా నిలిచింది.


# సంక్షిప్తంగా..

## పేలుడు స్థలంలో 3 బుల్లెట్లు స్వాధీనం



**న్యూఢిల్లీ,నవంబరు 16:** ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై దర్యాప్తు బృందాలు విచారణను వేగవంతం చేశాయి. ఈ కేసులో కీలక ఆధారాలు లభించాయి. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందాలు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఇవి సైనికులు వాడే 9 ఎంఎం కాట్రిడ్జ్‌లు అని వెల్లడించారు. అయితే, ఆ ప్రదేశంలో ఎలాంటి తుపాకీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు. ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో ఉన్న పోలీసులు, భద్రతా సిబ్బందికి అందించిన బుల్లెట్లను పరిశీలించామని, స్వాధీనం చేసుకున్న బుల్లెట్లు వారికి సంబంధించినవి కావని పోలీసులు ధ్రువీకరించారు. దీంతో భద్రతా బలగాలు వాడే బుల్లెట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై స్పష్టత కోసం స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## పాక్ ప్రధానిపై మాజీ క్రికెటర్ సెటైర్లు..



**ముంబయి, నవంబరు 16:** భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచినందుకు పాక్ జట్టును అభినందిస్తూ షరీఫ్ చేసిన ట్వీట్‌పై చోప్రా ఘాటుగా స్పందించారు. ఒక ద్వైపాక్షిక సిరీస్ విజయాన్నే గొప్పగా చెప్పుకుంటున్నారంటూ ఆయన ఎద్దేవా చేశారు. రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాకిస్థాన్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ విజయంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఎక్స్ వేదికగా స్పం దిస్తూ జట్టును, పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీని అభినందించారు.

ఇస్లామాబాద్‌లో పేలుడు ఘటన జరిగినప్పటికీ సిరీస్‌లో పాల్గొన్నందుకు శ్రీలంక ఆటగాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే, షరీఫ్ చేసిన ఈ ట్వీట్‌పై ఆకాశ్ చోప్రా స్పందిస్తూ, ఒక ద్వైపాక్షిక సిరీస్ గెలవడం మాత్రమే మీకు గొప్పగా చెప్పుకోవడానికి మిగిలి నప్పుడు ఇలాగే ఉంటుందంటూ సెటైర్ వేశారు.

## భారత్ సంతతి ఎడ్యుటెక్ సిఇఒకు అమెరికాలో అవమానం



**వాషింగ్టన్, నవంబరు 16:** ప్రముఖ ఎడ్యుకేషన్ టెక్నాలజీ సంస్థ మైండ్‌వ్యాలీ వ్యవస్థాపకుడు, సీఈఓ విషెన్ లఖియానీకి అమెరికాలో చేదు అనుభవం ఎదురైంది. భారత సంతతికి చెందిన ఈ మలేషియన్ వ్యాపారవేత్త, అమెరికాలో పెరుగుతున్న జాత్యహంకారం, విదేశీయుల పట్ల వ్యతిరేకతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అసాధారణ ప్రతిభావంతులకు ఇచ్చే ఓ1 వీసా తన వద్ద ఉన్న ప్పటికీ, యూఎస్ విమానాశ్రయంలో ఎఫ్‌బిఐ అధికారులు తనను అడ్డుకున్నారని ఆయన తెలిపారు. ఒకప్పుడు ఎంతో ఇష్టపడిన అమెరికాకు రావాలంటేనే ఇప్పుడు భయ మేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గత 22ఏళ్లుగా అమెరికాలో పన్నులు చెల్లి స్తున్నానని, తన కంపెనీలో ప్రపంచవ్యాప్తంగా 230 మంది ఉద్యోగులు ఉన్నారని గుర్తుచేశారు.

## కొన్ని రకాల ఉత్పత్తులపై సుంకాలు తొలగించిన ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాలు విధించి దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో పలు వస్తువుల ధరలు పెరిగిపోయాయి. వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఒత్తిడికి తలొగ్గిన ట్రంప్ ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇటీవల ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగలడం కూడా ట్రంప్ దిగి రావడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. ఎట్టకేలకు దిగొచ్చిన ట్రంప్. గొడ్డు మాంసం, కాఫీ, అరటి పండ్లు, నారింజ, పండ్ల రసం లాంటి పలు ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. పలు దేశాలపై భారీగా సుంకాలు విధించినప్పటికీ ఆ ప్రభావం వినియోగదారులపై పడదని ఇంతకాలం ట్రంప్ చెబుతూ వచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లండి



పాలకొల్లు, నవంబరు 16 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వ 16 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం తోపాటు మనం చేసే మంచి పనులను గడప గడపకు తీసుకువెళ్లాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్ల నియంతృత్వ, నిరంకుశ, కక్షలు, వేధింపులు, కేసులతో రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసంతో పాలన చేసిన వైసీపీ మళ్లీ అసత్యాలు, అబద్ధాలతో ప్రజల్లోకి వస్తుందని, దీన్ని ప్రతి ఒక్కరు నిలదీసేలా వాస్తవాలను తెలపాలన్నారు. ఆదివారం పాలకొల్లులోని కార్యాలయ వద్ద జరిగిన పోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, సేవా మిత్ర, సాధికార, యువత, సోషల్ మీడియా సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. జగన్ ఐదేళ్ల పాలన విధ్వంసం వైపు సాగగా కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ వైపు పరుగులు పెడుతుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఎమ్మెల్యేగా మూడుసార్లు వరుసగా గెలిపించిన అన్ని వర్గాల ప్రజల మనం తీర్చుకునేలా విశ్రాంతి లేకుండా పనిచేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్నానని, మీరు కూడా పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు దాసరి రత్నం రాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మేడిశెట్టి బుజ్జి, శీలం శ్రీనివాస్, పెనుమత్స రాంబద్ర రాజు, ఎల్లమిల్లి వెంకటరావు, కుక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉచిత విద్య నిరుపేద విద్యార్థులకు ఆస్తి

● మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు(వైద్యం), నవంబరు 16 ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో వ్యూహాత్మక ప్రణాళికలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు మూలపేట బాలికోన్నత పాఠశాల ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు వేగంగా చేస్తున్న డీఎస్ఆర్ కంపెనీ సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో దాతల సహకారంతో అధునాతన వసతులు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. అయితే గత ప్రభుత్వం వీఆర్ హైస్కూల్‌ని మూసేసిందని, ఆ ప్రభుత్వానికి మూసేయటం తప్ప ఇంకేమీ తెలియదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కానీ తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్‌సీసీతో పాటు, తన పిల్లల సహకారంతో వీఆర్సీ స్కూల్‌ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్ది ప్రారంభించామని తెలియజేశారు. వీఆర్ఎంసీ హైస్కూల్‌కు సీఎస్ఆర్ ఫండ్స్ కింద కోటి ఇరవై లక్షల విలువ చేసే 4 బస్సులను యూనియన్ బ్యాంకు అందజేసిందన్నారు. వీఆర్ఎంసీ స్కూల్ స్ఫూర్తితో మూలపేట స్కూల్‌ని డీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత సుధాకర్‌రెడ్డి దత్తత తీసుకొన్నారని తెలిపారు. 40 వేల చదరపు అడుగుల్లో అద్భుతమైన నిర్మాణం చేస్తున్నారన్నారు. రెండు ఫ్లోర్‌ల నిర్మాణం పూర్తయిందని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తామని స్పష్టం చేశారు. అత్యాధునిక పరికరాలతో ప్లే గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి వీఆర్సీని మించిన వసతులతో ప్రారంభిస్తామన్నారు. సిటీలోని 15 హైస్కూల్స్‌ని దాతల సహకారంతో వీఆర్సీ తరహాలో సిద్ధం చేస్తామని తెలియజేశారు. సిటీలోని 15 వేల మంది పేద పిల్లలకి ఉచితంగా కార్పొరేట్ విద్య అందించాలన్నదే లక్ష్యం అని స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, జిగ్మా కంపెనీ, టీవీఎస్ కంపెనీ, రెడ్డి ల్యాబ్స్, ఏఎంఆర్ కంపెనీలు స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు మంత్రి అభినందనలు తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు కష్టాలు తెలుసు కాబట్టే పేద పిల్లలకు ఉచితంగా మెరుగైన విద్యను ఆస్తిగా ఇవ్వాలని సంకల్పించామన్నారు. ఒక్క స్కూల్‌కి హామీ ఇచ్చి 15 స్కూల్స్‌ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నారాయణ స్కూల్స్ కంటే మెరుగ్గా 15 హైస్కూల్స్‌ని తీర్చి దిద్దుతామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తోపాటు 39, 40వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి అన్నంగి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు మనోహార్, జనరల్ సెక్రటరీ గౌతమ్ మధు సూదన్‌రెడ్డి, 40 డివిజన్ అధ్యక్షుడు గండవరం నాని, యూనిట్ ఇన్‌చార్జి అమ్మని, టీడీపీ ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లెమడుగు రిజర్వాయర్‌లో మునిగిపోయి ఇద్దరు మృతి

రేణిగుంట, నవంబరు 16 ప్రభాతవార్త: రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ మల్లెమడుగు రిజర్వాయర్ నీటిలో మునిగిపోయి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా... తిరుపతికి చెందిన శేఖర్ (32), శివ (35) నరేష్ (36) ఈత కోసం మల్లెమడుగు రిజర్వాయర్‌కు వచ్చారు. వీరిలో శివ అనే వ్యక్తికి ఈత రాదు. అతను ముందుగా రిజర్వాయర్‌లోకి దిగాడు. ఈతరాక శివ మునిగిపోతూ ఉండడాన్ని ఈత తెలిసిన నరేష్ గుర్తించాడు. వెంటనే నీటిలోకి దిగి అతనిని కాపాడే ప్రయత్నం చేశాడు. కాపాడ్డానికి వెళ్లిన ఇతను కూడా మునిగిపోయాడు. ఇది గమనించిన శేఖర్ వెంటనే గ్రామస్తులతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. గ్రామస్తులు నీట మునిగిన ఇద్దరిని బయటకు తీశారు. అప్పటికే వారు మృతి చెంది ఉన్నారు. అర్బన్ సిఐ జయచంద్ర ఆదేశాల మేరకు ఎస్ఐ నాగరాజు సిబ్బందితో అక్కడకు చేరుకొని పరిస్థితులను సమీక్షించి మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

# ఆటోను ఢీకొన్న సిమెంట్ లారీ

- 12 మందికి గాయాలు - నలుగురి పరిస్థితి విషమం



మర్రిపాడు (నెల్లూరు), నవంబరు 16 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందవరం క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై ఆదివారం కూలీలతో వెళుతున్న ఆటోను సిమెంట్ ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. 12 మంది కూలీలతో వెళుతున్న ఆటో ఆత్మకూరు మండలం బంట్లపలి నుంచి వింజమూరు మండలం నల్లగొండ్లకు జామాయిల్ నాట్లు కసం వెళుతోందని, నంద వరం కూడలి వద్దకు రాగా సిమెంట్ లారీ ఢీకొటిందని దాంతో ఆటో తిరగబడిందని పోలీసులు తెలిపారు. 12 మంది కూలీలకు గాయాలు కాగా వారిని చికిత్సకై 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. వారిని మెరుగైన చికిత్సకై నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను ఆత్మకూరు సిఐ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాస రావులు పరామర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ శ్రీనివాసరావ్ తెలిపారు.

# డబుల్ ఇంజన్ సర్కారుపై పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం

## సిఐఐ సదస్సు విజయంతంపై మంత్రి సత్యకుమార్



సచివాలయం, నవంబరు 16 ప్రభాతవార్త: విశాఖలో సిఐఐ 30వ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడం పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశంసల జల్లు కురిపించారు. ప్రధాని మోడీ దిశ, నిర్దేశం, సహకారం, అండదండలు, సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షత, కార్యాచరణవల్ల ఎపిలో పెట్టుబడులు వెలువెత్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ పత్రికా ప్రకటన జారీచేశారు "గత వైకాపా పాలనలో గతి తప్పిన రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేస్తున్న కృషివల్ల ఎపికి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి లభిస్తోంది. విశాఖలో మూడురోజులపాటు పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాల ద్వారా అంచనాలకు మించి, 12 రంగాల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం పిఎం, సిఎంల దార్శనికత, ఐక్యత, సమర్థతకు నిదర్శనం. సిఎం చంద్రబాబు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకరంగా ఉంది. ఒప్పందాలు జరిగిన వెంటనే పారిశ్రామిక సంస్థలకు అనుకూల ఉత్తర్వులు ఇవ్వడం ఓ చరిత్ర. ఇలాంటి ఉత్తమ విధానాలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఏడాది వ్యవధిలోనే పిఎం మోడీ రాష్ట్రంలో 3సార్లు పర్యటించి, రూ.2.80 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. వరుస పర్యటనల ద్వారా రాష్ట్రంపై తనకు ఉన్న ప్రత్యేక శ్రద్ధ గురించి పిఎం మోడీచాటిచెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టి కృషితో వ్యవహరిస్తున్నందున ఫలితాలు బ్రహ్మాండంగా కనిపిస్తున్నాయి. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల దేశంలోనే తొలిసారిగా విశాఖ సాగరతీరంలో కృత్రిమ మేధ హబ్ నిర్మించబోతుంది.

అదే సాగరతీరంలో పారిశ్రామిక సంస్థలు తాజాగా ప్రకటించిన పెట్టుబడులతో విశాఖ మహానగర ఖ్యాతి మరింత విస్తరించబోతుంది. 2040 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనకు జరిగే కృషిలో ఆంధ్రప్రదేశ్ కీలకంగా వ్యవహరించబోతుంది. మరోపక్క సంక్షేమ పథకాల అమల్లోనూ కూటమి ప్రభుత్వం దూసుకుపోతోంది. సూపర్ సిక్స్ హామీలు ఖిసూపర్ హిట్ అయ్యాయి" అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.



ముఖ్యఅతిథి రాఘవన్ వరదరాజన్‌కి మెమొంటో అందిస్తున్న ఐసర్ రిజిస్ట్రార్ ఇంద్రపీత్ సింగ్ కోహ్లి

# శాస్త్రీయ పరిశోధనలు సాగాలి

శ్రీకాళహస్తి, నవంబరు 15 ప్రభాతవార్త: సామాజికాభివృద్ధికి శాస్త్రీయ పరిశోధనలు విస్తృతంగా సాగాలి, భారత ప్రభుత్వ లక్ష్యం వికసిత భారత్ 2047 కల సాకారం కలగాలని మూడు రోజులు ఇక్కడి ఐసర్‌లో జరిగిన ఇండియన్ అకాడమి ఆప్ సైన్సెస్ 91వ వార్షికోత్సవ సభల్లో మేధావులు, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు. ఆదివారం ముగింపు సమావేశంలో తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ, ఎన్ఏఆర్ఎల డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత్ మిత్రా, ఎస్వి విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టాటా నరసింహారావు సందేశాల నిచ్చారు. దేశ వ్యాప్తంగా ఉన్న సంస్థల్లో 91వ వార్షికోత్సవ నిర్వహణ అవకాశం తిరుపతి ఐసర్‌కు ఇవ్వటం మూడు రోజులపాటు విజయవంతంగా నిర్వహించటం గర్వించదగ్గ విషయ మని రిజిస్టార్ కింగ్‌కోహ్లి వివరించారు. రాష్ట్రాన్ని శాస్త్రీయ, విద్యానైపుణ్యాల దిశగా నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. రాబోవురోజుల్లో వాతావరణానికి అనుగుణంగా వాయుకాలుష్యంతో తల్లడిల్లుతున్న సమాజంలో ఆరోగ్యరక్షణకు 'వాక్సిన్' అభివృద్ధికి సంబంధించి నొక్కి వక్కాణించారు. శాస్త్రీయ ఆవిష్కరణలను నడిపించటంలో, సహకార, జ్ఞానఆధారిత భారతదేశం దార్శనికతకు దోహదపడుతుందని ఇందుకు ఐసర్‌కు అవకాశం రావాలనిఎదురుచూస్తుందని రిజిస్ట్రార్ వివరించారు.

# హిందూపురం శివారులో వైసీపీ నేతలను అడ్డుకున్న పోలీసులు


## నిరసనగా రోడ్డుపైనే బైఠాయింపు, అరెస్ట్... అనంతపురం తరలింపు

అనంతపురం, నవంబరు 16 ప్రభాతవార్త బ్యూరో: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి హిందూపురంలో ఆ పార్టీని గెలిపిస్తున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. బాలకృష్ణ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని.. ఎన్నికలకు ముందు కుటుంబ సభ్యులతో రావడం, ఆ తర్వాత సినిమాలకు పరిమితం కావడం పరిపాటిగా మారిందన్నారు. హిందూపురం నియోజకవర్గానికి బాలకృష్ణ గెస్ట్ ఆర్టిస్ట్ అని వ్యాఖ్యానించారు. శనివారం హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ గూండాలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి హిందూపురానికి బయలుదేరిన అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహం వద్దే పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై మండిపడ్డ అనంత.. చివరకు హిందూపురం వెళ్లారు. అక్కడ పట్టణ శివారులోని ఇందిరమ్మకాలనీ వద్దకు చేరుకోగానే అనంతతో పాటు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులను పోలీసులు అడ్డుకున్నారు. పట్టణంలోకి అనుమతించేది లేదని తేల్చిచెప్పారు. ఆ క్రమంలో పోలీసులకు, అనంతకు మధ్య వాగ్వాదం జరిగింది. పార్టీ కార్యాలయంపై టీడీపీ మూకలు దాడి చేస్తే పరిశీలించేందుకు రాకూడదంటే ఎలా? అని సూటిగా ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికి వెళ్లడం లేదని, పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. తమను అడ్డుకోవడం తగదంటూ రోడ్డుపైనే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరకు పోలీసులు వారిని వాహనాల్లో అనంతపురం తరలించారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున కోర్టు రోడ్డుకు చేరుకున్నారు. పోలీస్ వాహనం రాగానే రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు అనంతను స్వగృహానికి చేర్చి బందోబస్తు చేపట్టారు.

### కూటమి పాలనలో రావణకాష్టం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హిందూపురంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాలు, అల్లరి మూకలు దాడి చేసి సిబ్బంది, కార్యకర్తలను గాయపర్చారన్నారు. దాడిలో గాయపడ్డ వారితో పాటు పార్టీ శ్రేణులతో మాట్లాడేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఎక్కడికక్కడ కీలక నాయకులను గృహ నిర్బంధం చేయడం ఏంటని ప్రశ్నించారు. తాము అల్లర్లు చేయడానికో, రెచ్చగొట్టడానికో వెళ్లలేదని స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏలు అరాచకం చేస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని, ఎవరికీ భయపడేది లేదని తెలిపారు.

### దాడిని ఖండించిన వెన్నపూస



దేవుడి విగ్రహాలని, మా పార్టీకి దేవుడు లాంటి వైఎస్ఆర్ విగ్రహాన్ని పగలకొట్టడానికా.. బాలకృష్ణ మిమల్ని ప్రజలు ఎన్నుకుంది..? అని వైఎస్ఆర్‌సిపి పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి ప్రశ్నించారు. శనివారం హిందూపురంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపైన ఎమ్మెల్యే బాలకృష్ణ సైకో అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అంటే ఇదేనా.. పార్టీల కార్యాలయాలపై దాడులు, ప్రశ్నించినందుకు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం అని ఆయన ప్రశ్నించారు. కనీసం పరామర్శ కూడా నేరమేనా..? పరామర్శకి వెళ్తున్న వైస్సార్సీపి ముఖ్య నాయకులైన సతీష్ రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీ చరణ్, పెద్దారెడ్డి, మగ్బుల్, పూల శ్రీనివాస్ రెడ్డి తదితర ముఖ్య నాయకులని పోలీసులు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నేరుగా పార్టీలపై దాడులు చేస్తున్నా పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రెడ్‌బుక్ రాజ్యాంగం నడిపే ఆలోచనలో కూటమి ప్రభుత్వం నిమగ్నమైందని మండిపడ్డారు.



# సత్యసాయి శతజయంతి ఉత్సవాలను సమన్వయంతో విజయవంతం చేద్దాం

● సాయి యాప్ సద్వినియోగం చేసుకోండి ● ప్రముఖుల కోసం నాలుగు హెలీపాడ్లు ● జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను ఆ ట్రస్ట్ వర్గాలు, అధికార యంత్రాంగం సమన్వయంతో ప్రణాళికబద్ధంగా విజయవంతం చేద్దామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ నెల 18 నుండి 23 వరకు పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా జరిగే కార్యక్రమాలను ప్రజలు భక్తాదులు తమ వంతు సహకారాలు అందించి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ కోరారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 19న దేశ ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారని, అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితర ప్రముఖులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ సూత్రప్రాయంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాబా జన్మదిన వేడుకల నిర్వహణకు సంబంధించి మంత్రుల బృందం, జిల్లా మంత్రులు, ఎమ్మెల్సీ, ఎంపీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలను పాటిస్తూ పనులను వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తాను కూడా క్షేత్రస్థాయిలో లోటుపాట్లను గుర్తించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఆ రోజున సుమారు లక్ష మంది ప్రజలు భక్తాదులు హాజరు అవుతున్నట్లు అంచనా ఉందని, దీనికై ప్రయాణికుల సౌకర్యం కోసం 200 పైగా బస్సులు ఏర్పాటు చేశామని, అలాగే రైల్వే స్టేషన్ నుంచి బాబా మందిరం వరకు వచ్చే భక్తాదులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్ల నేతృత్వంలో 300 దాకా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి సకాలంలో పారిశుద్ధ్య పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. సాయి ఆరామంలో వేడుకల సందర్భంగా ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, అలాగే టోల్ ఫ్రీ నంబర్ 18002335598 ద్వారా ఏవైనా ఇబ్బందులు తగిన సమాచారం తెలుసుకొనే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో ప్రస్తుతం 2 హెలిప్యాడ్లను ఏర్పాటు చేశామని మరో రెండు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని వివరించారు. బాబా శత జయంతోత్సవాల సందర్భంగా సమాచారం అందించేందు కోసం క్యూ ఆర్ కోడ్‌తో కూడిన "సాయి 100 యాప్" ఏర్పాటు చేశామని ప్రజలు, భక్తులు ఈ "యాప్"ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ యాప్ ద్వారా రోజు వారీగా ప్రశాంతి నిలయం లో జరిగే కార్యక్రమాలు, ఇతర ఈవెంట్లు, పుట్టపర్తి ఆకర్షణలు, భక్తులకు భోజన కౌంటర్ల ఏర్పాటు, వసతి వివరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర సేవల సమాచార కేంద్రాలు, ఫిర్యాదులు, కమాండ్ కంట్రోల్ సెంటర్, తాగునీటి పాయింట్లు, పుట్టపర్తి చుట్టూ ఉన్న ప్రదేశాలు, తదితర అంశాల గురించి పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుసుకునేందుకోసం ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. సోమవారం నుండి నవంబర్23 వరకు స్థానిక శిల్పకళారామంలో ఐదు రోజులపాటు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వివిధ కళా సంస్థల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రస్తుతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత సరస్ బజార్ ఏర్పాటు చేశామని, ఇందులో స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ కళాకారుల ద్వారా తయారుచేసిన హస్తకళలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శనలు, హస్తకళలు, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు అమ్మకాల నిమిత్తం స్టాల్స్‌ను ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.




# సత్యసాయి శత జయంతి వేడుకలకు వస్తున్న ప్రముఖులు వీరే

పుట్టపర్తి రూరల్ నవంబరు 16 ప్రభాతవార్త: సత్యసాయిబాబా శతజయంతి వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 19న దేశ ప్రధాని నరేంద్ర మోడీ, 20న కేంద్ర మంత్రి నితిన్ గట్కరి, 21న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, 22న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పాల్గొంటున్నారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, యనమల రేవంత్ రెడ్డి, సిద్ధి రామయ్యలు హాజరుకానున్నారు. గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని 130 దేశాల నుండి పలువురు విదేశీ ప్రముఖులు రానున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు సత్యసాయి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పుట్టపర్తికి రానున్న ప్రముఖులను దృష్టిలో పోలీసులు పటిష్టమైన




బందోబస్తు చర్యలను చేపట్టారు.

ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 18న సత్యనారాయణ వ్రతం, సత్యసాయి బాబా నూతన వెండి రథోత్సవం నిర్వహించనున్నారు. 19న హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని ప్రసంగించనున్నారు. 20 21న సత్యసాయి సేవా సంస్థల జాతీయ సదస్సు నిర్వహించబడుతుంది. 22న శ్రీ సత్యసాయి హయ్యర్ సెకండరీ యూనివర్సిటీ 45వ స్నాతకోత్సవం జరగనుంది. 23న సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో స్వర్ణ రథోత్సవంతో వేడుకలు ప్రారంభించనున్నారు. ప్రశాంతి నిలయంలో జోలోత్సవం నిర్వహిస్తారు. సత్యసాయి జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 18 నుండి 23 వరకు దాదాపు 15 లక్షల మంది సత్యసాయి భక్తులు సత్యసాయిని దర్శించుకొనున్నారు. రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ప్రభుత్వం మరియు సెంట్రల్ ట్రస్ట్ అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తికమాసం రద్దీ

## కాలసర్పదోష పూజలకు గిరాకి

శ్రీకాళహస్తి, నవంబరు 15 ప్రభాతవార్త: కార్తీక మాసం, వారాంతపు రద్దీ, ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్త జనులతో కిటకిటలాడింది. విఐపిల సేవలో చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఇఓ డి.బాపిరెడ్డి, డిప్యూటి ఇఓ ఎన్ కృష్ణారెడ్డి, ఎఇఓలో మోహన్, విద్యా సాగర్‌రెడ్డి వారి సిబ్బంది జవాబుదారితనంతో ప్రోటోకాల్‌ను నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి భక్తులు సునామిలా కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం శనీశ్వరాలయంలోనూ, రాహుకాల సమయంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటుచేసుకుంది.

## స్పీకర్ వ్యవహారంపై నేడు సుప్రీం విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్16:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జాప్యం చేస్తున్నారంటూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రాబోతోంది. గతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు కావాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టులో అదనపు పిటిషన్ దాఖలు చేసింది. బీఆర్ఎస్ పిటిషన్‌తో పాటు స్పీకర్ కార్యాలయం వేసిన అదనపు పిటిషన్‌పై కూడా సోమవారం విచారణ జరగనుంది.

వామన్‌రావు దంపతుల హత్య కేసు:

## పుట్ట మధుకు సిబిఐ నోటీసులు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు, నాగమణిల హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధుకు సిబిఐ నోటీసు లు జారీ చేసింది. సోమవారం నాడు రామగుండంలో జరిగే విచారణకు హాజరు కావాలని అందులో వుంది. పెద్దపల్లి జిల్లా కామగిరి మండలం కల ్వచర్ల వద్ద 2021 ఫిబ్రవరి 17వ తేదీన వీరిని హత్య చేయడం తెలిసిందే. దీనిపై మొదట రామగుండం కమిషనరేట్ పోలీసులు విచారణ చేబట్టగా వామన్ రావు తండ్రి కిషన్ రావు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సిబిఐ విచారణకు డిమాండ్ చేయడం విదితమే. దీనిపై కిషన్ రావు సుప్రీం కోర్టు నుంచి ఉత్తర్వులు పొందిన తరువాత వామన్ రావు దం పతుల హత్య కేసు విచారణ సిబిఐకి బదిలీ అయ్యింది. ఈ కేసులో పుట్ట మధుపైనా అభియోగాలు వుండడంతో ఆయనను విచారించాలని నిర్ణయించిన సిబిఐ అధికారులు ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.

## అమరావతిలో 'బేసిల్ ఉడ్స్' పాఠశాలకు భూకేటాయింపు

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతిలో 'బేసిల్ ఉడ్స్' పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం నాలుగెకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు విశాఖలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో 'హరేకృష్ణ మూవ్‌మెంట్' ప్రతినిధులు వంశీధరదాస, విలాస విగ్రహదాస, రఘునందన్‌దాస సంయుక్తంగా అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారతీయ సంప్రదాయ విలువలతో పాటు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను సమన్వయం చేస్తూ విద్య అందించడమే లక్ష్యంగా ఈ పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది.



## ఆ ఆరోపణలు అవాస్తవం

### ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ్ కుమార్

విశాఖపట్నం, నవంబరు 16 ప్రభాతవార్త: ఈ మధ్యకాలంలో తనపై అనేక ఆరోపణలు వస్తున్నాయని వాస్తవం కాదని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం పౌర గ్రంథాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ఎదుగుదలను చూసి ఒక వర్గం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నదని, తన వల్ల పార్టీ అధినేతకు కానీ పార్టీ కానీ ఎటువంటి మరక అంటకూడదని నిజం ప్రజలకు తెలిసేందుకే తాను మీడియా ముందుకు వచ్చాను అని తెలిపారు. తాను రాజకీయాలకు రాకముందు నుండి ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నానని అందువల్లే తనకు 50 వేల మెజార్టీతో ప్రజలు గెలిపించుకున్నారని తెలిపారు. తాను ఎప్పుడు ప్రజలకు రుణపడి ఉంటానని ఎటువంటి పరిస్థితుల్లో తనపై నమ్మకం పెట్టుకున్న వారికి అన్యాయం చేయనని తెలిపారు. కొంతమంది కావాలని కొన్ని పత్రికలను అడ్డం పెట్టుకొని తనపై అవాస్తవాలు ప్రచురిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపైనే తాను న్యాయం గానే పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తాను ఎటువంటి భూవివాదాల్లో తల దూర్చలేదు. దూర్చనని చెప్పారు.

## గొల్లపల్లి లక్ష్మి స్మారక పురస్కారాల ప్రదానం

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: సామాజిక సాహిత్యవేత గొల్లపల్లి లక్ష్మి స్మారక పురస్కార సభ విజయవాడలోని బుక్ సొసైటీ హాల్లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో తంగిరాల సోనీ, పేరూరు మురళి కుమార్, డాక్టర్ నూకతోటి రవికుమార్, గొల్లపల్లి అంబేద్కర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గుప్తా, అంబేద్కర్ జాషువా, ఫూలే అధ్యక్షులు బత్తుల విల్సన్, రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమంది సాహిత్యకారులు హాజయ్యారు. ఈ కార్యక్రమం సామాజిక న్యాయ పోరాట సమితి, బహుజన రచయితల వేదిక ఆధ్వర్యంలో జరిగింది.

# బిర్సా ముండా ఆశయాలతో యువత ముందుకు నడవాలి

● ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ● పాడేరులో బిర్సా ముండా విగ్రహావిష్కరణ

పాడేరు, నవంబరు 16 ప్రభాతవార్త: జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో భాగంగా 150వ బిర్సా ముండా జయంతి సందర్భంగా వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడిశా సిఎం మోహన్‌చరణ్ మాఝీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన జిసిసి, వందన్ వికాస్ స్టాల్స్‌ను సందర్శించారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బిర్సా ముండా జయంతి సందర్భంగా పాడేరు మండలం లగిశపల్లి సమీపంలోని చింతలవీధి కూడలిలో ఏర్పాటు చేసిన బిర్సా ముండా విగ్రహాన్ని ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఆవిష్కరించారు. తొలుత ఒడిశా సీఎంకు రాష్ట్ర మంత్రులు సత్య కుమార్, సంధ్యారాణి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎస్ మాధవ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి ఒడిశా సిఎం సంప్రదాయ నృత్యం చేశారు. బిర్సా ముండా విగ్రహావిష్కరణ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మోహన్ చరణ్ మాఝీ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీ తెలుగులో మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భగవాన్ బిర్సా ముండా.. మన భూమి మన ప్రదేశం అనే నినాదంతో పోరాటం చేశారని కొనియాడారు. బిర్సా ముండా స్వాతంత్రయ సమరయోధులు మాత్రమేకాదు ఆధ్యాత్మిక వేత్త. ఆయన 25 ఏళ్ళు మాత్రమే జీవించారు.. కానీ పోరాట పటిమ గొప్పది. బిర్సా ముండాకి ప్రధాని మోడీ జాతీయ గౌరవం ఇచ్చారు. ఈ రోజు ఆదివాసీ గౌరవ దినోత్సవం జరుపుకుంటున్నాము. ఆదివాసీ బిడ్డ దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిగా ఉన్నారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో గిరిజనులను సిఎం చేసినందుకు



ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో గిరిజన తెగలు ఉన్నాయి. కొండదొర తెగవారు అటవీ జీవితం సమాజాన్నికి ఎన్నో ఉత్పతులు ఇస్తున్నారు. సవర తెగ వారు గిరిజన భాషను పరిరక్షిస్తున్నారు. కొండ సవరాలు సమాజానికి మేలు చేస్తున్నారు. ఒడిశాలో 28 లక్షల పిజిటిలకు విద్య, వైద్య సేవలు ఇస్తున్నాము. 90 వేల ఇళ్లకు మంచి నీరు అందిస్తున్నాము. ఎపి కూడా సవర, కొండ సవర గభ, తెగలకు ప్రభుత్వాలు మేలు చేస్తున్నాయి. ఏకలవ్య స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య అందిస్తున్నారు. ఏడు కోట్ల ఆదివాసీలకు ఆరోగ్య మేలు అందుతోంది. 1650 యుగిరిజనులకు రుణాలు ఇచ్చారు. 415 బంధన్ వికాస స్కూల్ ఎపిలో తర్ఫీదు ఇస్తున్నారు. లంబ సింగి ప్రాంతంలో మ్యూజియం ఏర్పాటు అవుతోంది. లోకల్ నుంచి గ్లోబల్ 195 స్టోర్‌లో గిరిజన ఉత్పతిలు ప్రమోట్ చేసాం. ఆదివాసీ తెగలు స్వయం సమృద్ధి శక్తులు. గిరిజనులు మన దేశ గుండెకాయ లాంటి వారు.. బిర్సా ముండా హీరో మాత్రమే కాదు.. భవిష్యత్‌కు దిక్సూచి, అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ ఆత్మ గౌరవ సూచిక. మన్యం వీరుడుగా ప్రజల్లో నిలిచాడు. యువతకి ప్రేరణగా నిలిచారు. యువతను వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పాంగి రాజారావు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం అధ్యక్షుడు మటన్ సన్యాసినాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్ మఠం శాంతకుమారి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సోలాబుజ్జి రెడ్డి, పాలకొండ ఎమ్మెల్యే, బిజెపి అధ్యక్షులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే తాటతీస్తాం

**తిరుపతి జిల్లాలో ఆరుగురిపై పిడియాక్టు: జిల్లా ఎస్పీ**

తిరుపతి, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: పలు రకాల నేరస్వభావం కలిగిన నేరచరిత్రులు శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే తాటతీస్తామని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు హెచ్చరించారు. ప్రజలశాంతికి విఘాతం కలిగిస్తున్న ఆరుగురిపై పిడియాక్టు క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం ఉదయం తిరుపతి పోలీసు అతిధిగృహంలో అదనపు ఎస్పీ రవిమనోహరచారితో కలసి పిడి యాక్టు కేసు వివరాలు మీడియాకు వెల్లడించారు. జిల్లాలో ప్రజా శాంతిభద్రతలకు, ఆస్తులకు ముప్పుగా వ్యవహరిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. డ్రగ్స్ వాడకం, అక్రమరవాణా, హత్యాయత్నం, మహిళలపై నేరాలు, అక్రమ రవాణాదారులు దోపిడీదారులు వంటివాటిల్లో భాగస్వామమైన వారిని గుర్తించి వారిని చట్టం ముందుకు తీసుకు వస్తామన్నారు. పదేపదే నేరాలలో పాల్గొన్న ఆరుమంది తిరుపతి జిల్లా గూడూరుమండలం చవటపాలెంకు చెందిన షేక్‌కాలేషా (33), గూడూరు టౌన్ అరుంధతియపాలెంకు చెందిన కనువూరు శ్రీహరి(38), తిరుపతి నగరం కొర్లగుంటకు చెందిన సయ్యద్ అజీమ్ (30), చిత్తూరు జిల్లా పులిచర్లమండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన వట్టికుంట అరుణ్ కుమార్ (32), నెల్లూరు జిల్లా పెన్నానది వంతెన దగ్గరుండే మీధూరి సునీల్(29), సూళ్ళూరుపేట టౌన్‌కు చెందిన ప్రసన్నకుమార్ (32)లపై పిడి కేసులు నమోదు చేశామన్నారు. వీరందరిపై పలు పోలీస్‌స్టేషన్‌లలో పలురకాల కేసులు ఉన్నాయన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే ఏదైనా కార్యకలాపాలు గమనించినపుడు 112కు ఫోన్‌చేసి తెలియజేయాలని ఎస్పీ సుబ్బరాయుడు కోరారు.

## ఎన్నికల సంస్కరణలు అవశ్యం

### మీట్ ది ప్రెస్‌లో సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా



విజయవాడ, నవంబరు 16 ప్రభాత వార్త: రాజ్యాంగబద్ధ ఎన్నికల సంఘం పాత్ర ప్రశ్నార్ధకమైన నేపథ్యంలో సమగ్ర ఎన్నికల సంస్కరణలు ఆవశ్యమని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఉద్ఘాటించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం ఎన్నో ఇబ్బందులను కల్పించిందన్నారు. తల్లిదండ్రుల పుట్టిన తేదీ సర్టిఫికెట్లను సమర్పించాలంటూ తీవ్రమైన ఆంక్షలు విధించిందని, తద్వారా అత్యధిక సంఖ్యాకులు ఓటర్లుగా నమోదు చేసుకోలేకపోయారని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమి పార్టీలను నిరాశపరిచాయన్నారు. దీనిపై వారు నిశితంగా ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో డి.రాజా మాట్లాడారు. దేశం నేడు సంక్లిష్ట పరిస్థితుల్లో ముందుకు సాగుతున్నదని, భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ రాజ్యాన్ని స్థాపించడానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని రాజా మండిపడ్డారు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన ఈ దేశానికి ఇటువంటి రాజ్య స్థాపన ఎంతో వైపరీత్యంగా పరిగణిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగంలో పేర్కొన్న సౌభ్రాతృత్వం, సమానత్వం, ఐక్యత ప్రాథమిక సూత్రాలను ఆర్ఎస్ఎస్ ఎన్నడూ అంగీకరించలేదని ఆయన గుర్తు చేశారు. దేశ అత్యున్నత చట్టసభైన పార్లమెంటు సక్రమంగా పనిచేయకపోతే ప్రజాస్వామ్యం మనుగడ సాధించలేదని రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. దేశంలో మతోన్మాద పార్టీలు, కార్పొరేట్ శక్తుల మధ్య సంబంధాలు బలంగా ఏర్పడ్డాయని, విశాఖ ఉక్కు కర్మాగారంతో సహా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్లకు అప్పచెప్పడమే ఇందుకు నిదర్శనమన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు అనంతరం, ఇక పశ్చిమ బెంగాల్ వంతు అంటూ ప్రధాని మోడీ ప్రకటించడాన్ని ఆయన తప్పుపట్టారు. బెంగాల్ ఒక సునిసితమైన రాష్ట్రం అన్నారు. 2026లో తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్లో ఎన్నికలు జరగనుండగా, ఆ రాష్ట్రాల్లో కూడా పాగా వేసేందుకు ఇప్పటి నుండే కుటిల ప్రయత్నాలు ప్రారంభమయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య రక్షణకు లౌకిక, వామపక్ష, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ నగర యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు, ఐజేయూ సభ్యులు షేక్ బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు పాల్గొన్నారు.



## కార్మికులను సిఎం బెదిరించడం తగదు

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: కార్మికులపై పిడి యాక్టు ఉపయోగిస్తామంటూ విశాఖ ఉక్కు కార్మికులను బెదిరించే ధోరణితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వాఖ్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. కార్మికులను ముఖ్యమంత్రి బెదిరించడం తగదు అని పేర్కొంది. అవాస్తవాలు, అర్థ సత్యాలతో ప్రజలను తప్పు దారి పట్టించడం ముఖ్యమంత్రికి తగదు అని చెప్పారు. కార్మికుల వేతనాలను ఉత్పత్తితో ముడి పెడుతూ ఉక్కు యాజమాన్యం తాజాగా సర్క్యులర్ జారీ చేయడం మరింత అనిశ్చితికి గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలు, గనులు లేకపోవడం, ఇతర పాలనాపరమైన కారణాల వల్ల నష్టాలు వస్తుంటే అందుకు నెపం కార్మికులపై నెట్టడం దారుణమన్నారు. దేశ దేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయల రాయితీలిస్తామని ఎర్రతివాచీ పరిచిన ముఖ్యమంత్రి రేయింబవళ్ళు శ్రమ చేసే కార్మికులను పి.డి.యాక్టు పెట్టి జైళ్లలో వేస్తామనడం ఈ ప్రభుత్వం ఎవరి పక్షమో స్పష్టం చేస్తోందన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ రక్షణ కోసం కార్మికులు పోరాడుతుంటే వారికి మద్దతు ఇవ్వకపోగా నిందించడం అన్యాయమని ధ్వజమెత్తారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో పనిచేయాలి



విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచించారు. తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డ. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ కె.సత్యవతి, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్, జెడి అమృత్, కెబిఎన్ఎస్ లత, డిసిపి చంద్రబోస్, హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు, కూటమి కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీరావు, బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, అర్షద్, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మైలవరపు మాధురి లావణ్యలతో కలిసి సమీక్ష నిర్వహించారు. పశ్చిమలో ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అభివృద్ధి పనులు, చేపట్టనున్న, ప్రారంభించవలసిన పనులను గురించి కార్పొరేటర్లను, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి అయిన, అసంపూర్తిగా ఉన్న, చేపట్టవలసిన ఇళ్లను గురించి వివరాలను అందజేయాలని కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి సమన్వయంతో పని చేయాలన్నారు. ఇద్దరూ కలిసి పనిచేయడం వలన సమస్యలు పరిష్కారం అవుతాయని, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తవుతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దడం తన లక్ష్యమన్నారు. కార్పొరేటర్లు, అధికారులు తక్షణమే చేపట్టవలసిన అవసరాలు, సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా సమస్యలపై చర్యలను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, అత్తలూరి పెద బాబు, రిటైర్డ్ ఎస్ఈ అర్నిపల్లి ఉదయ్‌కుమార్, రిటైర్డ్ ఈఈ నారాయణమూర్తి, సిఎల్‌టిసి సమత, డిఇ పురుషోత్తం, సిడిఓ శ్రీకాంత్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## మల్లంపేటలో నల్లచెరువుపొర్లు కట్టు విధ్వంసం

### ఎర్రమట్టితో బూడిద పాల్జేస్తారని రైతులు ఆగ్రహం

రౌతులపూడి, నవంబరు 16 ప్రభాతవార్త: రౌతులపూడి మండలంలోని మల్లంపేటలో నల్లచెరువు నీరుపారుదలకి నిర్మించిన పొర్లు కట్టును లాటరైట్ రవాణాకు చెందిన ప్రతినిధులు రెండు భారీ యంత్రాలతో గ్రామస్తులకు తెలియపరచకుండా ఆదివారం విధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు, ఆయకట్టు రైతులు తరలి వెళ్లి ఆయా ప్రతినిధులను నిలదీశారు. ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తూరలు వేసి రోడ్లు లెవెల్ చేస్తామని వారనడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంత క్వారీ యజమాని చేస్తానంటే మా పంటలు ముంపుకు గురై, నష్టం కలుగుతుందని చెప్పడంతో అప్పట్లో ఆపేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో లేటరైట్ క్వారీలు లేనప్పటికి ఎక్కడో ఉన్న భమిడికలొద్దు నుండి తరలించే లేటరైట్ కోసం తూరలువేసి మీరు రోడ్డు నిర్మించుకుంటారా? మీ వ్యాపారాల కోసం మా పొలాలని ముంచేస్తారా అని రైతులు ప్రశ్నించారు. ఎర్రమట్టితో మా గ్రామాన్ని బూడిద పాలు చేస్తారా? గ్రామ అభివృద్ధికి అధికారులు సహకరించకపోయినా, మీ వ్యాపారాలకు అధికారులు వత్తాసు పలకడంతో ఇష్టారాజ్యం అయిపోతుందని వారు వాపోయారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని వారు కోరారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు

## రూ.25 లక్షల ఉపకార వేతనాలు

### కమ్మ కల్యాణ మండపం

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు వచ్చే సంవత్సరం నుంచి కమ్మ కళ్యాణ మండపం ద్వార దాతల సహకారంతో రూ.25 లక్షలు వరకు స్కాలర్ షిప్‌ల రూపంలో అందజేయడం జరుగుతుందని కమ్మ కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షుడు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు తెలిపారు. ఆదివారం నందిగామలోని కమ్మ కళ్యాణ మండపంలో కార్తీక వనసమరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు రూ.12 లక్షల స్కాలర్ షిప్‌లను అందజేశారు. అదే విధంగా తల్లిదండ్రులను కోల్పోయి సరైన అదరణ లేని ఆరుగురు విద్యార్థులను గుర్తించగా వారిలో ముగ్గురిని తాను దత్తత తీసుకుంటున్నట్లు వేదిక పై నుంచి వసంత కృష్ణ ప్రసాదు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు నెట్టెం రఘురాం, అప్కాబ్ మాజీ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, తన్నీరు నాగేశ్వరరావు, బోద్దులూరి రామారావు, కమ్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం

### బాధితురాలి తల్లి ఫిర్యాదు

### పోక్సో కేసు నమోదు

విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: మైనర్ బాలికను ప్రేమ పేరుతో నమ్మించి గర్భవతిని చేసి, అనంతరం ముఖం చాటేసాడో యువకుడు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండల కేంద్రంలోని ఓ కాలనీలో నివాసముంటున్న ఒక యువకుడు అదే కాలనీకి చెందిన 15 ఏళ్ళ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. క్రమంగా ఆమెను ప్రేమిస్తున్నానంటూ దగ్గరయ్యాడు, బాలిక గర్భం దాల్చడంతో కన్పించకుండా పోయాడు. బాలిక శరీరంలో మార్పులు గమనించిన ఆమె తల్లి విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై పోక్సో చట్ట పరిధిలో కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు కంచికచర్ల ఎస్ఐ విశ్వనాథం తెలిపారు.

## దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా పూజలు



ఇంద్రకీలాద్రి, నవంబర్ 16 ప్రభాతవార్త: దుర్గమ్మ వారి ఆలయంలో ఆదివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. చతుర్వేద స్వస్తి, పంచహారతులు, మహా నివేదనలు గావించారు. సహస్ర దీప కాంతులతో శ్రీ స్వామి అమ్మ వార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన వనమ రవికుమార్ వారి కుటుంబసభ్యులు ఆదివారం నిత్యాన్నదానానికి రు.1,00,116ల విరాళమందించారు. అలాగే శ్రీకాకుళంకు చెందిన ఎం ప్రభాకర్ దంపతులు, రు.1,00,116ల విరాళాన్ని వారి పిల్లలు చిరంజీవి, జోషిమా జయశ్రీ, శ్రీక జయశ్రీల పేరిట అందించారు. హైదరాబాద్‌కు చెందిన పట్టపు భగవత్ ప్రసాద్, చంద్రావతి, వారి కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండి తులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మ వారిని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ దంపతులు దర్శించుకున్నారు.

**దుర్గమ్మవారి ఆలయంలో సూర్యఉపాసన**

ఆదివారం సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో సూర్య ఉపాసన సేవను నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం ఇఓ వికె శీనా నాయక్ టోల్‌గేట్, మరియు టికెట్ కౌంటరును పరిశీలించారు. ఇఓతో పాటు ఎఇఓ గంగాధర్ పాల్గొన్నారు.



## వరల్డ్ బాక్సింగ్ కప్.. సెమీస్‌కు మినాక్షి, ప్రీతి, అంకుష్, నరేందర్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్-2025లో క్వార్టర్ ఫైనల్ పోటీలలో నలుగురు భారత్ బాక్సర్లు విజయం సాధించారు. గ్రేటర్ నోయిడాలో ఆది వారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో నలుగురు అథ్లెట్లు మీనాక్షి హుడా, ప్రీతి, అంకుష్ ఫంగల్, నరేందర్ బర్వాల్‌లు ఘనంగా ఆరంభించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల 48 కిలోల క్వార్టర్ ఫైనల్స్‌లో కజకిస్తాన్‌కు చెందిన అక్బోటా బోలాట్‌పై ఏకగ్రీవ విజయంతో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ మినాక్షి రోజును ప్రారంభించింది. ఆమె తర్వాత, ప్రీతి పవార్ (54 కిలోలు) కూడా పారిస్ ఒలింపిక్స్ తర్వాత తన మొదటి ప్రధాన పోటీలో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నిగినా ఉక్తమోవాను ఓడించడం ద్వారా అద్భుతమైన అరంగేట్రం చేసింది. ఈ రెండు విజయాలు మహిళల బాక్సింగ్‌లోని పది వెయిట్ విభాగాలలోనూ భారత్‌కు పతకాలు ఖాయం అయ్యాయి. ఇక భారత పురుష బాక్సర్లు అంకుష్ (80 కిలోలు), నరేందర్ (90+కిలోలు) ఇద్దరూ తమ మ్యాచ్‌లను ఏకగ్రీవంగా గెలిచి సెమీ ఫైనల్‌కు చేరుకున్నారు.

# టార్గెట్ 2026

## స్టార్ ప్లేయర్లకు చెక్

## సన్‌రైజర్స్ హైదరాబాద్ మాస్టర్ స్కెచ్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2026 సీజన్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ సిద్ధమైంది. 2016 ఛాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్ 2024 రన్నరప్‌గా నిలిచింది. డేంజరస్ బ్యాటింగ్‌తో దడదడలాడించిన హైదరాబాద్ జట్టు ప్రతీ మ్యాచ్‌నూ కొత్త శిఖరాలకు చేర్చింది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని జట్టు గత సీజన్‌లో దారుణమైన ప్రదర్శనతో ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశపరిచింది. సన్‌రైజర్స్ ఆడిన 14 ఆటల్లో కేవలం ఆరు మాత్రమే గెలిచి పట్టికలో ఆరవ స్థానంలో నిలిచింది. మొదటి 10 ఆటల్లో కేవలం మూడు విజయాలతో పూర్తిగా తేలిపోయింది. అయితే, ఆ తర్వాత నాలుగు మ్యాచ్‌లలో మూడు విజయాలతో తిరిగి వచ్చినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దీంతో ఆ సీజన్‌లో కోల్పోయిన వైభవాన్ని 2026లో తిరిగి పొందాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కొంతమంది ప్లేయర్లను ఆ ఫ్రాంచైజీ రిలీజ్ చేసి ఐపీఎల్ 2026 సీజన్‌కు సన్‌రైజర్స్ టీమ్‌ను ప్రకటించింది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని హైదరాబాద్ స్టార్ ప్లేయర్లను మరోసారి రిటైన్ చేసుకుంది. సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ మరోసారి కీలకం కానున్నారు. ఈ సీజన్‌లో ట్రావిస్ హెడ్ 13 మ్యాచ్‌ల్లో 162.61 స్ట్రైక్ రేట్‌తో 374 పరుగులు చేయగా, అభిషేక్ శర్మ 14 మ్యాచ్‌ల్లో 33.77 సగటు, 193.39 స్ట్రైక్ రేట్‌తో 439 రన్స్ చేశాడు. మహ్మద్ షమీని రిలీజ్ చేసి సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో రూ.10 కోట్లు మిగిలించుకుంది. షమి ఆడిన 9 మ్యాచ్‌ల్లో కేవలం 6 వికెట్లు మాత్రమే తీశాడు. ఎకానమీ కూడా 11.23 బాగా ఎక్కువగానే ఉంది. అయితే అంతే ధర చెల్లించి షమీని గుజరాత్ టైటాన్ ట్రేడ్ చేసుకుంది. స్టార్ స్పిన్నర్లు ఆడమ్ జంపా, రాహుల్ చాహర్‌లను హైదరాబాద్ విడుదల చేసింది. వీరితోపాటు వియాన్ ముల్డర్, అభినవ్ మనోహర్, అథర్వ టైడే, సచిన్ బేబీ, సిమర్‌జీత్ సింగ్‌లను కూడా రిలీజ్ చేసింది. దీంతో సన్‌రైజర్స్ పర్స్‌లో మొత్తం రూ.25.5 కోట్లు మిగిలాయి. డిసెంబర్‌లో జరగనున్న మినీ వేలంలో ఎవరిని దక్కించుకుంటుందో చూడాలి. మొత్తానికి మినీ వేలానికి ముందు కావ్య మారన్ మాస్టర్ స్కెచ్‌తో రిటెన్షన్ జాబితాను రూపొందించినట్లు తెలుస్తోంది. రిటైన్, వేలానికి వదిలేసిన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లో పాట్ కమిన్స్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షల్ పటేల్, అనికేత్ వర్మ, ఆర్.స్మరన్, హర్ష్ దూబె, కమిందు మెండిస్, బ్రైడన్ కార్సే, జయదేవ్ ఉనద్కత్, జిషాన్ అన్సక్రత్, జిషాన్ మలింగస్ ఉన్నారు.



## ధనుష్‌కు రైఫిల్ టైటిల్

### మహిత్, కోమల్‌కు రజత, కాంస్యం

**న్యూఢిల్లీ:** టోక్యో డెఫ్లింపిక్స్-2025 పురుషుల, మహిళల ఎయిర్ రైఫిల్ ఫైనల్స్‌లో భారత్ రెండు పతకాలు సాధించింది. ప్రపంచ రికార్డుతో ధనుష్ శ్రీకాంత్ ఎయిర్ రైఫిల్ టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. మహిళల విభాగంలో ఒక రజతం, ఒక కాస్యం లభించాయి. జపాన్‌లోని టోక్యోలో ఆదివారం జరిగిన డెఫ్లింపిక్స్‌లో షూటర్ ధనుష్ శ్రీకాంత్ ప్రపంచ రికార్డుతో ఎయిర్ రైఫిల్ బంగారు పతకాన్ని గెలుచుకోవడం ద్వారా భారతదేశానికి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. ఫైనల్‌లో 252.2 స్కోరుతో మొహమ్మద్ వానియా (250.1)ను ఓడించాడు. ధనుష్, వానియా కూడా అర్హత రౌండ్‌లో మొదటి, రెండవ స్థానాల్లో నిలిచారు. చివరకు ఫైనల్లో ధనుష్ విజయం సాధించి టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఇక మహిళల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు మహిత్ సంధు, కోమల్ వాగ్మారే రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. దీంతో మహిత్, కోమల్ భారత్ మొట్టమొదటి మహిళా ఎయిర్ రైఫిల్ పతక విజేతలుగా నిలిచారు. కాగా కాంస్య పతక పోరులో సాక్షిబన్సోడే ఓడిపోయింది. ఇక ఇతర క్రీడలైన బ్యాడ్మింటన్, జూడోలో కొన్ని పతక ఈవెంట్‌లతో ప్రారంభమైంది. జూడోలో సాక్షి బన్సోడే కిర్గిజ్స్తాన్‌కు చెందిన ఐగెరిమ్ డానియారోవాపై గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకుంది. అయితే తదుపరి టర్కియేకు చెందిన బుసే టిరాస్ చేతిలో ఓటమిచవిచూసింది. మహిళల 57 కిలోల విభాగంలో దక్షిణ కొరియాకు చెందిన యుంజి సియోతో జరిగిన కాంస్య పోటీలో ఆమె మరో కఠినమైన ఓటమిని చవిచూసింది.





## గెలిచే మ్యాచ్‌లో ఓడిన భారత్

### సౌతాఫ్రికా 30 రన్స్ తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌ను టీమిండియా ఓటమితో ప్రారంభించింది. కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 30 రన్స్ తేడాతో టీమిండియాను చిత్తు చేసింది. 124 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 93 పరుగులకు ఆలౌటైంది. వాషింగ్టన్ సుందర్(31) టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగిలిన వారు దారుణంగా విఫలమయ్యారు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(0), కేఎల్ రాహుల్(1), ధ్రువ్ జురెల్(13), రిషభ్ పంత్(2), రవీంద్ర జడేజా(18), కుల్దీప్ యాదవ్ (1నాటౌట్), మహమ్మద్ సిరాజ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. చివర్లో అక్షర్ పటేల్ 26తో సరిపెట్టాడు. సౌతాఫ్రికా సిమన్ హర్మర్, మార్కో జాన్సన్, కేశవ్ మహరాజ్ రెండేసి, ఎయిడెన్ మార్క్రమ్ ఒక వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సఫారీల తొలి ఇన్నింగ్స్‌లో 159 రన్స్‌కు ఆలౌటైంది. ఎయిడెన్ మార్క్రమ్ 31, వియాన్‌మల్డర్ 24 తో టాప్ స్కోరర్లుగానిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 5 వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించగా, సిరాజ్, కుల్దీప్ రెండేసి, అక్షర్ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 189 పరుగులకుఆలౌటైంది. రాహుల్(39), సుందర్(29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రిషభ్(27), జడేజా(27) కీలక ఇన్నింగ్స్‌ఆడారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్(3/35), సిమన్ హర్మర్(4/30) భారత్ పతనాన్ని శాసించగా, కేశవ్ మహరాజ్, కోర్బిన్ బోష్ చెరో వికెట్ పడగొట్టారు. 30రన్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా 153 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ టెంబా బవుమా(55 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా, కార్బిన్ బోష్(25) అండగా నిలిచాడు. భారత బౌలర్లు జడేజా, కుల్దీప్, సిరాజ్ రెండేసి, బుమ్రా, అక్షర్ చెరో వికెట్ దక్కింది. దాంతో భారత్ ముందు 124 పరుగుల లక్ష్యం నమోదైంది. బవుమా, కార్బిన్ బోష్ 8వ వికెట్‌కు 44 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం మ్యాచ్‌ను సౌతాఫ్రికావైపు మలుపు తిప్పింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో నిరాశపరచిన భారత షూటర్లు



**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ షూటర్లు నిరాశపరిచారు. ఈజిప్టు లోని కైరోలోని ఒలింపిక్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ ఈవెంట్‌లో భారత షూటర్లు పతకాలు సాధించలేకపోయారు. ఒలింపియన్ గుర్‌ప్రీత్ సింగ్ తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. చైనాకు చెందిన యావో క్వియాన్‌క్సన్ తన అద్భుతమైన పరుగును కొనసాగించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణం, 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో రజతంతో పాటు తన మూడవ వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని సాధించింది. పురుషుల విభాగంలో స్విట్జర్లాండ్‌కు చెందిన అడ్రియన్ షాబ్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. పతకాల పట్టికలో చైనా, దక్షిణ కొరియా తర్వాత భారత్ 3 స్వర్ణాలు, 5 రజతాలు, 4 కాంస్య పతకాలతో మూడవ స్థానంలో కొనసాగింది. చైనా 12 స్వర్ణాలు, 7 రజతాలు, 2 కాంస్యలు, కొరియా 7 స్వర్ణాలు, 3 రజతాలు, 1 కాంస్యం సాధించింది. ఇక పురుషుల ఈవెంట్‌లో గుర్పేత్ సింగ్ మొత్తం 571-14 స్కోరుతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. పోటీలో పాల్గొన్న ఇతర షూటర్లు ఉదయవీర్ సిద్ధు, రాజ్‌కన్వర్ సింగ్ సంధు వరుసగా 561-9, 559-6 స్కోరుతో 23, 24వ స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో, పరిషా గుప్తా 556-11 స్కోరుతో భారత షూటర్లలో అత్యధికంగా 10వ స్థానంలో నిలిచింది. శిఖా చౌదరి 555-11 స్కోరుతో 12వ స్థానంలో నిలవగా, అగం గ్రేవాల్ 547-9 స్కోరుతో 19వ స్థానంలో నిలిచింది.

## ఎంక్యాష్ సేవలు నిలిపివేస్తున్న ఎస్‌బిఐ




**న్యూఢిల్లీ, నవంబరు 16:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకు ఎంక్యాష్ సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 30వ తేదీ తర్వాత అమలులోకి వస్తుంది. ఆన్‌లైన్ ఎస్‌బిఐ, యోనోలైట్ ద్వారా ఎంక్యాష్ సేవలువాడుకోలేరు. లబ్దిదారుని రిజిస్టరుచేయకుండా సొమ్ములు పంపిం చడం లేదా ఎంక్యాష్ లింక్‌ద్వారా ఆడబ్బును క్లెయిమ్‌చేసుకోడం వంటివి ఇకపై వీలుకాదు. ఇప్పటివరకూ నెట్‌బ్యాంకింగ్ కస్టమర్లు ఎవరికైనా సొమ్ము పంపించాలనుకుంటే ముందు బెనిఫిషియరీగా రిజిస్టరుచేసుకోవాల్సిన అవసరం ఉండేదికాదు. డబ్బు అందుకునే వ్యక్తి మొబైల్ నంబరు, మెయిల్ ఐడిని ఉపయోగించి సొమ్ములు పంపించేవారు. రిసీవర్ ఒక ఎస్ఎంఎస్‌లేదా మెయిల్‌రూపంలో ఎనిమిది అంకెల పాస్‌కోడ్ ఉండే సురక్షితమైన లింక్‌వచ్చేది. ఆ లింక్‌ద్వారా ఎస్‌బిఐ ఎంక్యాష్‌మొబైల్ యాప్‌ద్వారా ఏబ్యాంకు అకౌంట్‌లోఅయినా సొమ్మును క్లెయిమ్‌చేసుకునే అవకాశంఉండేది. ఇపుడు ఈ సేవలను నిలిపివేస్తోంది. ఎస్‌బిఐ ఇందుకోసం యుపిఐ,ఐఎంపిఎస్, నెఫ్ట్,ఆర్టీజీఎస్ వంటి మార్గాల్లో సొమ్ములు పంపించుకోవాలని డిమాండ్‌చేసింది. భీమ్‌ఎస్‌బిఐ పే యుపిఐ యాప్‌ను కూడా ఉపయోగించుకోవచ్చునిసూచించింది. భీమ్ ఎస్‌బిఐపే యాప్‌లోక లాగిన్ అయి పే అనే ఆప్షన్ ఎంచుకుని విపియె లేదా అకౌంట్‌నంబర్, ఐఎఫ్ఎస్‌సికోడ్ లేదా క్యూఆర్‌కోడ్‌వంటి ఒకపద్ధతి ఎంపికచేసుకోవాలి. డబ్బుపంపించే ఖాతాను ఎంచుకుని యుపిఐ పిన్ నమోదుచేస్తే లావాదేవీ పూర్తవుతుంది. ఎంక్యాష్ ఆగిపోయినా కస్టమర్లు ఎలాంటిఇబ్బందుల్లేకుండా డిజిటల్ చెల్లింపులుచేయొచ్చు.



## జమ్ముకాశ్మీర్‌లో 2.95 లక్షల బినామీ ఖాతాలు

### అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.465.79 కోట్లు

**శ్రీనగర్, నవంబరు 16:** ఉగ్రపీడిత జమ్ము కాశ్మీర్‌లో బ్యాంకు ఖాతాలుకూడాఅనేకం బినామీ ఖాతాలున్నాయి. ఈ ఖాతాలు సుదీర్ఘకాలంగా అన్‌క్లెయిమ్డ్ ఖాతాలుగా పేరుకున్నాయి. వీటిలో ఉన్న మొత్తం సొమ్ము 465.79 కోట్లు ఎవ్వరూ తమవిగా క్లెయిమ్‌చేసుకోలేదని ఆర్‌బిఐ వెల్లడించింది. నిజమైన యజమానులను గుర్తించి వీలైనంత సత్వరమే ఈ మొత్తం తిరిగి ఇచ్చే ప్రక్రియను పూర్తిచేయాలని ఆర్‌బిఐ బ్యాంకులకు విజ్ఞప్తిచేసింది. జమ్ముజిల్లాలోమాత్రమే 2,94,676 బినామీ ఖాతాలు ఉంటే వీటిలో మొత్తం 197.27 కోట్లవరకూసొమ్ము జమ అయి ఉందని ఆర్‌బిఐ ప్రాంతీయ డైరెక్టర్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు.

ఈ పథకం కింద బినామీ ఖాతాలను యాక్టివ్‌చేసినందుకు లేదా మొత్తం తిరిగి ఇచ్చినందుకు బ్యాంకులకు నిల్వల్లో 7.5 శాతంలేదా గరిష్ఠంగా రూ.25వేల వరకూ ప్రోత్సాహకాలు ఇస్తామని ఆజాద్ తెలిపారు. ఈస్కీం వచ్చే ఏడాది సెప్టెంబరు 30వరకూ అమలులో ఉంటుందని జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాలస్థాయి బ్యాంకర్ల కమిటీ అవగాహన, పరిష్కార శిబిరాలను నిర్వహించారు. ఇక్కడి ప్రజలకు వారి క్లెయిమ్‌చేయని బ్యాంకు ఖాతాలు గురించి సమాచారం కూడా అందిస్తున్నట్లు ఆజాద్ తెలిపారు.

## రుణాలకు క్రెడిట్‌స్కోరు ఒక్కటే ప్రామాణికం కాదు!




**ముంబయి, నవంబరు 16:** రిటైల్ రుణాలు, ఆన్‌లైన్ రుణాలు తీసుకునే కస్టమర్లు సహజంగా క్రెడిట్ స్కోరు 750 లేదా అంతకంటే ఎక్కువ ఉన్నప్పటికీ రుణం లేదా క్రెడిట్ కార్డ్ దరఖాస్తులు తిరస్కరిస్తారు.ఎందుకంటే బ్యాంకులు స్కోరును మాత్రమే చూడవు, మొత్తం ఆర్థిక పరిస్థితి, ఉద్యోగ స్థిరత్వం, బాధ్యతల స్థాయిని కూడా పరిశీలిస్తాయి. క్రెడిట్ స్కోర్ అనేది గత చరిత్ర, గత రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని సూచిస్తుంది. అయితే క్రెడిట్ స్కోర్ ఆధారంగా మాత్రమే మొదటిసారి రుణగ్రహీతలను తిరస్కరించడం సముచితం కాదని ప్రభుత్వం,ఆర్‌బిఐ ఇప్పుడు స్పష్టం చేశాయి. కస్టమర్ మొత్తం ఆర్థిక సామర్థ్యాలు, సాధారణ ఆదాయం, ప్రస్తుత ఆర్థిక బాధ్యతలను అంచనా వేసిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకోవాలని బ్యాంకులకు సూచించింది. రుణ మంజూరులో ఆదాయం, ఉద్యోగ స్థిరత్వం. తరచుగా ఉద్యోగాలు మారుస్తుంటే లేదా ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉంటే, బ్యాంకులు ప్రమాదకర కస్టమర్‌గా పరిగణించవచ్చు. ఒకే రంగంలో స్థిరంగా పనిచేయడం, నమ్మకమైన కంపెనీతో సంబంధం కలిగి ఉండటం అనుకూలంగా పనిచేస్తుంది. మీ ప్రస్తుత అప్పు బ్యాంకులకు కూడా ముఖ్యమైనది. మీ ఆదాయంలో 40నుంచి 50 శాతం కంటే ఎక్కువ ఇఎంఐ చెల్లింపుల కోసం ఖర్చు చేస్తే, బ్యాంకులు కొత్త రుణం ఇవ్వడానికి వెనుకాడతాయి. మరో ప్రధాన కారణం ఏమిటంటే ప్రజలు ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ లోన్లు లేదా క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటారు. దీని ఫలితంగా మీ క్రెడిట్ నివేదికలో బహుళ కఠినమైన విచారణలు కనిపిస్తాయి. బ్యాంకులు దీనిని ఆర్థిక ఒత్తిడికి సంకేతంగా భావిస్తాయి, ఇది దరఖాస్తు తిరస్కరించబడే అవకాశాలను పెంచుతుంది. అదనంగా మీరు దరఖాస్తు చేసుకుంటున్న బ్యాంకుతో మీ గత రికార్డు కూడా ముఖ్యమైనది. కొత్త నిబంధనల ప్రకారం మొదటిసారి రుణం తీసుకునేవారికి కనీస క్రెడిట్ స్కోర్ నిబంధన తొలగించబడింది. దీని అర్థం బ్యాంకులు ఇకపై కేవలం స్కోరు ఆధారంగా మాత్రమే రుణాలను తిరస్కరించలేవు. వారు కస్టమర్ ఆర్థిక బలం, రుణం తిరిగి చెల్లించే సామర్థం, ఉద్యోగ భద్రత వంటి ఇతర అంశాలను అంచనా వేస్తారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సోమవారం 17 - నవంబర్ - 2025 6

## ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే
## చారిత్రాత్మక వేదికగా విశాఖ సిఐఐ సమ్మిట్ : టిడిపి మీడియా కోఆర్డినేటర్ సతీష్ బాబు

**అమలాపురం రూరల్ , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సిఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు తెలిపారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ పై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందని ఆయన అన్నారు. ఆదివారం నాడు అమలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూపెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని అన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారని తెలిపారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయని తెలిపారు. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు



ఆకర్షణకు ప్రధాన కారణంగా ఆయన అభిప్రాయ పడ్డారు.

## కుమ్మరి,శాలివాహనులు అన్ని రంగాలలోనూ ముందుండాలి : ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

రాజ్యాధికారం చేపట్టి,ఎందరో రాజులను ఓడించి రాజ్యాన్ని విస్తరించుకుని నాడు శాలివాహన శకం ప్రారంభించిన శాలివాహనులు నేడు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానికి నా పూర్తి సహకారం ఉంటుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్య నారాయణ అన్నారు. అంబాజీపేట-మాచవరం కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాచ వరంలోని సంఘ భవనంలో కార్తీక వన సమారాధన ను ఆదివారం నిర్వహించారు. తొలుత సంఘ భవనం ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు వద్ద దామోదరునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ వన సమారాధనలు ఐక్యతను చాటుతాయని,ముఖ్యంగా కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే వన సమారాధనలలో కుటుంబ బంధాలు, బంధువుల మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయన్నారు. అనంతరం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంత ర్జాతీయ శిల్పి దేవగుప్తాపు రాజ్ కుమార్ వడయార్, అంతర్జాతీయ శిల్పి, ఏకే ఆర్ట్స్ అధినేత పెనుగొండ కరుణాకర్ వడయార్, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు ప్రత్యేక వన సమారాధనలు : ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

కార్తిక మాసంలో నిర్వహించే వన సమారాధనలతో ఆధ్యాత్మిక అనుభూతి, ఐక్యత పెంపొందుతుందని, మానవ సంబంధాలు బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట బండారు బులిసత్యం-చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాపు వన సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన వన సమారాధనలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి పూజాకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా, ఐక్యంగా పనిచేయాలన్నారు. తరువాత



జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించి, అతిథులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కాపు సంఘ నాయకులు, కుటుంబ సభ్యులు మరియు తెలగ అభ్యుదయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కార్తీక వన సమారాధన



**గండేపల్లి , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కి చెందిన అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ పరిపాలన విభాగ సిబ్బంది కార్తీక వన సమారాధన కార్యక్రమం ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా ఆదిత్య సిబ్బంది తమ తమ కుటుంబ సభ్యులతో కలసి ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఉదయం అల్పాహారం మొదలు వివిధ రకాల పిండి వంటలు తో భోజనాలు సాయంకాలం స్నాక్స్ వరకు అన్ని రకాల పదార్థాలతో ప్రకృతి రమణీయ ప్రదేశం కాకినాడ జిల్లా దారపల్లి జలపాతాల వద్ద చిన్నారుల ఆటపాటలు డాన్స్ లతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన డాన్స్,మ్యూజికల్ చైర్ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఇటీవల సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ అవార్డు పొందిన జి.సోమేశ్వరరావు దంపతులను జ్ఞాపిక,శాలువ తో సత్కరించారు. వన సమారాధనకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి సహకరించిన ఆదిత్య యాజమాన్యంకు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## పాత కేసుల్లో ఉన్న షీట్ హోల్డర్ల కు పోలీసులు కౌన్సిలింగ్

**పిఠాపురం , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

పిఠాపురం సర్కిల్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషనులకు చెందిన చెడు నడవడిక కలిగి పాత కేసుల్లో ఉన్న షీట్ హోల్డర్లను పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ నందు, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఎస్సైలు మరియు స్టేషన్ సిబ్బంది సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ సందర్భంగా వారికి భవిష్యత్తులో ఏ విధమైన నేరాలకు పాల్పడకూడదని స్పష్టంగా తెలియజేయడంతో పాటు, మళ్లీ ఎటువంటి నేరం చేసిన ఎడల కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అలాగే వారి కదలికలను



పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు హెచ్చరించడమైనది అలాగే, వారందరిని సంబంధిత ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ఎదుట బైండోవర్ ప్రక్రియ ద్వారా భవిష్యత్తులో నేరాలకు దూరంగా ఉండే విధంగా బాండ్లు తీసుకోవడంజరిగింది



## వైభవంగా శ్రీ సత్యదేవుని రధోత్సవం

**అన్నవరం , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ సత్యదేవుని రధోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి రధ వాహనంపై ఆశీనులు గావించారు. దేవస్థానం ఇఓ వీర్ల సుబ్బారావు దంపతులు కొబ్బరికాయ కొట్టి రధోత్సవం ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ,వాయిద్యాలు, భక్తుల జయజయ సత్యదేవా నామస్మరణ నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు,వ్రత పురోహితులు ,దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

INTERNATIONAL SCHOOL OF TECHNOLOGY AND SCIENCES
(OFF CAMPUS)
Approved by AICTE & Affiliated to AKNU Rajahmundry.
Aswaraopeta Road, Jangareddy Gudem, Elur Dist,Andhra Pradesh-534447

Accredited by NAAC with A+ Grade

Applications are invited for the post of PRINCIPAL, Assistant Professors / Lab Assistants to teach B.Pharmacy and Doctor of Pharmacy Programs

Qualifications : M.Pharmacy with Ph.D For Principal/Professor
M.Pharmacy for Assistant Professors

WALK-IN-INTERVIEWS/ONLINE INTERVIEWS
from 17th November TO 25th November 2025

Qualification and Salary as per AICTE/PCI Norms, Salary is not constraint in case of deserving candidates. Transport facility available for Staff. Interested candidate can mail their resumes to istsstaffing@gmail.com on or before 25th November 2025

Sd/- Secretary & Correspondent

Contact : 9010826826, 9951739990, 9951643858

## శెట్టిబలిజలు దేశంలో ఎక్కడున్నా బీసీలుగా గుర్తించాల్సిందే

### నా జీవితం ప్రజాసేవకే అంకితం : శెట్టిబలిజల వన సమారాధనలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

**అమలాపురం ( కోనసీమ బ్యూరో ), నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

సుభాష్ అనే నేను.. జీవించి ఉన్నంతవరకు జాతిలో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటా నని, అలాగే రాష్ట్ర ప్రజలకు ఏ కష్టం కలిగినా ముందు ఉంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భరోసా నిచ్చారు. ఆదివారం అమలా పురంలోని సత్తెమ్మ తల్లి ఆలయం ఆవరణలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల 4 వ శెట్టిబలిజ వన కార్తీక సమారాధన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సుభాష్ పాల్గొని సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు రెండు రాష్ట్రాల్లో ఉన్న శెట్టిబలిజలను ఒకే వేదికగా తీసుకొచ్చి వారిలో ఐక్యత నింపే ఉద్దేశంతో, ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశామన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి లక్షలాదిగా తరలి వచ్చిన కుటుంబ సభ్యులను చూసి మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా, సామా



జికంగా, రాజకీయ చైతన్యం కలిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తరలి వచ్చిన అశేష జన సందోహంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కోలాహలంగా, పండుగ వాతావరణంలా మారింది. యువత కేరింతలు, బాణా సంచాలతో సభా ప్రాంగణం అంతా జాతర వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడితే జాతి సభ్యులు కొండంత అండగా నిలబడి ఓదార్పునిచ్చారన్నారు. శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ స్థాపించి, వ్యక్తిగతంగా కోటి రూపాయలు నిధులు విరాళం ప్రకటించారు. వారం రోజుల్లో ఈ నిధులను ఎస్బిఎఫ్ అకౌంట్ లో జమ చేస్తానన్నారు. తనకు రాజకీయ జీవితం ప్రసాదించిన తెలుగుదేశం పార్టీలోనే.. లోకేష్ టీమ్ లోనే కొనసాగుతానని ప్రకటించారు. గుండెల్లో పెట్టుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించిన రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు రుణం తీర్చుకుంటానన్నారు. సాధారణ కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, మంత్రిగా నిలబెట్టిన రామచంద్రపురం నియోజవర్గం ప్రజలకు, రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో శెట్టిబలిజలు ఎక్కడ ఉన్నా బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

దేశ భవిష్యత్తులో యువతే కీలకమని, వారు సన్మార్గంలో ఉండి జాతిని, సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏ రంగంలో ముందు కెళ్లాలన్నా విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, జాతిలో చదువుకోలేని పేదవారికి సాఫ్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో శెట్టిబలిజ నాయకులు సంఘ నాయకులు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్య నారాయణరావు, పెచ్చెట్టి చంద్రమౌళి, సివిల్ సప్లై డైరెక్టర్ కడలి ఈశ్వరి, పెచ్చెట్టి విజయలక్ష్మి, గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి రాజేశ్వరరావు, పెంకె శ్రీనివాస బాబా, మట్టపర్తి నాగేంద్ర, చొల్లగి వెంకట రమణ,తదితరులు పాల్గొని మాట్లాడారు.

## వైభవంగా సహస్ర లింగార్చన



**అంబాజీపేట , నవంబర్ 16 ( ప్రభాతవార్త )**

కార్తీకమాసం సందర్భంగా అంబాజీపేట దీక్షిత్ నగర్ లో ఆదివారం సహస్ర లింగార్చన, సుందరకాండ పారాయణ వైభవంగా జరిగింది. దీక్షిత్ నగర్ కు చెందిన వాడ్రేవు సూర్య నారాయణ మూర్తి,సత్యభాను దంపతులు సుసర్ల ఫణికుమార్ బ్రహ్మత్వంలో సహస్ర లింగార్చన నిర్వహించారు. అమలాపురంకు చెందిన కోట శ్రీనివాస శర్మ సుందరకాండ పారాయణను అత్యంత భక్తి శ్రద్ధలతో గావిం చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాలంటీర్ హత్యకేసులో నిందితుడు జానీను అరెస్ట్ చేయాలి

**అమలాపురం టౌన్ , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**



అయినవిల్లి కి చెందిన దళిత యువ కుడు వాలంటీర్ జనిపెళ్ల దుర్గా ప్రసాద్ హత్య కేసులో కీలకనిందితునిగాఉన్న చేట్ల జానీ జోసెఫ్ (జానీ) ను అరెస్ట్ చేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ డిమాండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ అరెస్ట్ అయ్యి బెయిల్ పై ఉన్నాడు, అయితే ఇంకా మరో నిందితుడు జానీ సంవత్సరం నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడని అతన్ని అరెస్ట్ చేయడంలో పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. ఈ జానీ కొంతకాలంగా అమలాపురం తన స్వగృహానికి వచ్చి వెలుతున్నట్లుగా ప్రజలు అనుకుంటున్నారు అయినప్పటికీ పోలీసు వారు జానీని అరెస్టు చేయకపోవడంతో వాలంటీర్ హత్య కేసులో కీలక నిందితునిగా ఉన్న జానీ అమలాపురం ప్రధాన రౌడీషీటర్ జయిన సత్తిరాజు కు ప్రధాన అనుచరుడని, జానీను అరెస్ట్ చేసి దర్యాప్తు చేయడం వల్ల ఈహత్యతో కీలక సూత్రధారులుగా ఉన్నవారి పాత్ర బహిర్గతమవు తుందన్నారు. అందుకే జానీ అరెస్ట్ కాకుండా కాపాడేందుకు అనేక శక్తులు తెరవెనుక ప్రయత్నిస్తున్నాయన్నారు. దీనిపై పోలీసులు దృష్టి పెట్టి వాలంటీర్ జనిపెళ్ల దుర్గాప్రసాద్ హత్యకేసులో మిగిలిన నిందితుడు జానీను వెంటనే అరెస్ట్చేయాలని బొంతు రమణ పత్రికాముకంగా తెలియచేసారు.

## కుమార్తెల పుట్టినరోజులు పండుగలా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు

### - ఇద్దరు కుమార్తెల పుట్టినరోజున వృద్ధులకు,వికాలంగులకు భోజనాలు పెట్టి బట్టలు అందజేత

**గండేపల్లి , నవంబర్ 16 ( ప్రభాతవార్త )**

కుమార్తెలపై ఉన్న ప్రేమతో వారి పుట్టినరోజు సందర్భంగా బట్టలు కొనడం లేదా బంగారం కొనడం మనం చూస్తుంటాం. కాని తమ కుమార్తెలపై ఉన్న ప్రేమ,వారు బాగుండాలనే తపనతో తల్లిదండ్రులు ఏటా తమ ఇద్దరి కుమార్తెల పుట్టినరోజున వృద్ధులకు, వికాలంగులకు భోజనాలు పెట్టి, బట్టలు పంపిణీ చేస్తున్నారు. గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామానికి చెందిన ఉండవల్లి వరప్రసాద్,భార్య పరిపూర్ణ వెంకటలక్ష్మి దంపతులకు శ్రీలక్ష్మి ఖ్యాతిక, సత్య విజయ అన్సిక ఇద్దరు కుమార్తెలు. వీరు పుట్టిన దగ్గర నుంచి సుమారు 16 సంవత్సరాలుగా ఏప్రియల్ 9వ తేదిన, నవంబర్ 16వ తేదిన గ్రామంలోని సుమారు 120 మందికి కులమతాలకు అతీతంగా భోజనాలు పెట్టి, వారికి బట్టలు పంపిణీ చేస్తూ పండుగలా నిర్వహిస్తున్నారు. ఈ బట్టలు తీసుకున్న



వారందరు కుమార్తెలను దీవించి వెళ్తుంటే అందులోనే తల్లిదండ్రులు సంతృప్తి చెందుతున్నారు. ఆదివారం చిన్న కుమార్తె సత్యవిజయ అన్సిక పుట్టినరోజు సందర్భంగా సుమారు 60 మందికి పైగా భోజనాలు పెట్టి, బట్టలు పంపిణి నిర్వహించారు. తాను బతికున్నంత కాలం నాకుమార్తెలకు ఇలానే చేస్తానని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కందుల గోవింద చౌదరి, తాతబ్బాయి ఉండవల్లి వరలక్ష్మి, అనురాధ, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి జగన్మోహిని కేశవస్వామి
## ఆలయానికి పోటెత్తిన భక్తులు..నిత్యాన్నదానానికి విరాళాల వెల్లువ




**ఆత్రేయపురం , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

స్వయంభూ క్షేత్రంగా విరాజిలుతున్న ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాల స్వామి వారి ఆలయం భక్తజనంతో పోటెత్తింది. కార్తీక మాసం ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. హైదరాబాద్ చెందిన దండు వేంకట సత్య నారాయణ రాజు, పద్మ, దంపతులు దండు రాజ్ గోపాలరాజు, వందన, దంపతులు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.50,232లు. రావులపాలెం చెందిన పెన్మెత్స సిరిచందన వారు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.5,116లు. నరసాపురం చెందిన రుచిత వారు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.6,516లు. ఏలూరు చెందిన ఎం. తిరుమలాదేవి రమేష్ వారు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.15,000లు విరాళంగా అందించారు.

దాతలకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం తీర్థప్రసాదాలు చరిత్ర పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన ససమారాధన

**ఆత్రేయపురం , నవంబర్ 16 ( ప్రభాతవార్త )**

కార్తిక మాసంపర్వదినం పురస్కరించుకొని ఆత్రేయపురం మండలంలోని వద్దిపర్రు గ్రామంలోఆదివారం విద్యాగణపతి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీకవనసమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన కొత్తపేట బీజేపీ ఇంచార్జ్ అయినవల్లి సత్తిబాబు గౌడ్, సంఘ ప్రెసిడెంట్ మట్ట సత్యనారాయణ, సెక్రటరీ మార్గాని శ్రీనివాస్, అంగర శ్రీను, అనే గంగారావు, అయినం నాగరాజు, అత్తిలి



వెంకన్న, గౌడ్ సంఘం నాయకులు అభిమానులు యువకులు అధిక సంఖ్యలో గౌడ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

మహిళా సాధికారతను మరింత బలోపేతం చేయడం, మహిళా సంఘాలకు మార్కెట్ అవకాశాలు కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె కనక రాజు తెలిపారు. ఆదివారం మెప్మా మరియు డి. ఆర్. డి. ఏ తూర్పు గోదావరి సంయుక్త ఆధ్వర్యంలోరాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెప్మా పిడి కనక రాజు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు మేరకు తూర్పు, కోనసీమ జిల్లాల పరిధిలో మహిళా సంఘాల ఉత్పత్తుల మార్కెట్‌ను విస్తృత స్థాయిలో స్థానిక పుష్కర్ఘాట్ లో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాలకు చెందిన సుమారు 40 మహిళా సంఘాల సభ్యులు పాల్గొని, వారు స్వయంగా తయారు చేసిన గృహోపయోగ వస్తువులు, ఆహార పదార్థాలు, హస్తకళ ఉత్పత్తులు ప్రదర్శన కం అమ్మకాల కోసం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. పర్యావరణహిత ఉత్పత్తులు వంటి విభిన్న వస్తువులకు మహిళల ఆర్థిక స్వావలంబనకు మార్కెట్ యాక్సెస్ అత్యంత కీలకమని భావించి, ఈ కార్యక్రమాన్ని ప్రజలకు దగ్గర చేస్తూ, ప్రత్యక్ష అమ్మకాల ద్వారా మహిళా సంఘాలకు ఆదాయ మార్గాలు విస్తరించేలా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళా సంఘాల సామర్థ్యాన్ని పెంపొందించడం, గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. స్థానిక ఉత్పత్తులకు నగర మార్కెట్‌ను అందుబాటులో ఉంచడం వంటి విభిన్న లక్ష్యాలను ఈ ప్రదర్శన లో సాధించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మార్కెట్ ద్వారా మహిళా సంఘాలకు వినియోగదారులతో నేరుగా ఇంటరాక్షన్ ఏర్పడటం, ఉత్పత్తులపై ఫీడ్‌బ్యాక్ పొందడం వంటి ప్రయోజనాలు లభించాయన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మెప్మా మరియు డి. ఆర్. డి. ఏ సిబ్బంది పాల్గొని మహిళా సంఘాల ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో విచ్చేసి స్థానిక మహిళల తయారు చేసిన ఉత్పత్తులు కొనుగోలు కు ఆసక్తి కలిగి ఉండడం పట్ల అభినందించారు.

# సత్యదేవ నామంతో పులకించిన అన్నవరం

- సత్యదేవున్ని దర్శించిన సుమారు లక్షలాది మంది భక్తులు
- 10,523 సత్యవ్రతాలు ఆచరించిన భక్తులు
- ఒక్కరోజే సుమారు రూ.కోటికిపైగా ఆదాయం



**అన్నవరం , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

పవిత్ర కార్తీకమాసం, ఆదివారం సెలవురోజు కలసిరావడంతో సత్యదేవున్ని దర్శించుకొనుటకు అన్నవరం రత్నగిరికి అసంఖ్యాకంగా భక్తజనం తరలివచ్చారు.ఒకే పీఠంపై శివకేశవులను దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలమని భక్తులు భావించి వేకువజాము నుండీ క్యూలైన్లలో బారులు తీరారు.రద్దీ దృష్ట్యా స్వామివారి వ్రతాల టికెట్స్ రాత్రి ఒంటిగంట నుండీ విక్రయాలు ప్రారంభించారు. సర్వదర్శణములు తెల్లవారు 2 గంటల నుండీ ప్రారంభించారు. తెల్లవారు నుండీ సత్యదేవున్ని దర్శించుటకు క్యూలైన్లలో భక్తజనం బారులుతీరారు.సాయంత్రం వరకూ భక్తుల రద్దీ కొనసాగింది.రత్నగిరి నుండి సత్యగిరికి ఉచిత బస్సులు నడిపారు.రైల్వేస్టేషన్ నుండి రత్నగిరి కొండపైకి దేవస్థానం బస్సులతో పాటు వివిధ విద్యాసంస్థలు, పలు ప్రైవేట్ కంపెనీల బస్సులను దేవస్థానం ఆధ్వర్యంలో నడిపారు. సుమారు లక్షలాది మంది భక్తులు సత్యదేవున్ని దర్శించారు.భక్తులకు స్వామివారి దర్శణం త్వరితగతిన జరిగేలా దేవస్థానం ఇఓ వీర్ల సుబ్బారావు, చైర్మన్ రాజా ఐవి రోహిత్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

### గతంకంటే రికార్డు స్థాయిలో వ్రతాలు

ఈ ఏడాది కార్తీకమాసంలో వ్రతాల సంఖ్య రోజు రోజుకూ గణనీయంగా పెరుగుతోంది.కార్తీక ఆఖరి ఆదివారం రోజున 10,523 సత్యదేవుని వ్రతాలు భక్తులు ఆచరించారు.2023 సంవత్సరంలో ఇదే రోజున 7743 వ్రతాలు జరుగగా, 2024 న కేవలం 4090 మాత్రమే జరిగాయి. ఈఏడాది రికార్డు స్థాయిలో జరిగాయి. క్యూలైన్లలో భక్తులకు స్వామివారి సేవా బృందం వారు, దేవస్థానం విద్యాసంస్థల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మంచినీరు,మజ్జిగ పంపిణీ చేసి లైన్లు త్వరగా ముందుకు నడిపించారు.దేవస్థానంలో వ్రతాలు, దర్శణాలు, ప్రసాదాల విక్రయం, ట్రాన్స్పోర్ట్, సత్రంగదుల అద్దె, కేశఖండన తదితర విభాగాల ద్వారా ఒక్కరోజే సుమారు కోటి రూపాయలకుపైగా ఆదాయం సమకూరింది. ప్రధాన రాజగోపురం ఎదురుగా రావిచెట్టు వద్ద అధిక సంఖ్యలో భక్తులు దీపారాధన చేసారు.ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం చైర్మన్ రాజా ఐవి రోహిత్, ఇఓ వీర్ల సుబ్బారావు నిరంతర పర్యవేక్షణ జరిపారు.

### సాయంత్రం వరకూ పులిహోర, దద్దోజనం పంపిణీ

ఉచిత అన్నప్రసాద పథకం ద్వారా ఉదయం నుండీ సాయంత్రం వరకూ నిరంతరాయంగా భక్తులకు ఉచితంగా పులిహోర, దద్దోజనం పంపిణీ చేపట్టారు. సాధారణ భక్తులకు ఉచిత డార్మెంటరీల ద్వారా వసతి కల్పించారు. సత్రం గదులకు డిమాండ్ ఎక్కువ ఏర్పడింది. సత్రం గదులకు సిఫారసు లేఖలు అధికంగా వస్తుండటంతో సర్దుబాటు చేయలేక అధికారులు సతమతమవుచున్నారు.శుక్రవారం రాత్రి సత్రం గదులు దొరకనివారు రామాలయం వద్ద, పశ్చిమ రాజగోపురం ఎదురుగా ఉన్న భారీ షెడ్ల యందు స్వామివారి వ్రతాలు, దర్శణాలు ప్రారంభమయ్యే వరకూ విశ్రమించారు.

### రద్దీ దృష్ట్యా యంత్రాలయ దర్శణాలు నిలిపివేత

భక్తుల రద్దీ అధికంగా ఉండటం వలన స్వామివారి పాదభాగమైన యంత్రాలయ దర్శణం రద్దీ తగ్గేవరకూ నిలిపివేసారు.

### ట్రాఫిక్ నియంత్రణలో కానరాని పోలీసులు

రత్నగిరికి వచ్చే కార్లు, బైక్ లు ఇతర వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం వలన పలుమార్లు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. అన్నవరం పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు ఎటువంటి ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిచ్చింది. కొండపైన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దేవస్థానం, ప్రయివేటు భద్రతా సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టారు. రత్నగిరిపైన, గ్రామంలోని ప్రధాన రహదారిలోను వాహన రాకపోకలకు వాహనదారులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. పోలీసులు వ్యక్తిగత వ్యవహారాలపైనే దృష్టి పెట్టి ప్రజాసేవలు విస్మరించారని పలువురు భక్తులు విమర్శించారు.

# ఘనంగా ఆంధ్ర కాపు సద్భావన సంఘం కార్తీక వన సమారాధన

- వేలాది గా తరలివచ్చిన కాపు సోదర సోదరీమణులు



**కాకినాడ రూరల్ , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆంధ్ర కాపు సద్భావన సంఘం, కాపునాడు ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్డు శుభం కాపు కళ్యాణమండపంలో జరిగిన కార్తీక వన మహోత్సవానికి చుట్టుపక్కల జిల్లాలతో పాటు కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నాయకులు కాపు కులానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా మాజీ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, స్థానిక ఎమ్మెల్యే సతీమణి పంతం అరుణ ఉసిరి చెట్టు వద్ద. సెమీ పూజలు నిర్వహించి కార్తీక దామోదరునికి అభిషేకం చేసి ప్రసాదాలను పంచిపెట్టారు. శుభం కాపు కళ్యాణ మండపం ఆవరణలో ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఈ కార్తీక కాపు వన సమారాధనకు వచ్చిన, వస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి ప్రయోజకులను చేసి అందరికీ ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ సమాజ సేవలో కాపులు పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. వన సమారాధనకు విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే నానాజీ సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హాజరై మాట్లాడారు.తూము సావిత్రి పర్యవేక్షణలో మహిళలకు చిన్న పిల్లలకు ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలకు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర సివిల్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాపు సద్భావన సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వారికి మహాభిషేకం



**మండపేట ( కోనసీమ బ్యూరో ) , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

మండపేట కలువపువ్వు సెంటర్ వద్ద ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి మహాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. రెండో రోజైన ఆదివారం స్వామివారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో సహస్రధార పూర్వక మహాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం లక్ష తులసిపూజకార్యక్రమం జరిగి ంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మెన్ మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావునుఆలయ ఈవో కామేశ్వరరావు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. వేగుళ్ల స్వామి వారిని దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం కూచిపూడి నాట్య అకాడమీ ఎల్ హేమలత బృందంచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు .మిర్తిపాటి రామారావు , కుమారులు సూర్య నారాయణమూర్తి గంగారావు సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. అనం తరం విచ్చేసిన భక్తులకుఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో వాకచర్ల వీరవెంకట సత్య నారాయణ గుప్తా,కోన ఉషాకుమారి, బి.ప్రసాద్,కేసరి విద్యాసాగర్,బొత్సానరసింహమూర్తి సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సోమవారం కాకినాడలో యధావిధిగా పీజీఆర్ఎస్ కార్యక్రమం : జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

ఈ నెల 17న కాకినాడ జిల్లాలో యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో నవంబర్ 17, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 01 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. అర్జీదారుడు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలే ని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# 3వ రోజు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

- గ్రంధాలయోద్యమకారుల స్ఫూర్తి దాతల సంస్మరణ దినోత్సవం సభ,రచయితల కవి సమ్మేళనం



**ఆత్రేయపురం, నవంబర్ 16 ( ప్రభాతవార్త )**

గ్రంథాలయోద్యమానికి విశేష కృషిచేసిన గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య ,ఎస్.ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణంల పాత్ర అమూల్యమైనదని టీడీపీ నాయకులు ముళ్ళపూడి భాస్కర్ రావు అన్నారు. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం పేరవరం గ్రామంలోని గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి శెట్టి పల్లి శ్రీదేవి నిర్మల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం రిటైర్డ్ గ్రంథాలయం అధికారి కృష్ణ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పుష్పంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీడీపీ నాయకులు ముళ్ళపూడి భాస్కర్ రావు మాట్లాడుతూ ఆనాడు వారు సొంత ఆస్తులను, సమయాన్ని, జీవితాలను త్యాగం చేసి గ్రంథాలయాలను స్థాపించడంలో, గ్రంథా లయాలను ప్రోత్సహించడంలో వారు చేసిన కృషి అద్వితీయమని అన్నారు.అలాగే మరొకముఖ్య అతిది మాజీ జిల్లా గ్రంథాలయం సంస్థ కార్యదర్శి మారిశెట్టి సత్య నారాయణ గ్రంథాలయ ఉద్యమానికి విశేష కృషి చేసిన వారి ముగ్గరి చిత్రపటాలు, వారి జీవిత చరిత్రలు ప్రతి పాఠశాలలో, కళాశాలలో ఉండేలా ఉంటే తీసుకుంటే బావుంటుంది అని మరొక అతిథి ముళ్ళపూడి సత్యనారాయణ ఆనాటి వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు .విచ్చేసిన అతిధులు కు దుశాలువా లతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో దుర్గా ప్రసాద్ సూర్యారావు,విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన అతిధులకు అల్పాహారం విద్యార్థులకు స్వీట్స్ పంచారు.

# మల్లంపేటలో నల్లచెరువుపొర్లు కట్టు విధ్వంసం

- రైతులు ఆగ్రహం
- మీ వ్యాపారాల కోసం మా పొలాలు ముంచేస్తారా?
- ఎర్ర మట్టితో బూడిద పాలు చేస్తారా?



**రౌతులపూడి , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని మల్లంపేటలో నల్లచెరువు నీరుపారుదల కి నిర్మించిన పొర్లు కట్టు ను లాటరైట్ రవాణా కు చెందిన ప్రతినిధులు రెండు భారీ యంత్రాలతో గ్రామస్తులకు ఎవరికీ తెలియపరచకుండా ఆదివారం విధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు, ఆయకట్టు రైతులు తరలి వెళ్లి ఆయా ప్రతినిధులను నిలదీశారు. ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తూరలు వేసి రోడ్లు లెవెల్ చేస్తామని వారనడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోఈ ప్రాంత క్వారీ యజమాని చేస్తానంటే మా పంటలు ముంపుకు గురై, నష్టం కలుగుతుందని చెప్పడంతో అప్పట్లో ఆపేయడం జరిగిందన్నారు.ఈ ప్రాంతంలో లేటరైట్ క్వారీలు లేనప్పటికి ఎక్కడోఉన్న భమిడికలొద్దునుండి తరలించే లేటరైట్ కోసం తూరలువేసి మీరు రోడ్డు నిర్మించుకుంటారా? మీ వ్యాపారాల కోసం మా పొలాలని ముంచేస్తారా అని రైతులు ప్రశ్నించారు. అధికారం ఉంటే ఏదైనా చేసేస్తాం అనేదానికి ఇది నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఎర్రమట్టితో మా గ్రామాన్ని బూడిద పాలు చేస్తారా? గ్రామ అభివృద్ధికి అధికారులు సహకరించకపోయినా, మీ వ్యాపారాలకు అధికారులు వత్తాసు పలకడంతో ఇష్టారాజ్యం అయిపోతుందని వారు వాపోయారు. దీనిపై జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని వారు కోరారు.



# వాడపల్లి వెంకన్న ఆలయానికి అశేష భక్తజనం.. అష్టోత్తరపూజ, నిత్య కళ్యాణం లో పాల్గొని మొక్కులు తీర్చుకున్న భక్తులు



**ఆత్రేయపురం , నవంబర్ 16 ( ప్రభాతవార్త )**

ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధిచెందిన కోనసీమ తిరుమలగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కార్తీక మాసం ఆదివారం కావడంతో అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఏడువారాల నోము పూర్తి అయిన భక్తులు అష్టోత్తరపూజ,నిత్య కళ్యాణంలో పాల్గొని మొక్కు లు తీర్చుకున్నారు. ఉదయం మేలుకొలుపు, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఐశ్వర్య హోమం, అష్టోత్తర శతనా మావలి, నిత్యబలిహరణ, పవలింపు సేవ తదితర కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రదరరావుతగు ఏర్పాట్లు చేసారు

# నేడు యథాతథంగా పి. జి. ఆర్. ఎస్ : కలెక్టర్ కీర్తి చేకూరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

ప్రజా సమస్యల పరిష్కారా వేదిక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నవంబర్ 17న యథావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తమ డివిజన్, మండల, గ్రామ/వార్డు సచివాలయాల్లోనే అర్జీలు సమర్పించవచ్చని సూచించారు.1100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదులు ఇవ్వడమే కాక, గత అర్జీల స్థితి కూడా తెలుసు కోవచ్చని చెప్పారు. అదనంగా meekosam.ap.gov.in ద్వారా కూడా సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ఫిర్యాదుల వేగవంతమైన పరిష్కారం కోసం ప్రభుత్వం అందించిన 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ సేవను ప్రజలు వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు.

# 2047 నాటికి స్వర్ణ నిడదవోలు సాధిద్దాం : మంత్రి కందుల దుర్గేష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాబ్యూరో , నవంబర్ 16 ( ప్రభాతవార్త )**

2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగంగా స్వర్ణ నిడదవోలు సాధించే దిశగా పనిచేద్దామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. నిడదవోలు పట్టణ మున్సిపాలిటీ ఏర్పడి 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తోన్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 5కే రన్ అండ్ వాక్ నిర్వహిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. నవంబర్ 26,27,28 తేదీల్లో జరిగే వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మంత్రి దుర్గేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం నిడదవోలు పట్టణంలోని ఐ లవ్ నిడదవోలు పార్క్ వద్ద మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని 5కే రన్ అండ్ వాక్ ను పచ్చజెండా ఊపిప్రారంభించారు. పావురాలు ఎగరవేసి ఊర్రూతలూగే స్టెప్పులు వేసి ప్రజలు, విద్యార్థులు, కూటమి నాయకుల్లో జోష్ నింపారు. తెల్లవారు ఝామునే మంత్రి దుర్గేష్ తో పాటు వజ్రోత్సవ వేడుకలకు వందలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, ప్రజలు, కూటమి నాయకులు వజ్రోత్సవ వేడుకల టీషర్ట్,క్యాప్ లు ధరించి ఉత్సాహంగా రన్ అండ్ వాక్ లో పాల్గొన్నారు. మంత్రి దుర్గేష్ విద్యార్థినీ విద్యార్థులతో ఆద్యంతం ఆనందంగా గడిపారు.మంత్రి దుర్గేష్ రాకతో పట్టణ వాసులు, విద్యార్థులు,కూటమి నాయకుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకల ప్రారంభానికి ముందు ఆరోగ్యానికి ఉపయోగపడే 5కే రన్ ఏర్పాటు చేసుకోవడం, ఈ క్రమంలో పట్టణంలోని ప్రజలను భాగస్వామ్యులను చేయడం తద్వారా శుభారంభం పలికామన్నారు. ఈ ఏర్పాట్లు చేసినందుకు పురపాలక సంఘాన్ని అభినందించారు. వజ్రోత్సవ వేళ నిడదవోలు పట్టణాభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్నామని, భారీ ఎత్తున పాల్గొని వజ్రోత్సవ వేడుకలకు సహకరిం చాలని ప్రతి ఒక్కరినీ కోరారు. రాబోయే రోజుల్లో నిడదవోలును అద్భుతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటా నన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రధాని మోదీ వికసిత్ భారత్ ను, సీఎం చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ క్రమంలో స్వర్ణ నిడదవోలుకు బాటలు వేద్దామని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రంగా రమేశ్, టీడీపీ అధ్యక్షులు కారంకి నాగేశ్వర రావు,వామపక్షనాయకులుజువ్వలరాంబాబు,కూటమినాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.


INTERNATIONAL SCHOOL OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN
(AUTONOMOUS INSTITUTION)
Approved by AICTE & Affiliated to AKNU Rajahmundry.
NH-16, East Gonagudem, Rajanagaram, East Godavari-533294, Andhra Pradesh
Accredited by NAAC with A+ Grade
Applications are invited for the post of PRINCIPAL, Assistant Professors / Lab Assistants to teach B.Pharmacy and Doctor of Pharmacy Programs
Qualifications : M.Pharmacy with Ph.D For Principal/Professor
M.Pharmacy for Assistant Professors
WALK-IN-INTERVIEWS/ONLINE INTERVIEWS
from 17th November TO 25th November 2025
Qualification and Salary as per AICTE/PCI Norms, Salary is not constraint in case of deserving candidates. Transport facility available for Staff. Interested candidate can mail their resumes to istsstaffing@gmail.com on or before 25th November 2025
Sd/- Secretary & Correspondent
Contact : 9505506101 , 9505506119 , 9505506111


# నేడు కలెక్టరేట్లో యధావిధిగా పిజిఆర్ఎస్

**కోనసీమ బ్యూరో , నవంబర్ 16 ( ప్రభాతవార్త ) :**

ఈనెల 17న సోమ వారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయిలో సమస్యలు ఉన్న అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాక పోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్కు ఫోన్ చేసి సమా చారాన్ని పొందవచ్చున న్నారు అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకో వడానికి Meekosam.ap. gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జి వో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ చ్చున్నారు. ప్రజలు ఈ అవ కాశాన్ని కూడా సద్వినియో గం చేసుకొని తమ సమస్య లకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వ హించడం జరుగుతుందన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps